ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha



అమెరికాలో కాల్పులు.. బాపట్ల జిల్లా యువకుని మృతి 2లో

ఢిల్లీ హైకోర్టు స్టేపై సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్ 5లో



Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 145 పేజీలు: 12 వెల: 6.50



బెంగళూరు వద్ద పారాచూట్ సాయంతో క్షేమంగా దిగిన రాకెట్

## ఇస్రో హ్యాట్రిక్

### వరుసగా మూడు పరిశోధనలు సక్సెస్

### రీయూజబుల్ రాకెట్ల ప్రయోగంలో మరో మైలురాయి

**శ్రీహరికోట (తడ), జూన్ 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీలో మరో మైలురాయిని చేరుకుంది. ఒకసారి అంతరిక్షంలోకి ప్రయోగించిన రాకెట్‌లోని ముఖ్య పరికరాలను మళ్లీ కిందికి తీసుకొచ్చి వాటిని పునర్వినియోగించాలని కొంతకాలంగా ఇస్రో పరిశోధనలు చేపట్టింది. ఇప్పటికి రెండు రీయూజబుల్ పరీక్షలు విజయవంతం కాగా, తాజాగా ఆదివారం మూడవ ప్రయోగాన్ని సక్సెస్ చేసి హ్యాట్రిక్ సాధించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ వద్ద ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఆదివారం ఉదయం 7.10 గంటలకు ఈ చివరి పరిశోధనా ప్రయోగం ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టారు. భూమికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న భారత వైమానిక దళం >>2

# జులై 1నుంచి 4వేలు పెన్షన్

## ● బకాయిలతో కలిపి రూ. 7వేలు ఇస్తాం ● పోలవరం, అమరావతి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి ● జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్న ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఒక స్థిర నిశ్చయంతో అడుగులు ముందుకు వేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. జూలై1 నుంచి వృద్ధులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు నెలకు రూ.4వేలు అందిస్తామన్నారు. ఎన్నికల వాగ్దానం చేసినట్లుగా లబ్ధిదారులకు పెంచిన ఫెన్షన్‌ను ఏప్రిల్ నుంచి అమలు చేస్తామన్నారు,అందువలన బకాయి మొత్తం పెన్షన్‌తో కలిపి ఫించను దారులకు రూ.7వేలు అందిస్తామన్నారు, సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన దగ్గర నుంచి వివిధ అభివృద్ధి పనులపై నేరుగాను,వర్చువల్‌గాను సంబంధిత అధికార యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు.పలు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.

ప్రజలు గత ప్రభుత్వ విధానాలతో అయిదేళ్లపాటు నరకం అనుభవించారు.అనేక ఇబ్బందులు పడ్డారు. మనం చేపట్టిన అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా రాక్షసత్వంతో నిర్వీర్యం చేసారు.విశ్వవ్యాప్తంగా ఆకర్షణీయ స్థాయిలో నిర్మించుకుందామనుకున్న అమరావతి రాజధానిని శిధిలం చేసేందుకు ప్రయత్నించారు.పోలవరాన్ని ఒక్క అడుగు ముందుకు నడపలేదు.ప్రాజెక్ట్ నిర్మాణంపై ఒక అనిశ్చితితో కూడిన వాతావరణం సృష్టించారు.ఇప్పుడు మనం రాజధానిని నిర్మించుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.అన్నింటికన్న ముఖ్యం విధ్వంసమై రాష్ట్రాన్ని మళ్ళీ దారిలో పెట్టాలి. ప్రజలు మనల్ని నమ్మి మంచి ఎమ్మెల్యే లను ఎనుకున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. నదుల అనుసంధానం అనే నిర్వచనం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.అందుకే ఈ రెండు కీలక నిర్మాణాలకు .మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నారు.బడుగులకు న్యాయం చేయాలన్నారు.ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలన్నారు.

పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. అందు కోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నా మన్నారు. పోలవరాన్ని వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందన్నారు.రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారిం దన్నారు. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో >>2

## రంగంలోకి సిబిఐ



**న్యూఢిల్లీ,జూన్ 23:** నీట్ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు, వెల్లువెత్తుతున్న నిరసనలపై కేంద్రం కూడా స్పందించింది. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తుచేయాలని విద్యా శాఖ సిబిఐకి ఆదేశాలిచ్చింది. దీనితో నీట్ పరీక్షల కుంభకోణంపై సిబిఐ తాజాగా ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ కేసునమోదు చేసింది. గుర్తుతెలియని వ్యక్తులపై ఈకేసులు నమోదుచేసింది. నేరపూరిత కుట్ర, మోసం సెక్షన్లను నమోదుచేసింది. రాష్ట్రాల్లో అరెస్టుచేసిన నిందితులను కూడా ఇపుడు సిబిఐ తన పరిధిలోకి తీసుకోనుంది. బీహార్‌లో ఇప్పటికే కీలకసూత్రధారి పరారిలో ఉంటే మరోనలుగురిని మాత్రం అరెస్టు చేసారు. ఒక బాయ్స్ హాస్టల్‌నుంచి ఈ తతంగం నడిచిందని తెలియడంతో ఆ హాస్టల్ యజమాని పైనా కేసులునమోదుచేసారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపాత్రపైనా దర్యాప్తుచేయాలని విద్యాశాఖ కోరింది. నీట్ యుజి 2024 ఫలితాలు వెల్లడి అయిన తర్వాత ఈపరీక్షలో అనేక మోసాలు జరిగాయని, కొందరు అభ్యర్థులకు నూటికి నూరుశాతం మార్కులు వచ్చాయని ఎలా >>2

### నీట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు - బీహార్ కేంద్రంపైనే నిఘా
### లీకేజీతోపాటు గ్రేస్ మార్కులపైనా విచారణ
### 15 మందిని అరెస్టు చేసిన బీహార్ పోలీసులు
### దేశవ్యాప్తంగా ఆగని నిరసనలు


ఆదివారం పాట్నాలో నీట్ నిందితులను పోలీసులు తీసుకువెళుతున్న దృశ్యం



## నెలలోగా మహిళలకు 'ఉచిత బస్సు' -మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉంటుందని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.నెలలోగా మహిళలకు ఆర్టీసీ ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిసామన్నారు.రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలోని రహదారుల స్థితిగతులను మెరుగుపర్చడంతో పాటు ఆర్టీసీ డ్రైవర్లుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.

ఆదివారం ఉదయం 11గంటల సమయంలో రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంత్రిగా తన బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రకాశం జిల్లా దర్శిలో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైనింగ్ శిక్షణ, రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే పైలుపై తొలి సంతకంచేసారు. రాష్ట్రంలో >>6

## మడ అడవులవైపు కన్నెత్తి చూడకండి

### ఎర్రచందనం అక్రమ రవాణాపై పూర్తి నిఘా

### ఎంతటివారినైనా ఉపేక్షించం: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మడ అడవులను ధ్వంసం చేయడానికి ప్రయత్నించే వారు ఎంతటి స్థాయిలో ఉన్న వారిని వదిలిపెట్టే పనిలేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు.అడ్డదిడ్డంగా అడవులను కొట్టివేయడం,అక్రమ కలపరవాణా వంటి చర్యలను అడ్డుకోవాలన్నారు. అడవులు విస్తృతిని పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షించాలన్నారు. ఎర్ర చందనం స్మగ్లర్లను నియంత్రించేందు చట్టపరంగా కట్టుదిట్టమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన దగ్గర నుంచి తన మంత్రిత్వశాఖలపై పవన్ కల్యాణ్ దృష్టిపెట్టారు.ఆయా శాఖల అధికారులకు పలు అంశాలపై ఆయన కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. కాలుష్యనియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడికక్కడ ఇందుకు సంబంధించి చర్యలుండాలన్నారు. నదీ జలాలు ఎందుకు కాలుష్యం బారిన పడుతున్నాయనే అంశంపై దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలన్నారు. అడవుల విషయంలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న విషయంలో



ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. నేపాల్ దేశానికి 172 మెట్రిక్ టన్నుల ఎర్ర చందనం అక్రమంగా వెళ్లినట్టు గుర్తించామని అధికారులు వెల్లడించారు. నేపాల్‌కు అక్రమంగా తరలిన ఎర్రచందనాన్ని తిరిగి రప్పించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

అక్రమంగా అడవులనుంచి ఎర్రచందనం,ఇతర కలపలను తరలించే స్మగ్లర్ల నియంత్రణకు పటిష్టమైన ఫోర్సును ఏర్పాటు చేస్తామన్నారు. టాస్క్ ఫోర్సు బృందాలు విషయంలో అప్రమ >>2


ఆదివారం పులివెందులలో మండలాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమైన జగన్

## 6 నెలలు ఆగండి.. పోరాటం చేద్దాం

### 2029లో మళ్లీ మనదే అధికారం

### కార్యకర్తలకోసమే వచ్చా: జగన్

**పులివెందుల, జూన్ 23, ప్రభాతవార్త :** పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోరోజు ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వరకు కార్యకర్తలతో బిజీబిజీగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు చేశామని, కూటమి అమలుకు వీలుకాని హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. మళ్లీ ఐదు సంవత్సరాలకు మనమే ప్రభుత్వం చేపడతామని, ఎవరూ అధైర్యపవద్దని అన్నారు. ఆరు నెలలు ఆగండి.. ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేస్తుందో చూద్దామన్నారు. ప్రజల కోసం మళ్లీ పోరాటం చేద్దాం అని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లు, మండల వైఎస్సార్సీ నాయకులతో సమావేశం అయ్యారు. ఎప్పటికీ అందుబాటులో ఉంటానని, అధైర్య పడకుండా ముందుకు వెళ్దామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తమపై జరుగుతున్న దాడుల గురించి ఎమ్మెల్యే జగన్‌కు వివరించారు. అలాగే పట్టణంలో పలు పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన వాటికి కూడా కొంతవరకు బిల్లులు రావాల్సి ఉందని, వాటిని మంజూరు చేయించే విధంగా చూడాలని చెప్పారు. దీనికి ఆయన స్పందిస్తూ గత ప్రభుత్వంలో నీరు-చెట్టుకింద చేసిన పనులకు సంబం >>6

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం అనుమతించాలి

### పోలవరం నిధులు వెంటనే మంజూరు చేయాలి: ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి విభజన హామీలనుంచి ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి రావాల్సిన నిధులు, పాలనానుమతులు తదితరంశాలపై కేంద్రానికి పలు ప్రతిపాదనలను అందించినట్లు ఎపి ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఎపి గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుకు కేంద్రాన్ని తోడ్పాటు కోరామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆర్థిక సహకారం, ఇతరంశాలపై గట్టిగానే తమ వాణి విన్పించామ న్నారు. బడ్జెట్ రూపకల్పనపై రాష్ట్రా ఆర్థిక మంత్రులతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన భేటీ అయ్యారు. ఈ కేంద్ర బడ్జెట్ ముందస్తు సన్నాహక కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశాన్ని ఢిల్లీలో నిన్న నిర్వహించారు. ఎపి >>2



## 'అన్నమయ్య' మరో 'మేడిగడ్డ'!

### కాంక్రీట్ 'డ్యామ్'కు ప్రత్యామ్నాయంగా 'రాక్‌ఫిల్' డ్యామ్

### సిడబ్ల్యూసి పరీశీలనకు రెండు డిజైన్లు

### 'పూణె' వెళ్లివచ్చిన సిడిఒ అధికారులు

### 660.23కోట్లతో ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన ఎప్పుడు?

**రాజంపేట అర్బన్, జూన్ 23, ప్రభాతవార్త:** ఆసియా ఖండంలోనే 2గ్యాలరీలతో ఏర్పాటైన ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలోని అన్నమయ్య ప్రాజెక్టు పునఃర్మిరాణ పనులపై తెలంగాణలో ఇటీవల కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు ఎఫెక్ట్ పడింది. నదీ గర్భంలో ఇసుక 40మీటర్ల లోతు వరకు ఉన్న నేపథ్యంలో కాంక్రీట్ డ్యామ్ లోడ్ తట్టుకుంటుందా అన్న అనుమానాలు అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో కూడ అధికారులకు అనుమానం ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం తెలంగాణలో కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు ప్రభావం జలవనరుల శాఖ అధికారులపై పడినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా మరో రెండు డిజైన్లను అన్నమయ్య ప్రాజెక్టు పునర్మిణానికి సంబంధించి అధికారులు పరిశీలన కోసం ప్రభుత్వానికి పంపారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం 2021నవంబర్ 19న జలవిలయం ధాటికి కొట్టుకుపోయింది. గత ఏడాది మార్చి వరకు ప్రాజెక్టు పునర్నిర్మాణానికి పలు అధ్యయనాల తరువాత మార్చిలో టెండర్‌లు పిలిచారు. 787కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన టెండర్లను హైదరాబాదుకు చెందిన రాఘవ ఇన్ ఫ్రా సంస్థ చేపట్టింది.

అయితే గత ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించేందుకు చొరవ చూపకపోవడం ఎన్నికల వాతావరణం రాష్ట్రంలో ముందుగానే ఏర్పడటంతో మౌళిక సదుపాయాలు డ్యాం సైట్‌లో గుత్తేదారు సిద్ధం చేసుకున్న వెనక్కు తగ్గారు. అందుకు ప్రధాన కారణం ఉన్నతస్థాయిలో రాష్ట్ర పెద్దలు అన్నమయ్య ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు స్పందించక పోవడం ఇతర కారణాలు తీవ్ర జాప్యమైంది. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే చేపడతా మని హామీ ఇచ్చారు. దీంతో జలవనరుల శాఖ అధికారుల్లో >>2

## ఎపి సర్వీసుకు ఐఎఎస్ అధికారి పీయూష్ కుమార్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వాణిజ్యశాఖలో అదనపు కార్యదర్శిగా హోదాలో పనిచేస్తున్న పీయూష్ కుమార్ తిరిగి ఆంధ్రప్రదేశ్ సర్వీసులకు వస్తున్నారు. ఆయన ఏపీ సేవలకు పంపుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన్ను తన మాతృకేడర్‌కు తిరిగి పంపించాలని నిర్ణయించినట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించింది. వాస్తవానికి ఎపి క్యాడరుకు చెందిన పియూష్ కుమార్‌ను తిరిగి రాష్ట్రానికి పంపించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసారు.పియూష్ కుమార్‌ను ఎపి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.



## భూమికి చేరువగా గ్రహశకలాలు

**న్యూయార్క్, జూన్ 23:** భూమికి దగ్గరగా గ్రహశకలాలు వస్తే ఏంచేయాలన్న అంశంపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందుకు సంబంధించి ఒక ప్రత్యేక నివేదికను కూడా విడుదలచేసింది. 2038లో గ్రహశకలం భూమికి సమీపంలోకి వస్తే దాన్ని అడ్డుకునేందుకు >>2



ఆదివారం సచివాలయంలో మంత్రిగా బాధ్యతలను స్వీకరిస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# జులై 1నుంచి 4వేలు పెన్షన్

>> పరిమితం కాదన్నారు. కేంద్రం నిధులతో పోలవరం కట్టి,ఇక్కడి నీటిని సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు.పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజా వేదికను కూల్చి జగన్ తన పరిపాలన ప్రారంభించారు.ఆ రోజే అతని పతనం ప్రారంభమైంది. పవిత్ర జలాలు,మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడిందన్నారు. కొన్ని అల్లరి మూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమునాలను ధ్వంసం చేసారు. ఐకానిక్ కట్టడాలన్ని నిలిచిపోయాయన్నారు. ఎలాంటి మార్పు చేయలేదు. రాజధాని పూర్తయి ఉంటే ఈ పాటికి ఇలా ఉండేదంటు ఒక చిత్రాన్ని చూపించారు.అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆరోజున స్పష్టమైన విధానం ప్రకటించామన్నారు. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకుఅప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది. పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐఓటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పరికరాలు, ఇతర అవసనాలసై ప్రాథమిక నివేదిక రూపొందించాలి.క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి.ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి.క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఐఓటి పరికరాల సమీకరణ, క్యాంటీన్ల పర్యవేక్షణ, స్మార్ట్ బిల్లింగ్, విరాళీల నిర్వహణకు సాఫ్ట్‌వేర్ కోసం సంస్థలను ఖరారు చేయాలి. కాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్ సహా సదుపాయాలన్నీ కల్పించాలి. పుర, నగరపాలక సంస్థల్లో 203 క్యాంటీన్లను సెప్టెంబరు 21లోగా ప్రారంభించాలన్నారు.మరో మూడు వారాల్లో 100 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో కార్యాచరణ జరుగుతుందన్నారు.రాష్ట్రానికి అన్ని రంగాల్లోను పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. పారిశ్రామీకరణ పరంగా పెట్టుబడులకు మనకున్న అవకాశాలు,వనరులపైన అధికార యంత్రాంగం సమగ్ర అవగాహనతో ఉండాలన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్న విదేశీ విద్యాసంస్థలు, కార్పొరేట్, బిజినెస్ రంగాల్లో పరిణామలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఆర్థిక, వ్యాపార, పెట్టుబడుల వ్యవహారాల వార్తలను రిపోర్ట్ చేసే జాతీయస్థాయి వార్తాపత్రికలను రోజూ ఉదయం తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని నిర్దేశించారు.

# రంగంలోకి సిబిఐ

>> సాధ్యం అంటూ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. ప్రతి ఒక్కరికీ పరీక్షను రీషెడ్యూలుచేయాలని, 1500 మందికి పైగా విద్యార్థులకుగ్రేస్‌మార్కులు వచ్చాయని వాదించారు. అయితే మొత్తం పరీక్షను మళ్లీ నిర్వహించలేమని, 1563 మందికి మాత్రమే నిర్వహించినట్లు కేంద్రం ప్రకటించింది. ముందు మే 5వ తేదీ జరిగిన పరీక్షకు 24 లక్షలమంది దేశవ్యాప్తంగా హాజరయ్యారు. ఫలితాలల్లో 67 మంది విద్యార్థులు అనూహ్యంగా 720కి 720 మార్కులు సాధించారు. 500 మందికిపైగా గ్రేస్ మార్కులు సాధించారని ఎలా సాధ్యం అంటూ విద్యార్థులు మండిపడుతున్నారు. దర్యాప్తు చేపట్టిన రాష్ట్రాలపోలీసులు ముందుగా బీహార్‌లో ఆరుగురికి పైగా అరెస్టుచేసారు. పరీక్షకు ముందురోజు అర్థరాత్రి తమకు ప్రశ్నజవాబుల పత్రాలు అందాయని నిందితులు అంగీకరించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈపరీక్షను నిర్వహించింది. ఆరోపణల నేపథ్యంలో ఎన్టీయే చీఫ్‌ను కూడా కేంద్ర విద్యాశాఖ తొలగించింది. మొత్తంగా నీట్ వ్యవహారంలో 13 మందిని అరెస్టుచేసారు. నలుగురు నీట్ అభ్యర్థుల ఐడి కార్డుల ఫోటోకాపీలు సాధించారు. ఐఫోన్15 ప్లస్, వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌ను కూడా నిందితులనుంచి స్వాధీనంచేసుకున్నారు. సికందర్ యదవ్వేందు, అఖిలేష్‌కుమార్, బిట్టుకుమార్‌లు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. వీరే ప్రశ్నాపత్రాలను అభ్యర్థులకు పంపిణీచేసారని పోలీసులు తేల్చారు. మరికొందరు కూడా ఈ స్కామ్‌లో ఉన్నారు సంజీవ్‌సింగ్; రాకీ, నితీష్, అమిత్ ఆనంద్‌లను కూడా బీహార్ పోలీసులు అరెస్టులుచేసారు. వీరితోపాటు మరో 25 నుంచి 30 మందివరకూ ఈ ప్రశ్నా పత్రాలను, జవాబు పత్రాలను అందుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి ఒక్క అభ్యర్థి వద్దనుంచి 30 నుంచి 40 లక్షల రూపాయలు వసూలుచేసి వారిని పరీక్షల్లో ఉత్తీర్ణులనుచేస్తామని చెప్పారని పోలీసుల అదుపులో ఉన్న నిందితులు తెలిపారు. మొత్తం అందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాలని, కేవలం 1500మందికి కాదని విద్యార్థులు, సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. విపక్షంలో ఉన్న ఇండియా కూటమి పార్టీలకు నీట్ పరీక్షల వ్యవహారం బ్రహ్మాస్త్రంగా లభించింది. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు పార్లమెంటు సమావేశాల్లో తీవ్రనిరసన వ్యక్తంచేయాలని నిర్ణయించాయి. మరో పక్క నీట్‌పరీక్ష పేపర్ లీకేజి ఘటన సంచలనం కలిగించడంతో కేంద్రప్రభుత్వం ఎన్టీయే ప్రస్తుత డైరెక్టర్‌జనరల్ సుభోద్‌సింగ్‌ను ఆబాధ్యతలనుంచి తప్పించి సీనియర్ అధికారి ప్రదీప్‌సింగ్‌ఖరోలాను ఎన్టీయే డిజిగా నియమించింది.

# రీ ఎగ్జామ్‌కు సగంమంది గైర్హాజర్

## నీట్ యుజి పునఃపరీక్షలో 750 మంది గైర్హాజరు

## ఏడుపరీక్షా కేంద్రాల్లో 813 మంది మాత్రమే హాజరు

**న్యూఢిల్లీ,జూన్ 23:** సుప్రీంకోర్టు ఉత్తర్వులతో 1563 మంది విద్యార్థులకు మళ్లీ ఆదివారంనిర్వహించిన పరీక్షకు కేవలం 48శాతం మంది మాత్రమే హాజరయినట్లు నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మొత్తం 1563 మందికి పరీక్షనిర్వహించేందుకు సిద్ధం చేసామని, అయితేకేవలం 813 మంది మాత్రమే హాజరు అయ్యారని ఎన్టీయే తెలిపింది. 750 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపింది. వీరికి పరీక్ష నిర్వహణకోసం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, మేఘాలయ, చండీఘర్ మరో కేంద్రం కూడా ఏర్పాటుచేసింది. చండీఘర్‌లో ఇద్దరు అర్హులైతే ఇద్దరూ హాజరుకాలేదు. ఛత్తీస్‌ఘర్‌లో 602 మంది అర్హులుగా ఎంపియితే 311 మంది గైర్హాజరయ్యారు. 291 మంది పరీక్ష రాసారు. గుజరాత్‌లో ఒకరేఉంటే వారుకూడా హాజరుకాలేదు. హర్యానాలో 494 మంది పరీక్ష రాయాల్సి ఉంటే 207మంది హాజరుకాలేదు. 287 మంది పరీక్షరాసారు. ఇక మేఘాలయిలో 464 మందిహాజరుకావాల్సి ఉండగా కేవలం 234 మంది మాత్రమే రాసారు. 230 మంది గైర్హాజరయ్యారని ఎన్టీయే ప్రకటించింది.

మరోపక్క సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసిన రోజునే ఈ పునఃపరీక్ష జరగడం గమనార్హం. మే 5వ తేదీ రాసిన పరీక్ష సందర్భంగా దేశవ్యాప్తంగా మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని 63 మంది అభ్యర్థులను డీబార్‌చేసారు. వారు బీహార్‌నుంచి 17 మందికాగా గుజరాత్‌లోని గోధ్రానుంచి 30 మందివరకూ ఉన్నారు.



ఆదివారం ముంబయిలో 'దిండి' యాత్రలో పాల్గొన్న డాక్టర్లు

# 'అన్నమయ్య' మరో 'మేడిగడ్డ'!

>> కదలిక ఏర్పడింది. గత గురువారం ప్రాజెక్టుల సమీక్షలో భాగంగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు సంబంధించి కూడా చర్చకు వచ్చింది. అప్పటికే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ అధికారులకు మౌఖిక ఆదేశాలు ఉన్నాయి. దీంతో ఇప్పటివరకు బ్యారెజ్ కాంక్రీట్ డ్యాం అనుకున్న అన్నమయ్య ప్రాజెక్టు తాజా పరిణామాల నేపథ్యంలో రాక్‌ఫిల్ డ్యాంగా నిర్మించే అవకాశాలు కూడ లేకపోలేదు. కాంక్రీట్ డ్యాం అయితే కొత్తగా 21గేట్లతో ఏర్పాటు అవుతుంది. కొత్త డిజైన్ల ప్రకారం రాక్‌ఫిల్ డ్యాం ఆకృతలకు అనుమతి వస్తే డ్యాంకు కుడివైపున కొత్తగా మరో స్పిల్‌వే నిర్మించి 9గేట్లను ఏర్పాటు చేసేందుకు డిజైన్లు రూపొందించారు. అంతకు ముందే జలవనరులశాఖ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ యాదవ్, కడప ఎస్ఈ శ్రీనివాస్, రాజంపేట ఇఇ రవికిరణ్‌లు దేశ రాజధానిలోని సీడబ్ల్యూసీ తరువాత అతి పెద్ద పరిశోధన, అధ్యయన కేంద్రంగా పరిగణించే పూణె లోని సెంట్రల్ వాటర్ రిసోర్సెస్ పవర్‌స్టేషన్‌కు వెళ్లి పలు ఆకృతులను పరిశీలించి వచ్చారు. ఈ నేపథ్యంలో గతంలో 1.80లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టును 8.22లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటి పెరిగిన నేపథ్యంలో ప్రాజెక్టు రక్షణ దృష్ట్యా ఏ డిజైన్ అనుకూలంగా ఉంటుందో త్వరలోనే అధికారులు తేల్చనున్నారు. పోలవరం డ్యాంలో కూడ రాఫిల్ డ్యాం నిర్మించి ఉన్నారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించే నదీ గర్భంలో సుమారు 40మీటర్ల వరకు ఇసుక ఉన్న దృష్ట్యా ఏ డిజైన్‌కు కేంద్ర జలసంఘం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఆ తర్వాతనే పనులు మొదలుపెడతామని గుత్తేదారు జలవనరుల శాఖ అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. రాజంపేట ఎన్నికల సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నమయ్య ప్రాజెక్టు పనులు తామే పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు డిజైన్ల విశయం స్పష్టత రాగానే శంఖుస్థాపనకు ముందడుగు పడే అవకాశం ఉంది.

# కేంద్రం అనుమతించాలి

>>ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఇందుకు సంబంధి పయ్యావుల ప్రస్తావించిన ఒక అంశంపై నోట్ మీడియాకు విడుదలైంది. నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో స్థూలంగా రాష్ట్రానికున్న అవసరాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న ఆర్థిక సహాయం గురించి ఈ సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. ఎపికి ఏం కావాలో ప్రతిపాదనలు ప్రస్తావించానని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజనతో వచ్చిన ఆర్థిక సమస్యలు, గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక నిర్వహణ లోపంతో కలిగిన నష్టాల గురించి ప్రస్తావించానన్నారు. జులైలో మొత్తం రూ.7000 పెన్షన్ ఇచ్చే విషయంలో అనుమానం అవసరం లేదన్నారు. రుణాలు సేకరణ నిరంతరం ప్రక్రియ అని..రుణ సేకరణపై రిజర్వ్ బ్యాంక్‌తో రాష్ట్ర ప్రభుత్వ చిర్చస్తుందని పేర్కొన్నారు. మెగా రహదారుల నిర్మాణంలో భాగంగా ఎపిలో పరిశ్రమల కారిడార్లను ఏర్పాటు చేయాలని కోరానన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్. విభజన చట్టంలో ప్రస్తావించిన రామాయపట్నం ఓడరేవు, "సమీకృత స్టీల్ ప్లాంట్" నిర్మాణంతో పాటు, "గ్రేహౌండ్స్" శిక్షణాలయం కోసం ఆర్థిక సహాయం కోరామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు ఇవ్వాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. అమరావతి, వెనుకబడిన జిల్లాలకి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. 5 శాతం జీఎస్టీ పరిధిలో ఉన్న చేనేత రంగాన్ని మినహాయించాలని కోరామన్నారు.

# అమెరికాలో కాల్పుల్లో బాపట్లజిల్లా యువకుడి మృతి



మృతిచెందిన గోపికృష్ణ(ఫైల్)

**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికెన్ యువత దాష్టీకానికి ఒక తెలుగు యువకుడు బలయ్యాడు, డల్లాస్‌లోని ఒక సూపర్ మార్కెట్లో పని చేస్తున్న ఆ యువకుడిపై దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడిక్కడే మరణించాడు. మృతుడిది ఏపీలోని బాపట్ల జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. ఆయన పేరు దాసరి గోపికృష్ణ (32)గా ఐడి ద్వారా తెలుసు కున్నారు. టెక్సాస్‌కు చెందిన కొన్ని తెలుగు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని అనుసరించి కర్లపాలెం మండలం యాజలికి చెందిన గోపికృష్ణ జీవనోపాధి కోసం 8 నెలల క్రితం అమెరికా వెళ్లాడు. టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్‌లో ఓ సూపర్‌మార్కెట్‌లో పనిచేస్తు న్నాడు. శనివారం మధ్యాహ్నం గోపికృష్ణ కౌంటర్‌లో ఉండగా ఓ దుండగుడు నేరుగా వచ్చి తుపాకీతో అతడిపై కాల్పులు జరిపాడు. తీవ్ర గాయాలతో గోపి అక్కడికక్కడే కుప్పకూలిపో యాడు. అనంతరం దుండగుడు ఓ వస్తువు తీసుకుని అక్కడి నుంచి పరార య్యాడు. ఆ తర్వాత గోపికృష్ణను ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. ఈ సమాచారం తెలియడంతో అతడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీ రవుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

# ఇస్రో హ్యాట్రిక్

>> చినూక్ హెలికాప్టర్ నుంచి పుష్పక్‌గా పిలుస్తున్న పరికరాన్ని విడిచిపెట్టారు. ఈ పరికరం చక్రాలు కలిగి నిర్దేశించిన రన్‌వేపై పారాచూట్ల సాయంతో అత్యంత నెమ్మదిగా క్షేమంగా దిగింది. భవిష్యత్తులో జరిగే రీయూజబుల్ రాకెట్ల పరికరాలు కూడా ఇదేవిధంగా భద్రంగా నేలకు దిగితే వాటిని సేకరించి మళ్లీ మళ్లీ పునర్వినియోగించుకునే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆకాశనుంచి ఈ ఆర్ఎల్‌విని అంటే రీయూజబుల్ లాంచ్ వెహికల్‌ని విడిచి పెట్టిన తర్వాత అది గంటకు 360 కిలోమీటర్ల వేగంతో తిరిగి సురక్షితంగా భూమి మీదకు ల్యాండ్ అయ్యింది. రన్‌వే పైనే కొంతదూరం నిర్దేశించిన వేగంతో పయనించి అనంతరం నిలిచిపోయింది. ఈ ప్రయోగ విజయంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రీయూజబుల్ రాకెట్లను భారత్ తయారు చేయగలదన్న విశ్వాసాన్ని పెంచుకుంది. ఇందుకు సహకరించిన దేశంలోని వివిధ విభాగాల పరిశోధనా కేంద్రాలు, ఇస్రోతోపాటు ఇతర సాంకేతిక అవసరాలు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించినట్లు అంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆర్ఎల్‌వి ప్రయోగాన్ని విజయవంతం చేసిన బృందాన్ని అభినందించారు.

# గ్రహశకలాలు

>> ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై చర్చించింది.నాసా ఐదో ద్వైవార్షిక ప్లానెటరీ డిఫెన్స్ ఇంటర్ ఏజెన్సీ టాబ్లెట్‌టాప్ పరిశోధనలను ఏప్రిల్‌లో కొనసాగించింది. ఈనెల 20న మేరీల్యాండ్‌లోని లారెల్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ అప్లయిడ్ ఫిజిక్స్ లేబొరేటరీలో చేసిన ఈపరిశోధనల్లో గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశం ఉందన్నదానిపై ఊహాత్మక అంశంపై అభ్యాసనచేసింది.ఈపరిశోధనలో నాసాతోపాటుగా అమెరికా ఇతరప్రభుత్వ ఏజెన్సీలు అంతర్జాతీయంగా నాసాకు సహకారం అందిస్తున్న పలువురుప్రతినిధులు పాల్గొన్నారు.

# అడవులవైపు కన్నెత్తి చూడకండి

>> త్తంగా ఉండాలన్నారు. పొల్యూషన్ ఆడిట్ కచ్చితంగా చేయాలని డిప్యూటీ సిఎం సూచించారు. ఏయే పరిశ్రమల నుంచి ఎంత కాలుష్యం విడుదలవుతుందో సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశించారు. కృష్ణా, గోదావరి నది జలాలు కలుషితం ప్రత్యేకంగా సమీక్షిస్తానని పవన్ వెల్లడించారు. అడవులు తరిగిపోతే పర్యావరణానికి రక్షణ ఎక్కడ ఉంటుంది. ప్రకృతి మనలను ఎలా రక్షిస్తుందన్నారు.అటవీ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడిపై ఫోకస్ పెట్టాలని పవన్ ఆదేశించారు. ఇతర దేశాలకు అక్రమంగా ఎర్రచందనం తరలింపుపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిప్యూటీ సిఎం పవన్ తమ క్యాంపు కార్యాలయం,జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాల వద్ద విరివిగా ప్రజాభ్యర్ధనలను స్వీకరిస్తున్నారు. దాదాపు ప్రతి ఒక్కరితో సమస్యలపై ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. అప్పటికప్పుడు అధికారులతో తానే ఫోన్ చేసి,సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులపై ఆయన స్పందిస్తూ గ్రామ స్థాయిలో స్పందిస్తూ వీధి లైట్లు,మురుగునీటి పారుదల, సీజనల్ వ్యాధుల వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు తన దగ్గరకు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో ఎవ్వరు పట్టించుకోవడం లేదనే విషయం అర్ధమవుతుందన్నారు. స్థానిక సంస్థల అధికారులు అభివృద్ధి విషయంలో శ్రద్ద పెట్టాలన్నారు.పంచాయతీరాజ్ శాఖా పరిధిలో గ్రామాలకు ఏ అవసరానికి ఎంత నిధులు కేటాయించారు, ఎన్ని విడుదల చేసారు. పనిపురోగతిపై తనకు నివేదిక కావాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-06-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.1.23,
ఉత్తరాషాఢ మ.3.53,
వర్జ్యం రా.7.40-9.11,
దు.మ.12.44-1.37, 2) మ.3.22-4.15,
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.35
రాహుకాలం : సా.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్పధనలాభం పొందుతారు

**తుల :** ప్రముఖులతో పరిచయాలు. కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు కొంత తీరుస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 106648
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
01449 24579 29557 46171 50735
61864 72345 73085 83856 87090
4th Prize Rs.200/-
0779 0818 1664 1919 1987 2926 3974
4591 5487 5507
5th Prize Rs.100/-
1227 1375 1546 2210 3288 6065 7139
7949 9919 9985
6th Prize Rs.50/-
0059 0988 2662 3855 5826 7978 9321
0102 1178 2675 4040 5963 8031 9411
0134 1246 2952 4165 5984 8091 9491
0315 1510 2988 4236 6056 8240 9500
0394 1513 3000 4316 6099 8253 9589
0439 1669 3082 4516 6119 8298 9636
0503 1707 3088 4562 6153 8325 9802
0515 1818 3120 4612 6201 8365 9978
0672 1823 3195 4750 6654 8615 9991
0778 2005 3426 5065 6774 8752 9994
0849 2072 3476 5218 6891 8753
0857 2320 3520 5267 6968 8810
0867 2411 3529 5317 7165 8921
0885 2476 3587 5338 7597 8963
0968 2616 3664 5396 7889 8974

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 836113
2nd Prize Rs.7000/- 73777
3rd Prize Rs.3500/-
04693 25875 30716 32212 41929
42015 46119 90154 95470 98694
4th Prize Rs.200/-
0480 0521 0885 2488 3487 4026 5126
6945 9889 9917
5th Prize Rs.100/-
0216 2296 5077 5849 6066 6767 7843
7884 8098 9275
6th Prize Rs.50/-
0010 1169 2894 4379 5424 7868 9314
0063 1225 2947 4557 5436 7887 9320
0193 1673 3034 4600 5794 7919 9357
0331 1691 3362 4610 5991 8000 9441
0483 1706 3364 4704 6149 8207 9478
0496 1850 3387 4900 6705 8412 9536
0525 1878 3471 4917 6760 8615 9690
0617 1896 3582 4943 7028 8638 9691
0699 1974 3609 4971 7107 8725 9731
0797 2154 3630 5009 7163 8830 9843
0919 2177 3840 5051 7257 8991
0978 2484 3888 5082 7583 9131
0987 2489 4030 5257 7780 9135
1077 2662 4054 5290 7805 9145
1088 2828 4266 5303 7819 9301

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 372761
2nd Prize Rs.7000/- 91342
3rd Prize Rs.3500/-
00004 37722 49646 60152 61112
75247 80422 86296 87580 92004
4th Prize Rs.200/-
2755 4399 4738 5403 6050 6611 7966
8031 8238 9214
5th Prize Rs.100/-
1632 2470 2704 3845 4324 6878 6966
8676 8776 9795
6th Prize Rs.50/-
0023 1076 3213 4173 6184 7773 9032
0069 1125 3223 4411 6358 7837 9381
0103 1299 3229 4558 6400 7980 9537
0126 1317 3299 4562 6529 7996 9731
0200 1407 3301 4641 6556 8108 9904
0217 1457 3379 4878 6596 8221 9906
0280 1537 3381 5114 6621 8543 9923
0404 2178 3462 5414 6804 8564 9950
0620 2310 3489 5502 6854 8637 9973
0686 2353 3618 5563 6901 8691 9991
0747 2434 3657 5610 6962 8710
0787 2567 3717 5736 7368 8733
0853 2725 3754 5888 7394 8739
0928 2920 3810 6019 7693 8753
1026 3111 3877 6058 7746 8757

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 123190
2nd Prize Rs.7000/- 80120
3rd Prize Rs.3500/-
01897 18021 28206 32355 32554
62967 63426 64978 73206 89976
4th Prize Rs.200/-
0134 0728 0905 3882 5066 5430 5766
6251 7966 9753
5th Prize Rs.100/-
0654 0918 2114 3131 3566 4011 7097
7913 8776 8902
6th Prize Rs.50/-
0128 1586 2697 4029 6528 7749 8882
0132 1613 2711 4415 6542 7894 9044
0333 1662 2801 4660 6620 7939 9176
0423 1718 2847 4668 6675 7972 9247
0558 1819 3061 4765 6844 8135 9358
0608 1849 3106 4861 6847 8144 9360
0689 1874 3111 5118 7060 8163 9501
0756 1970 3129 5251 7100 8238 9522
0796 2006 3520 5359 7177 8446 9791
0806 2048 3525 5433 7320 8457 9960
0875 2068 3687 5490 7362 8503
1001 2112 3691 5831 7394 8561
1035 2118 3839 5850 7422 8670
1044 2571 3896 6154 7428 8689
1491 2628 4023 6285 7648 8841

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 449446
2nd Prize Rs.7000/- 71537
3rd Prize Rs.3500/-
05065 11538 24923 27168 33120
35134 50363 54609 78918 87291
4th Prize Rs.200/-
0647 1409 3200 4883 5082 6417 6556
6611 7562 8520
5th Prize Rs.100/-
0625 1164 2862 4211 5424 7049 7344
7434 7856 9964
6th Prize Rs.50/-
0032 1553 3184 4770 6261 7730 9460
0096 1582 3315 4946 6335 7935 9492
0209 1706 3328 4958 6366 7940 9580
0216 1897 3362 5046 6398 7968 9617
0295 1909 3621 5081 6510 8078 9756
0359 1917 3663 5132 6581 8450 9762
0401 1984 3860 5294 6623 8582 9833
0405 2040 3891 5375 6733 8652 9900
0429 2488 3928 5501 6802 8715 9917
0486 2540 4153 5616 6803 8907 9948
0648 2547 4247 5661 7024 8978
0727 2612 4337 6006 7131 9035
1110 2652 4540 6099 7146 9047
1369 2967 4593 6125 7151 9158
1504 3144 4707 6176 7263 9370

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 719672
2nd Prize Rs.7000/- 49194
3rd Prize Rs.3500/-
01215 01839 03007 10374 10428
15934 29891 34703 59318 77799
4th Prize Rs.200/-
0072 0521 3082 4376 4449 4725 5656
6327 6911 7254
5th Prize Rs.100/-
1966 3159 4833 6231 6485 6877 7023
8328 8606 9563
6th Prize Rs.50/-
0071 1680 3268 4799 6471 7630 9016
0342 1699 3529 4811 6629 7707 9033
0410 1737 3610 4874 6652 7822 9310
0559 1776 3713 4954 6676 7828 9343
0628 1791 3911 5016 6683 7912 9355
0674 2014 3919 5118 7030 7914 9368
0757 2135 3935 5345 7116 8091 9466
0851 2264 4037 5455 7153 8121 9886
0860 2445 4191 5586 7221 8148 9898
1288 2639 4289 5696 7323 8221 9989
1303 2737 4321 5880 7388 8245
1309 2926 4323 6121 7445 8789
1497 3086 4397 6171 7593 8845
1509 3128 4609 6404 7617 8856
1540 3172 4704 6443 7629 8945

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 689255
2nd Prize Rs.7000/- 87175
3rd Prize Rs.3500/-
04694 07754 08136 18670 21292
29924 43841 50140 51951 97623
4th Prize Rs.200/-
0315 0467 0512 0909 1372 2366 3447
4365 5360 7132
5th Prize Rs.100/-
0489 4119 4410 6768 7058 7418 8362
8463 8477 8882
6th Prize Rs.50/-
0036 1526 2681 4131 6015 7434 9049
0037 1543 2804 4171 6030 7515 9246
0097 1643 2880 4521 6045 7779 9538
0288 1708 2904 4564 6191 7792 9588
0289 1747 2950 4604 6271 7835 9597
0426 1774 3078 4645 6301 7840 9787
0926 1846 3086 4682 6385 7882 9868
1103 1935 3247 4763 6390 7985 9903
1237 1980 3249 4900 6495 8030 9912
1253 2004 3278 5162 6528 8073 9985
1265 2038 3346 5373 6744 8089
1294 2131 3628 5431 6811 8254
1332 2155 3709 5589 7184 8292
1351 2184 3799 5635 7203 8426
1380 2276 3848 5801 7205 8700

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 546557
2nd Prize Rs.7000/- 74140
3rd Prize Rs.3500/-
15564 17265 36321 37348 50036
51398 68076 73181 78517 83039
4th Prize Rs.200/-
2106 2191 2357 2652 3292 3848 5967
6879 7939 9255
5th Prize Rs.100/-
0674 0945 1623 2568 3505 3812 6348
6378 8129 8957
6th Prize Rs.50/-
0001 1913 3594 5102 6878 8137 9270
0062 1936 3685 5205 6968 8145 9341
0079 1982 3966 5523 7145 8248 9401
0121 2081 4173 5587 7289 8274 9414
0190 2122 4205 5593 7294 8278 9443
0310 2155 4213 5886 7362 8483 9578
0390 2213 4267 5898 7483 8537 9663
0481 2231 4289 5992 7515 8671 9671
0742 2240 4334 6025 7527 8880 9782
0900 2277 4698 6074 7547 8960 9928
0994 2382 4715 6214 7633 9073
1065 2680 4720 6226 7871 9085
1237 3200 4938 6286 7944 9109
1277 3407 5044 6431 7976 9157
1494 3536 5064 6864 8102 9250

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 633546
2nd Prize Rs.7000/- 52716
3rd Prize Rs.3500/-
00509 04994 17097 22442 27833
28717 68771 70952 79456 88967
4th Prize Rs.200/-
0360 1749 1998 2474 3966 5812 6866
8359 8577 8963
5th Prize Rs.100/-
1413 3519 4682 4891 5787 6408 6771
6817 7257 8635
6th Prize Rs.50/-
0098 1750 3383 4222 6117 7556 9086
0267 1783 3390 4335 6123 7657 9280
0302 1795 3453 4482 6422 7850 9383
0418 1805 3465 4586 6472 7878 9400
0868 1976 3564 4794 6519 7943 9435
0874 2089 3635 5035 6609 8046 9508
0987 2212 3775 5100 6624 8080 9673
1115 2264 3797 5368 6746 8145 9780
1352 2288 3828 5369 6839 8208 9834
1363 2453 3963 5509 6859 8337 9859
1396 2569 3987 5611 6985 8374
1427 2594 4020 5857 7371 8402
1472 2862 4073 5939 7489 8554
1580 3218 4098 6014 7497 8562
1692 3359 4125 6079 7546 8677

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 443239
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
26659 29175 30482 53111 53978
54906 64842 72974 76514 94593
4th Prize Rs.200/-
1332 1848 2011 2814 4268 4305 6718
7191 8248 8347
5th Prize Rs.100/-
0100 1340 2003 2131 2666 2848 4199
7365 7566 8757
6th Prize Rs.50/-
0010 1543 3404 4459 6625 7746 8728
0103 1726 3415 4652 6642 7750 8833
0271 1995 3468 4659 6773 7866 8864
0438 2177 3565 4928 6851 7984 9208
0440 2451 3571 5083 6901 8061 9241
0466 2606 3804 5168 6930 8097 9265
0662 2644 3842 5243 7051 8113 9266
0675 2649 3888 5244 7150 8197 9374
0937 2698 4130 5320 7152 8291 9960
0946 2717 4138 5559 7213 8392 9962
1079 2910 4160 5673 7220 8452
1123 3082 4193 6051 7288 8569
1163 3131 4221 6140 7368 8612
1224 3232 4271 6232 7444 8654
1308 3286 4417 6441 7473 8690

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 657809
2nd Prize Rs.7000/- 79624
3rd Prize Rs.3500/-
13852 24559 35269 35871 46800
57233 68724 79160 81501 92373
4th Prize Rs.200/-
1286 1416 2245 2559 2980 4109 4322
7656 8391 9544
5th Prize Rs.100/-
0289 1389 1414 2375 2975 3646 3748
3870 7803 8909
6th Prize Rs.50/-
0021 1418 2503 4188 5419 7407 8878
0042 1423 2514 4201 5654 7592 8917
0121 1459 2561 4443 5815 7701 8947
0222 1514 2949 4717 5823 7824 8957
0384 1817 2992 4850 5825 7992 8991
0396 1931 3028 4961 5931 8066 9223
0419 2151 3098 4976 5980 8072 9246
0551 2231 3210 5017 5993 8092 9378
0612 2349 3375 5085 6361 8100 9445
0971 2366 3489 5106 6504 8103 9714
1056 2374 3567 5216 6560 8234
1097 2382 3611 5223 6565 8293
1266 2420 3716 5266 6728 8556
1269 2434 3802 5299 6924 8676
1270 2469 4096 5373 7122 8756

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 256947
2nd Prize Rs.7000/- 91550
3rd Prize Rs.3500/-
12127 12709 23560 34223 45113
56701 67313 78234 89479 89702
4th Prize Rs.200/-
0201 0812 1345 3514 4707 5464 5888
6398 6542 7916
5th Prize Rs.100/-
0027 2496 5106 5198 5262 5435 6443
7258 8111 9254
6th Prize Rs.50/-
0078 1478 3127 4610 5765 7595 8857
0176 1488 3187 4739 5776 7612 9016
0184 1775 3410 4825 5795 7641 9036
0471 1895 3590 4933 5929 7695 9105
0507 2020 3602 4988 5988 7817 9316
0584 2038 3615 5029 6013 7992 9412
0599 2186 3690 5129 6262 8063 9520
0891 2209 3849 5157 6358 8070 9644
0914 2335 3855 5188 6391 8336 9844
0950 2550 3970 5237 6461 8528 9980
1128 2561 4233 5369 6681 8639
1140 2699 4298 5455 6800 8646
1391 2875 4373 5465 6965 8698
1438 3086 4388 5539 7518 8739
1456 3101 4403 5565 7583 8800

# మా ప్రభుత్వంలోనే ఆడపిల్లలకు పూర్తి రక్షణ

### వందరోజుల్లో గంజాయి. డ్రగ్స్ నిర్మూలన
### 24గంటల్లో చీరాల నిందితులు అరెస్టు
### శ్రీవారి దర్శనంలో హోంమంత్రి అనిత



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ఆడపిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామని, వీరి జోలికి రావాలంటే ఆకతాయిలు,నిందితులు భయపడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన ,యువతను నిర్వీర్యం చేసిన గంజాయి,డ్రగ్స్‌ని పూర్తిగా నిర్మూలించే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో దాదాపు మంచి పోలీసు అధికారులు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పోకిరీలు, నిందితులు నుండి రక్షణ కల్పిస్తామన్నారు. బాపట్లజిల్లా చీరాలలో తాజాగా ఓ యువతిపై అత్యాచారం చేసి హత్యజరగడంతో ముఖ్యమంత్రి వెంటనే స్పందించారన్నారు. ఎంతో దారుణమైన ఈ ఘటనలో నిందితులను పట్టుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారని, 48గంటలు సమయం ఇచ్చారన్నారు. హోంమంత్రిగా అక్కడకు వెళ్ళి బాధితులకు అండగా నిలబడ్డామన్నారు. పోలీసు అధికారులు బాగా పనిచేసి 24గంటల్లో నిందితులను అరెస్టు చేయగలిగారన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఇది సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగకుండా, పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. గంజాయి,డ్రగ్స్ నిర్మూలించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఇందులో భాగంగానే నూతన అధికారుల నియామకం జరిగిందని హోంమంత్రి అన్నారు. రాష్ట్రప్రజలకు అంతా మంచి జరుగుతుందని, స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనిత తొలిసారిగా ఆదివారం ఉదయం కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం బహూకరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వెంట టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు విజయకుమార్, సత్యనారాయణ ఉన్నారు.

**తిరుమలలో రాజకీయాలు మాట్లాడను:** పవిత్రమైన తిరుమల ఆలయ సాంప్రదాయాలను పాటిస్తానని, ఆధ్యాత్మిక క్షేత్రంలో రాజకీయాలు మాట్లాడబోనని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. తిరుమలలో మీడియా ప్రతినిధులు ఆమెను రాజకీయాలపై వ్యాఖ్యలు చేయాలని కోరగా తాను కేవలం స్వామివారి దర్శనానికి వచ్చానని, రాజకీయాలు చేయడానికి కాదన్నారు. హోంమంత్రి వ్యవహారశైలిని పలువురు అభినందించారు.

## తిరుమల సమాచారం



### వెంకన్న సేవలో శ్రీరంగం మఠాధిపతి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రీరంగం ఆండవన్ ఆశ్రమం పీఠాధిపతి వరాహ మహాదేశికన్‌స్వామి శిష్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఆలయ వద్దకు రాగానే జెఇఒ వీరబ్రహ్మం, పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. మహాద్వారం నుండి ఆలయంలోనికిచేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.



### వరుస సెలవులతో తిరుమల భక్తజనసంద్రం

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలువులు ముగిసిన తరువాత వరుసగా రెండురోజులు సెలవులు కావడంతో వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తిరుమలకు పోటెత్తారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి తరలిరావడంతో ఆదివారం ఉదయానికి తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు,నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు వరకు చేరాయి. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 14గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం కేటాయిస్తున్నారు. గత మూడురోజుల నుండి తిరుమలలో విపరీతంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# 'లడ్డూప్రసాదం' నాణ్యత పరీక్షకు వేళాయె!

### క్వాలిటీ ముడిసరుకులతో ప్రయోగాత్మకంగా శాంపిల్ లడ్డూలు



**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనమ్ తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలను నాణ్యతగా,రుచిగా తయారుచేయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ రూపొందించింది. ఇందుకు నూతన ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు తెప్పించుకుని లడ్డూలు తయారుచేసి,వాటి నాణ్యత పరీక్షించేందుకు టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు కార్యోన్ముఖులయ్యారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెర శాతం ఎక్కువగా ఉందని అధికశాతం మంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దేవుని దర్శనం తరువాత అంతేప్రీతి పాత్రంగా తమతో బాటు పట్టుకెళ్ళే లడ్డూప్రసాదాల ధర ఒక్కో లడ్డూ 50 రూపాయలు వెచ్చిస్తున్నా రుచికరంగా, నాణ్యత లేకపోతోందనేది భక్తుల ఆరోపణలు.ఈ నేపథ్యంలో వారం రోజుల క్రిందట రాష్ట్రఉన్నతవిద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉంటూ టిటిడి ఇఒగా శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన నిమిషాల వ్యవధిలోనే భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఇబ్బందులు, వెలుపల అదనపు క్యూలైన్లలో భక్తుల కష్టాలు, స్వామివారి సేవలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల తయారీపై ప్రత్యేక దృష్టి సారించారు. పవిత్రమైన తిరుమలలో భక్తుల మనోభిప్రాయాలు గౌరవిస్తూ దేవుని ప్రసాదాలను నాణ్యతగా ఉండేలా చూసేందుకు తనదైన రీతిలో వివరాలు సేకరించారు. లడ్డూప్రసాదాల నాణ్యత తగ్గడంపై, అస్సలు నాణ్యత లేకపోవడంపై ఏకంగా పోటు కార్మికులతోనే సమావేశం ఏర్పాటుచేసి, వారి నుండి సాఫీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. లడ్డూల తయారీలో నాణ్యతలేని ముడిపదార్థాలు నెయ్యి, శనగపిండి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు వినియోగిస్తుండటం వల్ల నాణ్యత లేదని పోటు కార్మికులు వెల్లడించిన వాస్తవం. దీంతో ఒకింత సానుకూలధోరణితో ఆలోచన చేసిన ఇఒ నాణ్యత ఉన్న నెయ్యి.శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు సూచించారు. ప్రస్తుతం సేంద్రీయ ఎరువులతో పండించిన ఆహారధాన్యాలను వినియోగిస్తున్నారు. ఇకపై కూడా పూర్తిగా రసాయనాలు లేని పంటల ఉత్పత్తులను కొనుగోలుచేసి రుచికరంగా, నాణ్యతతో లడ్డూలను తయారుచేయాలని నిర్ణయించారు.

**శాంపిల్‌లడ్డూలు తయారీ వారంలోపే:** అనాదికాలం నుండి తిరుమల లడ్డూప్రసాదాలను పోటు కార్మికులు ఎంతో భక్తిభావంతో, రుచిగా శుచిగా తయారుచేస్తుంటారు. గతంలో 2రూపాయలు ఉన్న లడ్డూ ధర ఆ తరువత 5రూపాయలు, 10రూపాయలు, 25రూపాయలు నుండి ఏకంగా 50రూపాయల వరకు ధరను అమాంతంగా పెంచేశారు. ధర పెరిగిందేగానీ నాణ్యత లేకపోయిందని భక్తుల ఆరోపణలు. టిటిడి తిరుమలలో దిట్టం ప్రకారం లడ్డూలను తయారుచేస్తుంది. ఇందులో ఏ ముడిసరుకు నాణ్యత లేకపోయినా ప్రసాదం భక్తులు భక్తితో స్వీకరించలేకపోతున్నారు. ఇప్పుడు లడ్డూధర 50రూపాయలు చేసినా నాణ్యత లేకపోవడంపై టిటిడి అధికారులు స్పందించారు. నెయ్యి, యాలకులు, శనగపిండి ముడిపదార్థాలు నంబర్‌వన్ నాణ్యత ఉన్నవాటినే వినియోగించేలా మార్పు మొదలైంది. నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన నమూనా లడ్డూలను(శాంపిల్స్)తయారుచేసి,నాణ్యత పరిశీలించేం దుకు కార్మికులు సమాయత్తమవు తున్నారు. తిరుమలలో ప్రతిరోజూ 4లక్షల లడ్డూల వరకు తయారవుతున్నాయి. 3.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. అయితే భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో లడ్డూల ఉత్పత్తి జరగడం లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో అదనపు లడ్డూల కోత విధిస్తుంటారు. మరీ రానున్న వారంరోజుల్లో శాంపిల్ లడ్డూలు తయారుచేసి ప్రయోగాత్మకంగా పరిశీలించిన తరువాత పూర్తిస్థాయిలో నూతన విధానంలో నాణ్యతతో కూడిన లడ్డూలు భక్తులకు అందనున్నాయనేది నిజం.



### హోమ్‌మంత్రి అనితకు తిరుమల వాసుల సత్కారం

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రహోమ్‌మంత్రిగా బాధ్యతలు చేపట్టి తోలిసారిగా వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసిన వంగలపూడి అనితకు తిరుమల వాసులు ఆత్మీయ సత్కారం చేశారు. ఆదివారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల టిడిపి నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్, రామ్మూర్తిరాయల్ తదితరులు కలసి మంత్రిని దుశ్శాలువతో, శ్రీవారి మెమెంటోతో సన్మానించారు.

# జనసేన నాయకుడు జానీ మాస్టర్ పై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు

**విజయవాడ.జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ కొరియోగ్రాఫర్,జనసేన నాయకుడు జానీ మాస్టర్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్వయంగా ప్రజావాణి బాధ్యతలను నిర్వహిస్తారు.వెంటనే స్పందిస్తారు.ప్రజావాణిలోజానీ మాస్టర్ పై డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేశాడు. జానీ మాస్టర్ అరాచకాలపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కొరియర్ ద్వారా డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేసారు,ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ అవుతుంది. నిజానికి ఈ నెల 5న కూడా తనను కొరియోగ్రాఫర్ జానీ మస్టర్ వేధిస్తున్నారని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో డ్యాన్సర్ సతీష్ ఫిర్యాదు చేశారు. తనని షూటింగ్‌లకు పిలవకుండా వేధిస్తున్నారని, షూటింగ్‌లకు సతీష్‌ను పిలవవద్దని జానీ మాస్టర్ యూనియన్ సభ్యులతో ఫోన్ చేయిస్తున్నాడని పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా ఉపాధి లేకుండా ఇబ్బంది పడుతున్నానని డ్యాన్సర్ సతీష్ పేర్కొన్నాడు. తనకు షూటింగ్ చెప్పిన మాస్టర్స్‌ను, కోఆర్డినేటర్‌లను బెదిరిస్తూ వారిపై ఫైన్‌లు వేయిస్తున్నాడని సతీష్ ఆరోపించారు. జనరల్ బాడీ మీటింగ్‌లో సమస్యలపై మాట్లాడినందుకే జానీ మాస్టర్ తనపై పగ పెంచుకున్నాడని సతీష్ పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ఫిర్యాదుతో జానీ మాస్టర్ రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.తాజా సతీష్ తాను స్టేషనుల్లో చేసిన ఫిర్యాదును పవన్‌కు పంపించారు.తెలుగు ఫిలిం అండ్ టీడీ డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అయితే సతీష్ జానీ మాస్టర్‌పై వ్యక్తిగత రాగ ద్వేషాలతో పొంతనలేని అభియోగాలతో ఫిర్యాదులు చేస్తున్నారని జనసేన వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# 'ప్రజాదర్బార్'కు రాష్ట్రవ్యాప్తంగా విన్నపాలు

### వైఎస్సార్సీ కబ్జాదారుల నుంచి కాపాడా లంటూ వేడుకోలు

### తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన వస్తోంది. ఈ కార్యక్రమం కేవలం మంగళగిరి ప్రజల కోసం నిర్వహిస్తున్నప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి లోకేష్‌కు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. తెల్లవారుజామునుంచే ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద పెద్దఎత్తున జనం బారులు తీరుతున్నారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలు నేరుగా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. రోజురోజుకూ ప్రజల నుంచి వస్తున్న స్పందన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వినతులు స్వీకరిస్తూ లోకేష్ భరోసా ఇస్తున్నారు. తమదృష్టికి వచ్చిన సమస్య లను సం బంధిత శాఖలకు పంపి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పెద్దఎత్తున వినతులు వెల్లువెత్తాయి.

అధికారాన్ని అడ్డపెట్టుకుని వైఎస్సారీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలకు పాల్పడారని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను తమ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. దీంతో పలువురు బాధితులు నారా లోకేష్‌ను కలిసి తమ కష్టాలను ఏకరవుపెట్టారు.



ఎర్రమట్టి త్రవ్వడంతో సపోర్ట్ లేకుండా ఉన్న రెడ్ శాండిల్ చెట్లు

### తిరుపతి అలిపిరి జూ పార్క్ రహదారిలో ఎర్రమట్టి దందా

### సపోర్ట్ లేకుండా రెడ్ శాండిల్ చెట్లు

**తిరుపతి క్రీడ, జూన్ 23, ప్రభాతవార్త:** తిరుపతి అలిపిరి నుండి జూపార్క్ పోయే దారిలో సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోనే ఇలాంటి సంఘటన జరుగుతున్నాయి. ఇది ఫారెస్ట్ వాళ్లు ఎన్నో సార్లు చూసిన దానిపై చర్యలు తీసుకోలేదు. రెడ్ శాండిల్ వృక్షం పెరగడానికి ఒక మంచి స్టేజికి రావడానికి సుమారు 30 నుంచి 40ఏళ్ల వరకు ఉంటుంది. కానీ ఇక్కడ 15 నుండి 20 సంవత్సరాలు ఉన్న చెట్లచుట్టూ ఉన్న మట్టిని లోడుకొని వెళ్ళిపోతున్నారు. ఈ ట్రాక్టర్లను ఫారెస్ట్ వాళ్ళు చూసిన పట్టించుకునే నాధుడు లేడు ఇది ఎక్కడో కాదు అలిపిరి జూ పార్క్ రహదారిలో ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ అరవింద్ హాస్పిటల్ మధ్యలో ఉన్న ఒక దారిది ఈ దారిలో జరుగుతున్న దందా ఇది ఇదే కాకుండా టాక్టర్‌లో వచ్చిన వృధాలను అక్కడ పోసి అక్కడ ఉన్న ఎర్రమట్టిని లోడుకొనిపోతున్నారు. దీని వల్ల అక్కడ ఉన్నటువంటి రెడ్ శాండిల్ చెట్లు పడిపోయాయి. దీని వల్ల ఫారెస్ట్ అధికారులకు తెలియజేసిన దానిపట్ల అవగాహన ఉన్న లేనట్టుగా ఉంటున్న వీళ్ళని ఏంచేయాలో అర్థం కావడం లేదు. ఒకటి రెండు ట్రాక్టర్లు పట్టుకున్న దానిపై చిన్నఫైన్ వేసి వదిలేస్తున్నారు. వీలుపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు జరగకుండా అడ్డుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు కన్నా కళ్ళు తెరిచి ఫారెస్టు అధికారులు నిజాయితీగా ఒక ప్రకృతిని వెలకట్టలేని ఒక సంపదని కాపాడుకునే అవకాశం ఉంది.

# జనసేన కేంద్ర కార్యాలయం వద్ద హెల్ప్‌డెస్క్

### డిప్యూటీ సిఎం 'జన దర్బార్'

### బాధితులతో స్వయంగా మాట్లాడి సమస్యలు ఆలకించిన పవన్: పరిష్కారానికి హామీ

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ కేంద్రకార్యాలయం వద్ద ప్రజా సమస్యలు వినేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను శనివారం ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం బాధితులను సమస్యలను డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నేరుగా ఆలకించారు. సమస్యలతో ఉన్న ప్రజలు తనను కలుసుకునేందుకు ఎపుడు వచ్చినా తాను వారిని స్వయంగా కలుస్తానని చెప్పిన మాటను నిజం చేస్తూ డిప్యూటీ సిఎం హోదాలో శనివారం జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకుని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాటాడారు. వారి సమస్యలు నేరుగా విన్నారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి వస్తూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెలుపల బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ వద్ద ఆగి అక్కడే కూర్చొని బాధితులనుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు.

# పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తింపు

### బ్రహ్మయజ్ఞంలో పాల్గొన్న టిడి జనార్ధన్ వెల్లడి



**విజయవాడ, జూన్ 23, ప్రభాతవార్త :** త్వరలో పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తించి బ్రాహ్మణులకు తగిన గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామని, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేసి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చూస్తామని ప్రభుత్వ ప్రతినిధి టిడి జనార్ధన్ అన్నారు. ఆదివారం రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్యం విరివిగా లబించి ప్రజలంతా సుభిక్షంగా వుండాలనే సంకల్పంతో ఆదివారం నిర్వహించిన బ్రహ్మయజ్ఞం నిర్వహించారు. ఈ యాగంలో పాల్గొన్న టిడి జనార్ధన్ మాట్లాడుతూ శ్రీ భువనేశ్వరి పీఠం వంటి హిందూ ధార్మిక సంస్థలకు తగిన గౌరవం కల్పిస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానంలోని వేదపండితుల కోసం నిర్వహిస్తున్న వేద అధ్యయన సంస్థను ప్రక్షాళన చేసి వేదవిద్యను ప్రోత్సహిస్తామన్నారు. గన్నవరం శ్రీభువనేశ్వరి పీఠంలో కమలానంద భారతి మహాస్వామీజి ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి సారధ్యంలో నిర్వహించిన లక్ష్మి గణపతి, చండీ, రుద్ర, సుదర్శన హోమంలో వేలాదిమంది పురోహితులు, వేదపండితులు, అర్చకులు, బ్రాహ్మణులు పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలు పరిపూర్ణంగా వుండాలనే సంకల్పంతో సౌరహోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులుగా టిడి జనార్ధన్,ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బుచ్చిరాంప్రసాద్ పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు.

# 'పిఎం సూర్య ఘర్ అమలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### సమన్వయ కమిటీ ఛైర్మన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పథకం అమలును ఈ కమిటీ తరచూ సమీక్షించి వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసేందుకు, నిర్దేశిత వ్యవధిలో లక్ష్యం చేరుకునేలా నిరంతరం సమీక్షిస్తుంది. వివిధ ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా ఉన్న వారికి రూఫ్‌టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తుంది. జిల్లా స్థాయిలో పథకం అమలు పర్యవేక్షణకు కలెక్టర్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకానికి స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీగా నెడ్‌క్యాప్ వ్యవహరించనుంది.

రాష్ట్ర స్థాయిలో సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి(సీఎస్) వ్యవహరిస్తారు. సభ్యులుగా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో పాటు గృహ, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఉన్నత పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, రవాణా శాఖ కార్యదర్శి డిస్కంట సీఎండీలు, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) వీసీఎండీ, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ ఎండీ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ఛైర్మన్ సభ్యులుగా ఉంటారు.

# ఈ ప్యాలెస్‌ల పిచ్చేమిటి?

### ధనదాహానికి అంతులేదా జగన్?:

### మంత్రి లోకేష్ వ్యాఖ్య



**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీ తాత రాజారెడ్డి జాగీరా? అని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 26 జిల్లాల్లో 42 ఎకరాలకుపైగా వెయ్యి రూపాయల నామ మాత్రపు లీజుకు 33 ఏళ్లకు కేటాయించుకున్నావు? అని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. జనంనుంచి దోచుకున్న రూ.500 కోట్లతో ప్యాలెస్‌లు కడుతున్నావ్. నీ ఒక్కడి భూదాహానికి కబ్జా అయిన రూ.600 కోట్లకుపైగా విలువైన 42 ఎకారల్లో 4,200 మంది పేదలకు సెంటు స్థలాలు ఇవ్వొచ్చని తెలిపారు. నీ విలాసాల ప్యాలెస్‌ల నిర్మాణానికి అయ్యే రూ.500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వవచ్చు అని ప్రకటన చేశారు. ఏంటి? ఈ ప్యాలెస్‌ల పిచ్చి? నీ ధనదాహానికి అంతులేదా? అని మంత్రి లోకేష్ ఆదివారం ప్రకటన చేశారు.

వార్త

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

-వివేకానంద

# కొరియా కవ్వింపు చర్యలు!

సరిహద్దులు ఆక్రమించుకోవడం, ఆపై ఇతర దేశాల భూభాగాల్లోకి చొరబడి తమ ప్రాంతాలుగా నోటిపై చేసుకోవడం అగ్రరాజ్యాలకే కాదు నియంతపాలనల్లో ఉన్న చిన్నదేశాల్లోనూపరిపాటిగా మారుతోంది. భూభాగం ఆక్రమించుకోవడం, యుద్ధం అంటూ సంభవిస్తే ఆప్రాంతంలో తమ స్థావరాల ఏర్పాటుకు అనుగుణంగా ఆప్రాంతాలను మార్చడం వంటివి యధేచ్ఛగా అగ్రరాజ్యాలే కాదు చిన్నదేశాల్లో కూడా అలవాటుగా మారిపోయింది. ఇప్పటికే చైనా తనకున్న ఈ అలవాటును తన మిత్రదేశాలకు సైతం అంటగట్టింది. ఇప్పుడు ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యా ఇదే ఆక్రమణ ధోరణిలో ఉంది. మరోపక్క తైవాన్‌ను తన పరిధిలోకి లాగేసుకునేందుకు ఎప్పటి నుంచో చూస్తోంది. ఇక భారత్ పరిధిలోని అరుణాచల్‌ప్రదేశ్, ఆనుకునే ఉన్న భూటాన్, సిక్కిం వంటి వాటిని మొత్తంగా తమవేనంటూ బుకాయించడం పరిపాటిగా మారితే ఇప్పుడు అదే అగ్రరాజ్యానికి మిత్రదేశంగా ఉన్న మరో చిన్నదేశం సరిహద్దుల్లో విభజన వాదాన్ని తెరపైకి తెచ్చింది. అదే కొన్ని దశాబ్దాలుగా నియంత కుటుంబ పాలనలో కొనసాగుతున్న ఉత్తరకొరియా తన దేశపరిరక్షణకు నిర్దేశించిందో ఏమో కానీ దక్షిణకొరియాతో కయ్యానికి కాలుదువ్వుతోంది. అమెరికాకు మిత్రదేశంగా మారిన దక్షిణకొరియా అంటే ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ కళ్లల్లో నిప్పులు కురిపిస్తుంటారు. అదేధోరణిలో రష్యాకు అత్యంత మిత్రుడిగా మారిన కిమ్ రష్యా అధ్యక్షుడి సలహాలు తీసుకుంటున్నారో ఏమోకానీ దక్షిణకొరియా సరిహద్దు సమీపంలో నిర్మాణాలు చేపట్టింది. నిస్సైనికీకరణ ప్రాంతానికి లోపలే ఉన్నట్లు చెపుతూ ఈ నిర్మాణాలు చేపట్టడం వెనుక కిమ్ అంతరంగం దక్షిణకొరియాకు అంతుబట్టడంలేదు. ఉత్తరకొరియా, దక్షిణకొరియా మధ్య నాలుగు కిలోమీటర్లమేర ఉన్న బఫర్‌జోన్‌నే నిస్సైనికీకరణ ప్రాంతం (డిఎంజడ్) అని పిలుస్తారు. రెండుదేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేయకపోవడంతో తరచూ ఒకరిపై ఒకరు కాలు దువ్వుకుంటున్న ఈ ఉభయ కొరియా దేశాలు ఈసరిహద్దు ప్రాంతంలో ఎవరి భూభాగం వైపువారు నియంత్రణ పరిరక్షణ చేసుకుంటుంటారు. హఠాత్తుగా నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే ఉత్తరకొరియా తన సైనిక సంపత్తిని నిర్మాణాలతో సరిహద్దును బలోపేతం చేసుకునేందుకే చూస్తున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఏడు కిలోమీటర్ల విస్తీర్ణం మేర ఉత్తరకొరియా నిర్మాణాలు చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున బ్యారియర్లు కూడా నిర్మించింది. యుద్ధం అంటూ జరిగితే యుద్ధ ట్యాంకులు నిలువరించేందుకు ఉత్తరకొరియా 1990లో యాంటీ ట్యాంక్ వాల్స్ నిర్మించింది. కానీ ఇప్పుడు మాత్రం రెండుమూడు మీటర్ల ఎత్తుమేర నిర్మించేగోడలు యాంటీట్యాంక్ వాల్స్‌గా కనిపించడంలేదు. ఒక ప్రాంతాన్ని విభజించేందుకు నిర్దేశించినట్లుగా ఉత్తరకొరియా అధినేత ఈ గోడల నిర్మాణానికి ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. వ్యూహాత్మక రహదారుల పటిష్టత, కందకాల తవ్వకం, అక్కడి బీడుభూములను చదునుచేయడం వంటి కార్యకలాపాలు చేపట్టిందంటే భవిష్యత్తులో దక్షిణకొరియాపై యుద్ధానికి ఉత్తరకొరియా కాలుదువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. నిస్సైనికీకరణ ప్రాంతంలోని ఇతరప్రాంతాల్లో కూడా భూమిని చదునుచేసి సిద్ధంచేస్తున్నదంటే అక్కడకు తన ఆయుధసంపత్తి, సైనిక స్థావరాలను తరలించేందుకేననడంలో సందేహంలేదు. అంతేకాదు ఈ చర్యలవల్ల దక్షిణకొరియాలో జరిగే సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు దక్షిణకొరియావైపు సరిహద్దుదాటి చొరబడేందుకు ప్రయత్నించేవారిని గుర్తించేందుకు నిఘా పోస్టులు ఏర్పాటుచేసుకోవడం కూడా సులభతరం అవుతుందని నిపుణుల అంచనాగా ఉంది. యుద్ధవిరమణ ఒప్పందం ఉల్లంఘించినట్లేనని భావిస్తోంది. 1953లో యుద్ధవిరమణతోకొరియా యుద్ధం ముగిసింది. డిఎంజడ్ ప్రాంతంలో ఎలాంటిసైనిక చర్యలుచేపట్టబోమని రెండుదేశాలు ప్రతిజ్ఞలు చేసాయి. కానీ శాంతి ఒప్పందం మాత్రం జరగలేదు. పైగా అధినేత కిమ్‌కూడా దక్షిణకొరియా మాకు ఎప్పటికీ శత్రువేనని ప్రకటించడంతో ఈ నిస్సైనికప్రాంతంలో చర్యలు యుద్ధం సంకేతాలను విడుదలచేస్తున్నాయి. అమెరికాతో సంధిఒప్పందాలను ఇప్పటికే తిప్పికొట్టిన ఉత్తరకొరియా ఇటీవల జపాన్ చేపట్టిన శాంతిచర్చల ప్రయత్నాలను కూడా వ్యతిరేకించింది. రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నది. అటు పుతిన్ ఇటు కిమ్ ఇద్దరూ ప్రాణమిత్రులుగా మెలుగుతున్నారు. ఖరీదైన విలువైన బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు కొరియాలో సైతం పుతిన్ పర్యటించడం, రష్యాకు కిమ్ ఆయుధ సరఫరాచేయడం వంటి వాటితో ఇరుదేశాల సంబంధాలు బలపడ్డాయి. బహుశా ఈ నిర్మాణాలు కూడా పుతిన్‌తో భేటీ అయిన తర్వాతనుంచే మరింత ముమ్మరమైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ చర్యలు దక్షిణకొరియాపై భవిష్యత్తులో కిమ్‌జాంగ్ మరింత కవ్వింపు చర్యలకు దిగే అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. ఐదేళ్లక్రితం ఉభయ కొరియాల అధ్యక్షులు భేటీ అయి పరస్పర అంగీకారానికి వచ్చినట్లు అందరికీ అభివాదంచేసారు. అంతలోనే కిమ్ ఆలోచనలు మారిపోయాయి. సరిహద్దుల్లో విభజనరక్షణ చర్యలకు బీజం వేస్తున్నారు. అంతేకాకుండాఅటు చైనాకు వెళ్లినా, ఇటు రష్యాలో పర్యటించినా కిమ్ ఎంతో ఉత్సాహంగా వెనుదిరిగి వస్తుంటారు. అయితే స్వదేశీ రక్షణ కోసం అలవికాని మైత్రిఒక్కోసారి చేటుచేస్తుందని గ్రహించలేనిపక్షంలో కిమ్‌కు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు ఎదురవుతాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. అప్పుడు ఈ రెండు మిత్రదేశాలు కిమ్‌కు ఏస్థాయిలో ఆపన్న హస్తం అందిస్తాయన్నది ఎప్పటికీ ప్రశ్నార్థకమే.

ఆకలి రుచి ఎరగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.



ఆస్కార్‌వైల్డ్

ఏ జీవిని చంపొద్దు. ఎందుకంటే తిరిగి ప్రాణం పోసే శక్తి మనకు లేదు కాబట్టి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



## కేంద్ర ప్రభుత్వం బాధ్యత ?

జగన్ నిర్లక్ష్యంవల్లే పోలవరం పూర్తికాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డివ్యాఖ్యానించడం సరికాదు. జగన్‌తోపాటు కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యపోకడల వల్లే పోలవరం ప్రాజెక్టు పూర్తికాలేదు. పోలవరం ప్రాజెక్టు జాతీయప్రాజెక్టు, నిర్మాణం ఖర్చుకేంద్రమే భరిస్తుంది. కేంద్రం పర్యవేక్షణలోనే నిర్మాణం పూర్తి కావడానికి పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని కూడా కేంద్రం నియమించింది. జగన్ ప్రభుత్వం దురుద్దేశ్యంతో ఏకపక్షంగా, అర్థంతరంగాగుత్తేదారుని మార్చడాన్ని కేంద్రం ఎందుకు అడ్డుకోలేదు? ఒక్క పోలవరమే కాదు, కేంద్ర ప్రాయోజిత పథకాలు ఏవీ కూడా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదు. రాష్ట్రరాజధాని నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రధాని ఏనాడు దాని పురోగతిపై విచారించింది లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం లాలూచీ రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రీ నీట్ వద్దు

నీట్ యుజి 2024 పరీక్షలో లక్షలాది మంది విద్యార్థులు శ్రద్ధతో, పట్టుదలతో, విశేషకృషితో, అంకితభావంతో చదవడం వల్ల విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. అయితే పరీక్ష నిర్వహణలో కొన్నిచోట్ల అవకతవకలు, లికేజీలు చోటుచేసుకున్నట్లు బీహార్ పోలీసులు గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా నీట్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు గ్రేస్ మార్కులుపొందిన 1,563మంది విద్యార్థులకు తిరిగి పరీక్షను నిర్వహించాల్సిందిగా ఆదేశించింది. జూన్ 23, 2024న మళ్లీ తిరిగి పరీక్ష నిర్వహించడానికి ఎన్టీయే సన్నాహాలు చేస్తున్నది. అంతేగాక వైద్యకళాశాల అడ్మిషన్లకౌన్సిలింగ్ ప్రక్రియపై సుప్రీంకోర్టు ఎటువంటి స్టేవిధించడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు రీ నీట్ పరీక్ష వద్దని కోరుతున్నారు.

-వాసిలి సురేష్, కర్నూలుజిల్లా

## వన్యప్రాణులకు నీటి వసతి కల్పించాలి

ఇతర రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో అడవులలో ఉండే నదులు, సరస్సులు, కుంటలు, జలపాతాలు ఎండిపోతున్నాయి. దీంతో జీవరాసులు మృత్యువాత పడే అవకాశంఉంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఫారెస్ట్ లో నీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-ఎం. సురేష్, నాగర్ కర్నూల్

## తీవ్ర రూపం దాలుస్తున్న కల్తీ

రోజురోజుకూ దేశంలో కల్తీఆహార సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు, జీర్ణకోశసమస్యలు, కేన్సర్‌వంటి అనారోగ్యసమస్యలకు ప్రజలు గురవుతున్నారు. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కందిపప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్నిపదార్థాలూ యధేచ్ఛగాకల్తీకి గురవుతున్నాయి. కల్తీ ఆహారంపై నియంత్రణకు వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు ఉన్నప్పటికీ ఉన్నా కూడా అమలులో నిర్లక్ష్యానికి గురవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇవిఎంలపై గొడవలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. మెజారిటీ వచ్చిన పార్టీలు కొలువుతీరాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. గతంలో 151 స్థానాలు పొందిన వైఎస్సార్ పార్టీ అవమానకర రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకుంది. గతంలో తెలుగుదేశం పార్టీకి 23 స్థానాలు వస్తే హేళన చేశారు. అప్పుడు ఇవిఎంలు బాగా పని చేశాయి. ఇప్పుడేమో హ్యాక్ అంటున్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయడం ఎవరి తరంకాదు. ఇవిఎం హ్యాక్ అసాధ్యం అని ఐఐటి డైరెక్టర్ రజత్ స్పష్టం చేశారు. ఒకవేళ హ్యాక్ చేయడం జరిగితే వైఎస్సార్‌లో ఘనపాటీలు ఉన్నారు వాళ్లు చేయవచ్చు కదా. ఓటమిని హుందాగా ఒప్పుకుంటే బాగుంటుంది.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## భిన్న సంస్కృతుల దేశం

ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఉన్న ప్రత్యేకత ఏ దేశానికి లేదు. భిన్నసంస్కృతుల సమ్మేళనమే మనదేశం. మనదేశంలో ఎన్నో కులాలు, మతాలున్నాయి. అనేకభాషలు విభిన్న సంస్కృతులు మనదేశంలో కనిపిస్తాయి. హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు సిక్కులు, క్రైస్తవులు ఇలా అనేక మతాలు ఉన్నాయి. అలాగే హిందూమతంలో అనేక కులాలు ఉన్నాయి. 29 రాష్ట్రాలు ఉన్న మన దేశంలో హిందీ రాష్ట్రాలు కాకుండా ప్రాంతీయ భాషలతో మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలను మించి సకల సౌకర్యాలు కల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగించేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి. అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

**కైలాసాని శివప్రసాద్**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. ఈ బడిబాట కార్యక్రమంజూన్ ఆరవ తేదీ నుంచి జూన్ పంతొ మ్మిదవ తేదీవరకు జరిగింది. వయస్సు వచ్చినా పాఠశాలకు పోకుండా ఇంటివద్దే ఉన్న బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపడం, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెం చాలనే బృహత్తర సంకల్పంతో బడిబాట కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తం గా ఇరవైఆరువేలకుపైగా ప్రభుత్వపాఠశాలలు ఉన్నాయి. వీటిలో పద్దెనిమిది వేలకుపైగా పాఠశాలలో గత ప్రభుత్వం తోపాటు ప్రస్తుత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి తాగునీటి వసతి, అధునాతన బాత్‌రూమ్‌లు, బెంచీలు, కిటికీలు, డిజిటల్ స్మార్ట్‌బోర్డులు, భవనాల మర మ్మత్తులు, పటిష్టమైన ప్రహరీగోడలు లాంటి అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. మిగిలిన పాఠశాలలో కూడా అవసరమైన మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పా టు చేసేందుకు ప్రస్తుతం ప్రభుత్వం అడుగులు వేస్తూంది. ఈ పాఠశాలలో ఇప్పటికే వేలాది మంది తర్ఫీదు పొందిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులున్నారు. వీరితో పాటు మరో పదకొండువేలకుపైగా వివిధ రకాల ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అదేవిధంగా మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, సువిశాలమైన క్రీడా మైదానాలు, కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే డిజిటల్ బోధనా సౌకర్యాలు, ఆరోగ్యపరీక్షా కేంద్రాలు వంటి సకల సౌకర్యాలు నెలకొల్పబడి ఉండడం ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత. ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం బట్టలు రెండు జతలు, షూస్, సాక్స్‌లు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది. రక్తహీనత రాకుండా ఆరోగ్యకరంగా ఉండేందుకు విద్యార్థులకు ఉదయాన్నే రాగిజావ, మధ్యాహ్నం పోషకాహార భోజనం ప్రభుత్వపాఠశాలలో ప్రతిదినం ఇవ్వబడుతుంది. గతంలో ప్రభుత్వ పాఠశాల్లో కేవలం తెలుగు మీడియంలో మాత్రమే బోధన సాగించేవారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియంతోపాటూ ఇంగ్లీషు మీడియంలో బోధన సాగిస్తున్నారు. దీనితో తమ పిల్లలను తమకు నచ్చిన మీడియంలో చదివించుకునే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించబడింది. కార్పొరేట్ పాఠశాలలను మించిన ఇటువంటి విద్యార్థికిఅవసరమైన పరిపూర్ణ వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవలసిన బాధ్యత రాష్ట్రంలోని ప్రతివిద్యార్థి తల్లిదండ్రులపై ఉందనేది నిర్వివాదాంశం. కార్పొరేట్ పాఠశాలలో ఫీజ్ ఒకొక్క విద్యార్థికి నలభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకుపైగా ఉంటుంది. పేరొందిన ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు ఒక్కొక్క విద్యార్థి లక్షలాది రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలలో ఒకటి నుంచి పదవతరగతి వరకు విద్యను బోధించే ఉపాధ్యాయులలో కేవలం ఇంటర్మీడియేట్ పాస్ అయి డిగ్రీ విద్యార్హత కలిగినవారే అధికంగా ఉంటారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియమింపబడాలంటే డిగ్రీతోపాటు టీచర్ ట్రైనింగ్, బిఈడి విద్యార్హతలు కచ్చితంగా కలిగిఉండాలి. దీని ప్రకారం కార్పొరేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యాబోధనా పద్ధతుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సులభంగా అర్థంచేసుకోవచ్చు. కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులు వెలుతురు లేని ఇరుకు గదులలో చదువే ధ్యేయంగా గంటలు గంటలు కదలకుండా కూర్చొని ఉండవలసిన పరిస్థితి ఉంటుంది. వీరికి మానసిక ఉల్లాసానికి, శారీరక శ్రమకు అవసరమైన ఆట, పాటలు ఉండవు. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో నెలకొల్పబడిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందు వలన వారిలో మానసిక, శారీరక ఆరోగ్యం చాలా దృఢంగా ఉంటుంది. తొంభైవ దశకం ముందు కుల, మత, పేద, ధనిక, బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ తమ ప్రాథమిక విద్యాభ్యాసం తమ స్వగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశారు. అప్పట్లో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఎన్నికైన వారంతా తమ ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేసిన వారే. వీరితోపాటూ అనేక మంది తమ ప్రాథమికవిద్య ప్రభుత్వపాఠశాలల్లో పూర్తిచేసిన వారు వివిధ రంగాలలో దేశీయంగా, విదేశాలలో ఎంతోపేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ప్రాథమిక విద్య అనేది ఫౌండేషన్ లాంటిది. ఫౌండేషన్ పటిష్టంగా ఉన్నప్పుడే ఏ నిర్మాణమైనా దీర్ఘకాలం మన్నిక సాగిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యావ్యవస్థ మారుమూల గ్రామాలకు సైతం విస్తరించింది. కార్పొరేట్ పాఠశాలలో లభించేదే నిజమైన విద్య. అక్కడ చదివిస్తేనే తమపిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది అనే భ్రమల్లోకి అన్నివర్గాల ప్రజలువచ్చారు. పర్యవసానంగా అనేకమంది తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించేందుకు అప్పులు చేసుకుంటూ తమ స్వగ్రామాలను వదలి నగరాల బాటపట్టి అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. కడుపేదవారు మాత్రమే కొద్దిరోజుల క్రితం వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే పరిస్థితి ఉండేది. గత కొద్ది రోజులుగా కాలానికి తగ్గట్టుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు జరిగాయి. దీనితో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కొద్దిగా పెరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు ఖర్చు చేస్తున్న మొత్తానికి తగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని ఇంతకాలం ప్రభుత్వాలపై ప్రజలుఅనేక విమర్శలుచేస్తూ వచ్చారు. ప్రస్తుతం ప్రజల ఆశలకు, అవసరాలకు తగ్గట్టుగా పటిష్టమైన విద్యావ్యవస్థను వేలాదికోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలకులు రాష్ట్రంలో ఏర్పాటుచేశారు. అందువలన తమ పిల్లలని ప్రభుత్వ బడులలో కచ్చితంగా చదివించి ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలోనిప్రతి తల్లీదండ్రిపై ఉంది. అదే విధంగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్నవిద్యార్థులను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించేటట్లు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలనుమించి సకల సౌకర్యాలుకల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగిం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి. అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.



# రైతుల హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలి

**తిప్పినేని రామదాసప్పనాయుడు**

ఆత్మాభిమానానికి ప్రతీకలైన రైతులు అప్పుల బాధతో ప్రతిరోజూ సగటున ఆంధ్రప్రదేశ్‌లో ఓ పదిమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లుగా కొన్ని ప్రైవేట్ అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. నేటికీ దేశవ్యాప్తంగా 49శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు 80శాతం ఉండేవారు. ఆంధ్రప్రదేశ్‌లో సగానికిపైగా అంటే 56శాతం ఇంకా వ్యవసాయాన్నే ప్రధాన వృత్తిగా భావించి జీవిస్తున్నారు. కోస్తాంధ్రలో ఎక్కువగా పంటలు పండిస్తున్నారు. వరిని ప్రధాన ఆహార పంట కింద పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒకప్పుడు ధాన్యం భాండాగారం అని పిలిచేవారు. ఇతర పంటలు తరువాత స్థాయి పంటలుగా పండుతున్నాయి. చెరకు ప్రధాన వాణిజ్య పంటగా రాణిస్తున్నది. జీడిపప్పు, యాలుకలు, తమలపాకులు, ద్రాక్ష పంటలు కూడా కొన్నిప్రాంతాలలో ఓ రకంగా పండుతున్నాయి. కాఫీతోటలు అరకు, పాడేరు కనుమలలో చల్లని వాతావరణంలో విస్తారంగా ఉన్నాయి. కాఫీ ప్రధాన ఎగుమతులలో దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. అరటి, బొప్పాయి, జొపనస, కొబ్బరి వంటి పండ్లతోటలు కొన్ని ఒరకంగా ఉన్నాయి. వాయువ్య ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలలో నల్లరేగడి నేలలో పత్తి నూనె గింజలు, వేరుశనగ పండిస్తున్నారు. మల్బరీ తోటలను కొన్ని ప్రాంతాలలో విరివిగా పెంచుతున్నారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్నిరకాల పంటల రైతులు మిగతా ప్రాంతాల రైతులలాగా సరైన గిట్టుబాటుధర, మార్కెటింగ్ సౌకర్యం లేక అవస్థపడుతున్నారు. పంటల పెట్టుబడికి తగిన విధంగా రుణాలు లభించక కూడా అవస్థపడుతున్నారు. పంటల ఉత్పత్తులను అమ్ముకోవడానికి కిందిస్థాయి మండీల నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ల వరకు మిల్లర్ల వద్ద యధాతథంగా దళారీలు తిష్ట వేసి నల్లకుబేరులకు ధనకామందులకు దోచిపెడుతున్నారు. ఈనేపథ్యంలో రైతు సంఘాలు, రైతు సహకార సంఘాలు, రైతుఉత్పత్తి సంఘాలు బలోపేతం కావడమేశరణ్యం. ఇలాగే రైతులకు కల్తీవిత్తనాలు, కల్తీ ఎరువులు సరఫరా చేసేవారిమీద చర్యల కోసం, మోసగిస్తున్న దళారీల ఆగడాలను అరికట్టడం కోసం చంద్రబాబు ప్రభుత్వం రైతుల కోసమే ప్రత్యేకంగా మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్‌ల తరహాలో 'రైతుల హక్కుల కమిషన్' ఏర్పాటు చేయాలి. ఎసిబి తరహాలో రైతులనుమోసం చేస్తున్న వారిని అరెస్ట్ చేయడానికి కేసులు రిజిస్టర్‌చేయడానికి ప్రత్యేక పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి. రైతులు కూడా అన్నింటికీ ప్రభుత్వంమీద ఆధార పడకుండా నల్లవ్యాపారుల నడ్డివిరచడానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న చట్టాలమీద అవగాహన పెంచుకొని స్వయం శక్తితో ఎదగడానికి ఆలోచించాలి. ఒకనాటి వస్తుమార్పిడి పద్ధతిని మళ్లీ అమలుచేయడానికి ఆలోచించాలి. సామూహిక సేద్యం గురించి, సహకార సేద్యం గురించి ఆలోచించాలి. ఇప్పుడు తరుచూ వినబడుతున్న రైతు సంఘాలు, రైతు సహకారా సంఘాలు రైతుఉత్పత్తి సంఘాలు గ్రామాలస్థాయిలో, మండలాల స్థాయిలో పటిష్టంగా ఏర్పాటుచేసుకొని తమ ఉత్పత్తులను తామే అమ్ముకునే విధంగా చైతన్యవంతులు కావాలి. ప్రభుత్వం రైతులకు ఎంతచేసినా తక్కువే అనేవిధంగా కొత్త కొత్త రాయితీలను, ప్యాకేజీలను రైతులకోసం తీసుకురావాలి. రైతుల హక్కుకమిషన్ ఏర్పాటయితే రైతులకు చట్టపరమైన భద్రత, రాజ్యాంగ హక్కులు లభిస్తాయి. ఉత్తరభారతంలో రైతులకు ఉన్నచైతన్యం, ఐకమత్యం ఇతర రైతులకులేదు.

# భవిష్యత్ భారతానికి బలమైన నేత ఎవరు!

**డాక్టర్ తిరునహరి శేషు**

భారతదేశంలోనే ఒక బలమైన కుటుంబం, దేశానికి ముగ్గురు ప్రధానులను అందించిన కుటుంబం, దేశ రాజకీయాలను దశాబ్దాలుగా ప్రభావితం చేస్తున్న కుటుంబం నుండి నాలుగోతరం నేతగా ఐదు పదుల వయసుపైబడిన రాహుల్‌గాంధీ భారతదేశ రాజకీయాలలో భవిష్యత్తులో ఒక బలమైన నేతగా ఎదగబోతున్నాడని 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. తన కుటుంబం నుండే నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, దేశం కోసం బలైనా వారి బాటలోనే రాజకీయ ప్రయాణాన్ని రాహుల్ గాంధీ కూడా ప్రారంభించారు. హార్వర్డ్, కేంబ్రిడ్జ్ లాంటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన రాహుల్ గాంధీ వారసత్వ రాజకీయాలలో ఎదిగి వచ్చిన రాజకీయ నాయకులకు భిన్నంగా కనిపిస్తారనటంలో సందేహం లేదు. రెండు దశాబ్దాల తన రాజకీయ చరిత్రలో ఎన్నో అత్యున్నత పదవులు పొందడానికి అవకాశాలు ఉన్నా వచ్చినా ఇప్పటివరకు ఏ అధికారిక పదవి చేపట్టకుండా తనని నాన్ సీరియస్ పొలిటీషియన్‌గా చిత్రీకరించి పప్పు అనే హేళనచేస్తున్నా నిత్య విద్యార్థిగా తనని తానుమలుచుకుంటూ నేడుదేశంలో లోక్‌సభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడటానికి కారణం అవుతున్న రాహుల్‌గాంధీ దేశ రాజకీయాలలో ఒకబలమైన నేతగా ఎదగడానికి వడివడిగా అడుగులు పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. దేశరాజకీయాలపై బలమైన ముద్రవేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ తన రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఎత్తుపల్లాలు చవిచూశాడు. 2004లో అమేథి లోక్‌సభ స్థానం నుండి గెలుపుతో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన రాహుల్‌గాంధీ 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథి లోక్‌సభ స్థానంలో ఓడినా వయనాడ్ గెలిచి ఇప్పటివరకు ఐదుపర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా గెలుపొందారు. 2007లో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా 2015లో జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పనిచేసిన రాహుల్ గాంధీ 2017 నుండి19వరకు జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరించారు. తాను అధ్యక్షుడిగా ఉన్నకాలంలోనే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కానీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తాను ఎదుర్కొన్న 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాప్తంగా 52లోక్‌సభ స్థానాలు మాత్రమే సాధించి ప్రతిపక్ష హోదాని కూడా పొందలేక దారుణమైన ఓటమిని చవిచూసిన దరిమెల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకున్న రాహుల్‌గాంధీ తన సారధ్యంలోని వైఫల్యాలని అధిగమించడానికి నాటి నుండి నేటి వరకు పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్‌పార్టీ పునర్జీవం కోసం రాహుల్‌గాంధీ అడుగులు ముందుకు పడుతూనే ఉన్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ జీవితాన్ని జోడోయాత్ర మలుపు తిప్పిందనే చెప్పాలి. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన మొదటి విడత జోడోయాత్ర గుజరాత్ నుండి అరుణాచల్‌ప్రదేశ్ వరకు సాగిన రెండో విడత జోడోన్యాయయాత్ర దేశ సమస్యలను అర్థం చేసుకోవడానికి, ప్రజలు ముఖ్యంగా కిందివర్గాల ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకోవడానికి రాహుల్‌గాంధీకి ఉపయోగపడిందనే చెప్పాలి. కట్టుదిట్టమైన రక్షణ వలయంలో పెరిగిన రాహుల్‌గాంధీ మొదటిసారి జోడోయాత్రలతో తనకున్న రక్షణవలయాన్ని ఛేదించి ప్రజలతో మమేకమై చేసిన జోడోయాత్ర రాహుల్‌ని ఒక కొత్తనాయకుడిగా ఆవిష్కరించిందనటంలో సందేహం లేదు. జోడోయాత్ర తరువాత ఒక కొత్త రాహుల్‌ని చూడబోతున్నారని జైరాం రమేష్ చెప్పిన మాటలు వాస్తవ రూపందాల్చుతున్నట్లుగా కనిపిస్తుంది. జోడోయాత్ర సందర్భంగా దేశ ప్రజలు విద్వేషాలు విడనాడి ఐక్యమత్యంతో జీవించాలని రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశం రాహుల్ గాంధీలో ఒకపరిణతి చెందుతున్న నాయకుడి లక్షణాలు ప్రజలకు కనిపించాయి. జోడోయాత్ర తరువాత రాహుల్‌గాంధీ వ్యవహారశైలిలో స్పష్టమైన మార్పు కనిపించడమే కాదు జోడోయాత్ర తర్వాత దేశంలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన విజయాలు సాధించింది. అలాగే 18వ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ, ఇండియా కూటమి కూడా లోక్‌సభలో పెద్దఎత్తున తన బలాన్ని పెంచుకోవడానికి రాహుల్ జోడోయాత్ర దోహదపడిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు మోడీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడిన నేపథ్యంలో ఇండియా కూటమి నుండి జెడ్(యు) ఆర్‌ఎల్‌డి ఇలాంటి పార్టీలు బయటకు వెళ్లడం ఇండియా కూటమిలో ఉన్న కొన్నిపార్టీల మధ్య సమన్వయం సాధించలేకపోయినా అధైర్యపడకుండా అన్నితానై కాంగ్రెస్ పార్టీతరపున ఇండియా కూటమిలోని మిత్రపక్షాల తరపున దేశవ్యాప్తంగా ప్రచారం చేసి ఇండియా కూటమికి 232 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించడానికి రాహుల్‌గాంధీ కృషి మరువలేనిది. ఒకవైపు మోడీ ఎన్నికల ప్రచారసభలలో ప్రధాని స్థాయిలో మాట్లాడటంలేదనే విమర్శలు వచ్చిన సందర్భంలో మరొకవైపు రాహుల్‌గాంధీ ఎక్కడా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించిన న్యాయపత్రని ప్రజలలోకి తీసుకుపోవడంలోనూ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకి ఏం చేయబోతుందో చెప్పటంలోనూ, బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు. రిజర్వేషన్లను రద్దు చేయబోతున్నారనే విషయాన్నిప్రజలలోకి తీసుకపోవడంలో రాహుల్ గాంధీ సఫలీకృతం అయ్యారు. కాబట్టి ఇండియా కూటమి మెరుగైన ఫలితాలు రాబట్టగలిగింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అసమానతలు, రైతు సమస్యలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో రాహుల్‌గాంధీ విజయవంతమైనారు. మరీ ముఖ్యంగా రాహుల్‌గాంధీ తన ప్రచారంలో మోడీని వ్యక్తిగతంగా విమర్శించకుండా మోడీ ప్రభుత్వవైఫల్యాలను ఎండగట్టడమే రాహుల్ పరిణతిచెందిన నాయకత్వానికి అద్దం పడుతుంది. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్నిరద్దు చేసిన క్వార్టర్‌ని ఖాళీచేయించిన సందర్భంలో రాహుల్‌గాంధీ నిబ్బరంగా వ్యవహరించిన తీరు, ధైర్యంగా స్పందించిన తీరు రాహుల్‌పై ప్రజలలో సానుభూతిని మాత్రమేకాదు రాహుల్ గాంధీ ఇమేజ్‌ని కూడా పెంచిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మోడీ గ్రాఫ్ తగ్గుతుంటే (గత లోక్‌సభ ఎన్నికలలో వారణాసి నుండి పోటీ చేసిన మోడీ నాలుగులక్షల70వేలపై చిలుకుఓట్లతేడాతో విజయం సాధిస్తే ఈసారి అదే వారణాసి నుండి మోడీ కేవలం 1,50,000 పై చిలుకు ఓట్ల మెజార్టీతో మాత్రమే విజయం సాధించారు) రాహుల్ గాంధీ గ్రాఫ్ మాత్రం పెరుగుతుందనే చెప్పాలి. ఒక దశాబ్దకాలంగా దేశంలో మోడీ ఒక బలమైన నేతగా ఎదిగారనే చెప్పాలి. గత కొంతకాలంగా మోడీ తరువాత ఎవరు అనే ప్రశ్నలు తలెత్తినప్పుడు రాహుల్‌గాంధీ మోడీకి ప్రత్యామ్నాయంగా కనిపించలేకపోయాడు. కానీ లోక్‌సభ ఎన్నికల తరువాత దేశంలో మోడీ తరువాత రాహుల్‌గాంధీనే ప్రధానిగా ఎక్కువ శాతం ప్రజలు కోరుకుంటున్నారు అనేది వాస్తవం. లోక్‌సభ ఎన్నికల తరువాత భవిష్యత్తులో మోడీకి దీటుగా రాహుల్‌గాంధీ ఎదగబోతున్నారని ప్రజల నుండి వినిపిస్తున్న మాట. ఇండియా కూటమిలోని అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, మమతా బెనర్జీ, స్టాలిన్, హేమంత్‌సోరేన్, ఆదిత్యథాక్రే, అభిషేక్ బెనర్జీ లాంటి వారితో రాహుల్ గాంధీకి సత్సంబంధాలు ఉండటం లోక్‌సభలో ఒక బలమైన ప్రతిపక్షానికి నాయకత్వం వహించే అవకాశం రాహుల్ గాంధీకి రాబోతుండటం కచ్చితంగా రాహుల్ బలమైన నేతగా ఎదగటానికి దారులుపడుతున్నట్లుగానే కనిపిస్తుంది. కానీ మహారాష్ట్ర, బీహార్ శాసనసభకి 2025లో జరిగే శాసనసభ ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపిస్తే రాహుల్ ఇమేజ్ మరింత పెరగడమే కాదు మోడీ ప్రభుత్వ సుస్థిరత ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు లేకపోలేదు. 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిని రాహుల్ గెలిపించలేకపోయినా మెరుగైన ఫలితాలు సాధించడంలో కీలక భూమిక పోషించి మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్‌గా నిలిచి భవిష్యత్తు విజయానికి బాటలు వేశారనే చెప్పాలి. బలహీనంగా ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఇండియా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించే విధంగా చూడటం, మోడీ ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజలలోకి తీసుకెళ్లడం రాహుల్‌గాంధీ ముందున్న అతిపెద్ద సవాళ్లు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

5 | 24 జూన్ 2024 | సోమవారం

# గౌరీపట్నంలో మొక్కులు తీర్చుకున్న టిడిపి దళిత నేతలు



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 23 (ప్రభాతవార్త):** జగ్గంపేట ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ అఖండ విజయం సాధించడంతో కిర్లంపూడి గ్రామ సర్పంచ్ జగ్గంపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల శ్రీలత రాంబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి గ్రామం నుండి ఎంపీటీసీ సభ్యులు సాదే కుమారి ఏసుబాబు, కట్టు నారిబాబు, బంగారాజు, తదితరులు ఆధ్వర్యంలో గౌరీపట్నం చేరుకుని మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణంలో జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహానికి అంజలి ఘటించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందితే గౌరీపట్నం వచ్చి మొక్కులు తీర్చుకుంటామని ఈరోజు ఆ కార్యక్రమం పూర్తి చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చుక్కా సుబ్బారావు, మూరా రాఘవ, సాదే దేవుడు రాజు తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్.ఐ అశోక్



**కొత్తపేట రూరల్ జూన్ 23, ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికలు- 2024 ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతవాతావరణంలో సజావుగా నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులను ఆదివారం జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ అభినందించారు.అందులో భాగంగానే కొత్తపేట ఎస్.ఐ ఎమ్.అశోక్ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లా పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది తమ విధులను జవాబుదారితనంతో, బాధ్యతగా,చిత్తశుద్ధితో చేపట్టి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న కొత్తపేట డిఎస్పీ కె వి రమణ



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న అల్లవరం ఎస్సై జి హరీష్ కుమార్



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఆలమూరు ఎస్సై శ్రీనివాస్ నాయక్



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న రావులపాలెం టౌన్ సీఐ జేమ్స్ రత్న ప్రసాద్

# జనసందోహం ఘన స్వాగతం

## బత్తుల కోసం బారులు తీరిన అభిమానులు.

## ఇది ప్రజా ప్రభుత్వం సుపరిపాలన మా లక్ష్యం - బత్తుల





**సీతానగరం జూన్ 23 ప్రభాతవార్త.** తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి వస్తున్న బత్తుల బలరామ కృష్ణకు నియోజక వర్గ వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు తమ అభిమాన నాయకుడికి ఘన స్వాగతం పలికారు. కొంతమూరు నుంచీ సొంత ఊరు గాదరాడ గ్రామం వరకూ సుమారు ఇరవై కిలోమీటర్లు దారి పొడవునా పూల మాలలతో, గజమాలతో, బాణ సంచాలతో నాయకులు అభిమానులు అఖండ స్వాగతం పలికారు. నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో 34049ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో ప్రజానీకం బ్రహ్మరధం పట్టారు. బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి తనకు ఇంత పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించిన సందర్భంగా జీవితాంతం కృతజ్ఞతతో ఉంటానని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్య పరిష్కరించి సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలంతా ఒకే వేదికపైకి వచ్చి ఏక పక్షంగా ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం కూటమి పార్టీల నాయకులకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

# సర్పంచ్‌లు చెప్పిందే నిజమైంది..

## మా నిధులు మాకు ఇప్పించండి..

## ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచిల సమాఖ్య అధ్యక్షురాలు శాంతకుమారి..



**అంబాజీపేట,జూన్ 23, ప్రభాతవార్త..** గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించిన గత వైసిపి ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకుందని, గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని గ్రామ సర్పంచులు చెప్పిన మాటే నిజమైందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టడంతో గ్రామపంచాయతీలకు పూర్వ వైభవం వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో పంచాయితీల నిధులను దారి మళ్లించిన అధికారులపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించి, మా గ్రామపంచాయతీలకు రావలసిన రూ. 8,629కోట్లను తిరిగి మాకు ఇప్పించాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే సంబంధిత అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో నిధులు దారి మళ్లించబడినట్టు ,దుర్వినియోగమైనట్టు అధికారులు ధ్రువీకరించారన్నారు.దీనిని బట్టి గత మూడేళ్లుగా మేము చేస్తున్న ఆరోపణలు, పోరాటాలు మేము చెప్పింది నూటికి నూరుశాతం వాస్తవాలని నిరూపితమైందన్నారు. రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘాల ద్వారాను, ఉపాధి హామీ పథకం ద్వారాను మా గ్రామ పంచాయతీలకు వేలకోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తే, ఆ నిధులను గత ప్రభుత్వం దొంగిలించి , దారి మళ్లించిందని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలో నిరంతరాయంగా గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు వివిధ రూపాల్లో భారీ ఎత్తున ఉద్యమాలు,ఆందోళనలు చేసామన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్నిసార్లు ఒత్తిడి తీసుకువచ్చినా చెవిటివాడు ముందు శంఖం ఊదినట్టు గత రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. 14,15 వ ఆర్థిక సంఘాలు, ఉపాధి హామీ పథకం ద్వారా మా గ్రామ పంచాయతీలకు వచ్చిన వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్ళించడానికి కారకులైన పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించాలని, మరో సారి ఈ తప్పు ఎవరూ చెయ్యకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర సర్పంచ్ ల సంఘాల తరపున పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ కు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పంచాయితి రాజ్ శాఖామంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సర్పంచుల సంఘాలు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు అధ్యక్షురాలు శాంతకుమారి, ప్రధాన కార్యదర్శి రంబాల రమేష్ లు తెలిపారు.

# తండ్రికి తగ్గ తనయురాలిగా దివ్య పేరు తెచ్చుకోవాలి

## తుని విజయోత్సవ సభలో జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 23 (ప్రభాతవార్త):** తునిలో ఘనవిజయం సాధించిన యనమల దివ్య విజయోత్సవం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని శాసనసభ్యులు తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తునిలో అత్యధిక మెజార్టీతో గెలిచిన యనమల దివ్య తండ్రికి తగ్గ తనయురాలిగా పేరు తెచ్చుకుని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఒక విజనరీ నాయకుడు చంద్రబాబు, ఒక పోరాట యోధులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పరచుకుందామని ప్రభుత్వం ప్రజా మన్ననలు పొందుతూ హామీలు నెరవేర్చాలంటే ప్రతి సంవత్సరం లక్ష కోట్లు పైనే కావాలని ఆ సొమ్మును సమకూర్చగల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. యనమల రామకృష్ణుడు చంద్రబాబుకు తగిన సూచనలు ఇస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన టిడిపి జనసేన, బిజెపి శాసనసభ్యులు నాయకులు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాకర్స్ అంతర్జాతీయ 158వ కౌన్సిల్ సమావేశం



**అమలాపురం,జూన్23,ప్రభాతవార్త** వాకర్స్ అంతర్జాతీయ158 వ కౌన్సిల్ సమావేశం ఆదివారం అమలాపురంలో అంతర్జాతీయ అధ్యక్షులు వాకర్స్ వి.మురళీ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు వాకర్స్ బోనం సత్యవరప్రసాద్ ప్రారంభోపన్యాసంతో మహిళా అధ్యక్షురాలు వాకర్స్ బి. హెచ్. పద్మావతి ప్రార్ధనతో సభను ప్రారంబించారు. తమిళనాడు, తెలంగాణా,ఒరిస్సా,ఆంధ్ర రాష్ట్రాల ప్రతినిధులు సభలో పాల్గొనగా,ఆయా రాష్ట్రాల నడక ఉద్యమంపై ఏరియా,ప్రాంతీయ, జిల్లా అధ్యక్షుల ద్వారా సమీక్ష చేసి తగు సూచనలు చేసి భవిష్యత్ ప్రణాళికలపై దృష్టిసారించవలసిన ఆవశ్యకతను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సలహాదారు వాకర్స్ రామానందం, ఎం.ప్రభావతి,డాక్టర్ పిఎస్.శర్మ, పచ్చి గోళ్ళ శ్రీనివాస్,సత్య నారాయణ రెడ్డి,రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్,గోకరకొండ నాగేంద్ర, నాయుడు,పి.రాజా, వైఎస్ ఎన్ మూర్తి,నూకల సత్యనారాయణ మూర్తి, పుత్సా కృష్ణ కామేశ్వర్, చిక్కాల సతీష్, జంపన సుమన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

## సంస్కరణలతో పెరుగుతున్న ఆదాయాలు

## 30వేల మంది దర్శనం



**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే.అధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త ప్రభుత్వం నాయకుడు పలు సంస్కరణలను చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా దళారుల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని సూచించారు. దాంతో ఆలయ ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వచ్చిన భక్తులు సుదర్శనం,సత్వర దర్శనం చేసుకుంటున్నారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ నాగేశ్వరరావు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రూ.40లక్షలతో ప్రత్యేక షెడ్డును నిర్మించి సామాన్యభక్తులు రాత్రి వేళల్లో కునుకు తీయటానికి అవకాశం కల్పించారు. శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**రాహుకేతుదోష నివారణ పూజలు: అభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు అత్యధిక శాతం మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవటానికి చొరవ చూపుతున్నారు. ఆదివారం దేవస్థానం అందించిన సమాచారం మేరకుఆదివారం 5వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కగా స్వామి అమ్మ వార్లకు 87 అభిషేకాలు జరగగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకాలు 24 జరిగినట్లు సమాచారం, కాగా ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తులు సంఖ్య ఏడు వేలు దాటిందని ప్రకటించారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహానాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.

# కేంద్ర నిధులను దారిమళ్లించిన గత ప్రభుత్వం

## గుంటూరులో అర్థాంతరంగా నిలిచిపోయిన మంచినీరు, అండర్ డ్రైనేజీ మిగులు పనులను త్వరలో పూర్తిచేస్తాం

## సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి 'పెమ్మసాని'



ఆదివారం గుంటూరు కలెక్టరేట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని తదితరులు

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు సిటీలో అర్థాంతరంగా నిలిచిపోయిన మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగులు పనులను అధికారులు సమన్వయంతో త్వరలోనే పూర్తిచేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతిపై కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని.. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి జీఎంసి ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులు, టిడ్కో అధికారులతోసమీక్ష జరిపారు. అనంతరం కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానమైన సమస్యలు ఉన్నాయని, అందులో ముఖ్యంగా మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ప్రధానమైనవని తెలిపారు. వీటన్నింటికీ కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రపంచ బ్యాంకు నిధులు అందజేయటం జరిగిందని, కానీ, గత ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందని తెలిపారు. నిధుల మళ్లింపు వలన, నిధులు లేకపోవటం వల్ల కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం లేక చాలా టెండర్లు వివిధ దశల్లో ఆగిపోయి ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిపైఅధికారులతో సమీక్ష నిర్వహించి, ఏఏ దశల్లో పనులు ఆగిపోయాయి? వాటిని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలి? అనే విషయాలు చర్చించటం జరిగిందని తెలిపారు. రాజకీయంగా అందరం ఒకమాటపై ఉన్నామని, ఏమైనా సమస్యలు ఉన్నా అందరూ సమన్వయం చేసుకుందామని , అధికారులతో ప్రతి నెలా సమీక్ష సమావేశం పెట్టుకుని సమస్యలను పరిష్కరించుకునేలా ముందుకు వెళదామన్నారు. ఇపుడు ప్రభుత్వం వద్ద, కార్పొరేషన్లలో ఫండ్స్ లేవని, మంచినీటి ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రెండుమూడు సంవత్సరాలు ఆపలేమని, వీటికి నిధులు ఏ విధంగా సమీకరించాలనే విషయమై చర్చించటం జరిగిందన్నారు. ఆగిపోయిన కొన్ని ప్రాజెక్టులను గుర్తించటం జరిగిందని, జీఎంసి కమిషనర్ వీటిపై నూతన డిపిఆర్‌లు తయారు చేయటం లేదా ఆల్టర్‌నేటివ్‌గా తయారు చేస్తారని, ఇందుకు 40 నుంచి 60 రోజుల సమయం కేటాయించటం జరగుతుందన్నారు. ప్రభుత్వం కొన్ని పనులు చేయాలంటే గుంటూరు నగరపాలక సంస్థలోని మేయర్, కార్పొరేటర్లు సహకరించకపోతే అధికారులు ఇబ్బందులు పడతారని, సమస్యలను పరిష్కరించటానికి జీఎంసి బాడీతో మాట్లాడి చర్యలు తీసుకోవటం జరుగుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. నగరవాసులకు అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూడా నిధులు లేని పరిస్థితి ఉందన్నారు. వీలైనంత త్వరంగా గుంటూరు నగరంలో మంచినీటి సరఫరా, అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టటం జరుగుతుందని తెలిపారు. నిధులు సమీకరించేందుకు ఉన్నటువంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టామని తెలిపారు. అధికారుల సహకారంతో అర్థాంతరంగా నిలిచిన పనులను త్వరలోనే పూర్తిచేస్తామని మంత్రి పెమ్మసాని తెలిపారు.

ప్రత్తిపాడు ఎమెనమల్యే బూర్లరామాంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్రంలో విశాఖపట్నం తర్వాత సెల్ఫ్‌ఫైనాన్స్ కలిగిన అతిపెద్ద కార్పొరేషన్ గుంటూరు అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ నిధులను వాళ్ల చేతుల్లోకి తీసుకుని కార్పొరేషన్ చేయాల్సిన పనులను కూడా చేయలేని పరిస్థితి కల్పించారని అన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, కేంద్ర మంత్రి పెమ్మసాని ఆధ్వర్యంలో వీటిపై కూలకుషంగా చర్చించటం జరిగిందన్నారు.

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులు ఉన్నాయని, శాసన సభ్యునిగా గెలిచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మ సానితో కలిసి కార్పొరేషన్ ప్రాజెక్టులపై సమీక్షిం చటం జరిగిందన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ శ్రీనివాస్, గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ఇ శ్యాంప్రసాద్, టిడ్కో ఎస్ఇ కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ ప్రదీప్, సిఎంఓ హెచ్ డాక్టర్ ఆశ, ఈఈలు, ఎంహెచ్ఓలు, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# లోక సంక్షేమార్థం సూర్యోపాసన



అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు,ఏపి ఛీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్‌కు దుర్గమ్మ చిత్రంపటం అందిస్తున్న దృశ్యం.ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు వేదాశీర్వచనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 23, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ప్రతిఆదివారం నిర్వహించే సూర్యోపాసన కార్యక్రమాన్ని లోకసంక్షేమార్థం నిర్వ హించారు. సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణపారాయణ తదితరపూజాది క్రతువులను నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు:** దుర్గమ్మను ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శిశానంద, ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు ఆయన కుటుంబసభ్యులు, ఏపి ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, మరియు ఆయన కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కు మార్‌లు దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనం తరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం బీమవరానికి చెందిన డా వెంకటపతిరాజు పేరిట నిత్యాన్నదానం నిర్వహించడానికి వాసుదేవ చక్రవర్తి,ఆయన కుటుంబసభ్యులు రు.1,01,116 ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**అలరించిన దుర్గమ్మకు నృత్యనీరాజనం :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా ఆదివానం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద నృత్యనీరాజనం భక్తులను అలరించింది. నాట్యాచార్యులు శర్వాణి నృత్య కళాకేంద్రముకు చెందిన జి కుమారి నేతృత్వంలో శిష్యబృందం కూచిపూడి నృత్య నీరాజనాలను సమర్పించారు. మహాగణపతిం, నమశివాయతె, ప్రణవం పరమేశ్వరి, అష్టలక్ష్మి వైభవం, మార్కండేయ విజయం, తదితర కీర్తనలు, స్తుతులకనుగుణంగా సమర్పించిన నృత్యం భక్తులను అలరించింది.

# నేటి నుంచి రాష్ట్రంలో రైల్వే భద్రతా పనులు

## జన్మభూమి, రత్నాచల్, సింహాద్రి సహా పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జూన్ 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజన్, నిడదవోలు-కడియం సెక్షన్‌లో నేటి నుంచి (సోమవారం నుంచి) చేపట్టనున్న రైల్వే భద్రతా పనుల కారణంగా గుంటూరు-విజయవాడ- విశాఖపట్నం- గుంటూరు ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే అనేక రైలు సర్వీసులను ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 మెమో పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. గుంటూరు-విశాఖపట్నం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ వెళ్లే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి రాయగడకు వెళ్లే నెంబర్ 17243 రాయగడ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు, రాయగడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఈనెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశామన్నారు. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 24 న ఉంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు రద్దు చేశారు. ప్రతి సోమ, మంగళ, బుధ, శుక్ర శనివారాల్లో విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు రద్దు చేశారు. ప్రతి బుధ, శుక్ర, ఆది వారాల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708 డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23 నుంచి ఆగస్టు 09 వరకు, ప్రతి సోమ, గురు, శనివారాల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఈ నెల 24 నుంచి ఆగస్టు 10 వరకు ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు.

## పాత్రికేయుడు మురళీధర్‌రెడ్డి మృతికి సిఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ పాత్రికేయుడు బి.మురళీధర్‌రెడ్డి మృతికి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. దిహిందూ పత్రికతోపాటు పలు పత్రికల్లో ఆయన ఎంతో సమర్థవంతంగా పనిచేశారని సిఎంపేర్కొన్నారు. ఢిల్లీతోపాటు శ్రీలంక, పాకిస్థాన్‌లో కూడా కరస్పాండెంట్‌గా పనిచేసిన మురళీధర్‌రెడ్డి రిపోర్టింగ్‌లో తనదైన ముద్ర చేసుకున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# 'ఉచిత బస్సు'

>> ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ, కర్ణాటక ఉచిత బస్సు సౌకర్యంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.ఉచిత బస్సు కల్పనలో ఎదురయ్యే సమస్యలపై చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్రీడా వసతులు మెరుగు పర్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనిబరిచే క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు.ఆర్టీసీలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో మూడు శాఖలు కేటాయించిన సిఎంకు రాంప్రసాద్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# పోరాటం చేద్దాం

>> ధించి బిల్లులను రెండు సంవత్సరాలు మాత్రమే ఆపగలిగామని, వాళ్లు న్యాయస్థానానికి వెళ్లి తెప్పించుకోవడం జరిగిందని, అదే బాటలోనే మనం కూడా పోరాడుదామని వారికి హామీఇచ్చారు.

**సార్.. మాకు ఏమీ చేయలేదు.. కౌన్సిలర్లు :**

పులివెందుల మున్సిపాలిటీ కౌన్సిలర్లతో జరిగిన సమావేశంలో గత ఐదేళ్లుగా మాకు ఏమీ మేలు జరగలేదని ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ కార్యకర్తల కోసం కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, మీరు చూస్తే ఏమీ జరగలేదు అంటున్నారన్నారని, ఇదేమిటని ఆయన అన్నారు. దీనికి వారు స్పందిస్తూ కౌన్సిలర్లు 33మందిలో ఆరు మందికి మాత్రమే మేలు జరిగిందని, మిగిలిన వారికి ఎటువంటి మేలు జరగలేదని ఆయన దృష్టికి తెచ్చారు. నిజమా అంటూ ముఖ్యనేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే చాలామంది కౌన్సిలర్లు మాకు ఐదేళ్లుగా ఏమి లాభం చేకూరలేదని విన్నవించుకోగా వెంటనే పేర్లు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఇవ్వండి త్వరలో ఆర్థికసాయం అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల నాయకులు కొంతమంది జగన్‌ను నిలదీసే ధోరణిలో మట్లాడారని, అందుకు ఆయన విసుగు చెంది నాకు అధికారం అవసరం లేదు.. నాకు ఉన్నది ఇద్దరు కూతుర్లేనని, నేను వెళ్లిపోయేవాడినే అని, కానీ కార్యకర్తలు ఇబ్బంది పడతారని, వారి కోసమే బయటకు వచ్చానని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఆరునెలల తరువాత కార్యాచరణ తయారుచేద్దామని, ఈ ఐదేళ్ల ప్రజల తరపున మన పార్టీ పోరాటం చేద్దాం అని మళ్లీ 2029 ఎన్నికల్లో ప్రజల విశ్వాసం పొంది అధికారం చేపడతామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి భారతి మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రజలను పీడిస్తున్న డయేరియా

## రాష్ట్వ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదు, 30 వేల మంచినీటి నమూనాల ల్యాబ్ పరీక్షల్లో 217 ప్రాంతాల్లో నీటి కాలుష్యం:ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రభుత్వవైద్యశాలలో డయేరియాతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, హెల్త్ కమిషనర్ కృష్ణబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డయోరియా సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలను క్షేత్రస్థాయిలో చేపట్టిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్లనే ఆంధ్రప్రదేశ్ ప్రజలను డయేరియా పీడిస్తుందని 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిధుల దారిమళ్ళింపుకు పాల్పడటం వలనే గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ భారంగా మారి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండటం, ఇప్పటికే నలుగురు అనారోగ్యంతో డయేరియా లక్షణాలతో మృతి చెందటంతో ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించి తీసుకున్న నిర్ణయాలతో ప్రత్యక్ష కార్యాచరణకు ప్రభుత్వం నడుం బిగించింది. జగ్గయ్యపేట ప్రాంతంలో ఎప్పుడూ లేని విధంగా డయేరియా ప్రబలుతుండటంతో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభ్యర్థనతోపాటు ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ జగ్గయ్యపేట ప్రాంతంలో పర్యటించారు. ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, హెల్త్ కమిషనర్ కృష్ణబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలతో కలిసి పరామర్శించారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు, స్థానిక వైద్యాధికారులతో చర్చించారు. సమస్య తీవ్రతను నివారించేందుకు అవసరమైన అన్ని చర్యలను అమలుచెయ్యాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయటం కాదని, గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా సంభవిస్తున్న దుష్ఫలితాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బయోలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 30 వేల నీటి నమూనాలు సేకరించి ల్యాబ్స్‌లో పరీక్షలు చేయిస్తే 217 ప్రాంతాల్లో మంచినీరు కలుషితం అయినట్లు గుర్తించటం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. కాకినాడ, గుంటూరు, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ఈ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఒకరు డయోరియా వలన జగ్గయ్యపేటలో మృతి చెందారని, మరొకరు గుండె సంబంధ సమస్యతో మృతి చెందారని చెప్పారు. గ్రామాల్లో సంవత్సరాల కాలంగా మంచినీటి ట్యాంకులను శుద్ధిచేయటం లేదని, నిధులు లేకపోవటం వలన పంచాయితీలు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాయని విచారం వ్యక్తంచేశారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అవసరమైన అన్నిచర్యలు తీసుకోవటంతోపాటు ప్రజల్ని జాగృత పరుస్తున్నామని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించటంతోపాటు కాచి చల్లార్చిన నీటినే ఉపయోగించాలని ఆయన సూచించారు. వైద్యబృందాలు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని, మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణల్లో పంచాయితీరాజ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. కాగా మంత్రి పర్యటనలో కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు. మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, బిజెపి నేతలు కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని, వైద్యాధికారులు డాక్టర్ హరీష్, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, స్థానిక వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్ధార్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్8 చివరిమ్యాచ్‌లో లండన్ జయభేరి

## పది వికెట్ల తేడాతో అమెరికా జట్టు ఓటమి




**బ్రిడ్జిటౌన్, జూన్ 23:** టి20 సిరీస్‌లో సూపర్8 మ్యాచ్‌లో అమెరికా ఇంగ్లండ్‌జట్లమధ్య రసవత్తర పోరు జరిగింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ సూపర్ విక్టరీ సాధించింది. బార్బొడోస్‌లో అమెరికాను అల్లాడించిన బట్లర్‌సేన 10 వికెట్లతో గెలుపొంది సెమీఫైనల్‌లో ప్రవేశించింది. తొలుత క్రిస్ జోర్డాన్ పది పరుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి హ్యాట్రిక్‌తో విజృంభించగా అనంతరం ఓపెనర్ జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సిక్సర్లతో బట్లర్ విరుచుకుపడ్డాడు. సిక్సర్‌తో అర్థసెంచరీ బాదిన ఇంగ్లండ్ సారథి వరుసపెట్టి బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. దాంతో పది ఓవర్లలోనే 115 పరుగులు ఊదేసిన ఇంగ్లండ్‌గ్రూప్2నుంచి సెమీస్ బర్త్ ఖరారుచేసుకుంది. 117 పరుగులు చేయడంతోపాటు ఒక్క వికెట్‌కూడా నష్టపోలేదు. దీనితో పదివికెట్లతేడాతోనే గెలిచేసింది. పొట్టిప్రపంచకప్ సూపర్8 చివరిమ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్ ఆటతో చెలరేగింది. పసికూన అమెరికాకు మరిచిపోలేని ఓటమిని అందిస్తూ సెమీస్‌లోకి దూసుకువెళ్లింది. 115 పరుగుల ఛేదనలో జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 38 బంతుల్లో ఆరుఫోర్లు, ఏడుసిక్సర్లతో చెలరేగి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెన్ ఫిలిప్‌సాల్ట్ 25పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. 9.4 ఓవర్లలోనే ఇంగ్లండ్ విజయం సాధించింది. టాస్ గెలిచిన బట్లర్ అమెరికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆతడి అంచనాలన్నీ నిజంచేస్తూ బౌలర్లు చెలరేగిపోయారు. పేసర్‌క్రిస్ జోర్డాన్ పది రుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి ఆతిథ్య అమెరికాను కుప్పకూల్చేసాడు. 19వ ఓవర్‌లో ఏకంగా నాలుగు వికెట్లుతీసి ఔరా అనిపించాడు. స్పిన్నర్ ఆదిల్‌రషీద్ రెండు వికెట్లుతీసాడు. ఇక అమెరికా జట్టులో నితీశ్‌కుమార్ 30,కొరే ఆండర్సన్ 39లు మాత్రమే కొంతమేర ఆసక్తితో ఆడారు. యుఎస్ఎ నిర్ణీత ఓవర్లలో 115 పరుగులు చేసింది.

# జగ్గయ్యపేటలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయండి

## ఆరోగ్యమంత్రిని కోరిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవటం ప్రభుత్వ బాధ్యతని ఏపి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ఆదివారం పర్యటించిన మంత్రి మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. పట్టణంలో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు కోరుతూ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని వడగట్టి వాడుకోవాలని, వంటపాత్రలను వేడి నేటితో శుద్ధిచేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నిల్వవున్న పాడైపోయిన ఆహార పదార్థాలను వీధుల్లో, డ్రైన్లలో వేయకుండా చెత్తసేకరణ బండ్లలో వేయాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకాకుండా చూసుకోవాలని, బ్లీచింగ్, ఫినాయిల్ వాడాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులకు మూతలు సరిగావున్నాయోలేవో పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణవాసులకు సురక్షిత మంచినీరు అందించటం మున్సిపాల్టీ బాధ్యతని, పారిశుధ్యం, మంచినీరు విషయాల్లో అధికారులు, సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. స్పెషల్ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్ధార్ శేషగిరిరావు, నేతలు శ్రీరాం సుబ్బారావు,నూకల కుమారరాజ, నూకల సాంబ, బుజ్జిబాబు,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ లక్ష్యంగా యువజన కాంగ్రెస్‌తో నాయకత్వ శిక్షణ

## కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా ఎదగడానికి వేదిక

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్


ఆదివారం ఇందిరాభవన్‌లో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజాసేవ కోసం రాజకీయ నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ నాయకత్వ శిక్షణ ఇచ్చే వేదిక అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఇందిరా భవన్‌లో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థి, యూత్ విభాగాల నాయకులు ప్రజాసమస్యలు అధ్య యనం చేస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చు కొంటారని అందువల్లనే సమాజంలో అనేక వైరుద్యాలను, సమస్యలను సులువుగా ఆకలింపు చేసుకొని ప్రజలకు మార్గదర్శకులుగా మంచి నాయకత్వంతో ఎదుగుతారని కితాబు ఇచ్చారు. యువత సమస్యలపై శివసేనారెడ్డికి మంచి పట్టుఉందని రాజీలేని పోరాటం చేయడం వల్లే ఆయన కారణంగా ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని అ న్నారు. యువత సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వంకు యూత్ కాంగ్రెస్ సహ కరించాలని సూచిం చారు. యువతకు విద్యార్థులకు రాజకీయంగా ఎదగడానినికి కాంగ్రెస్ మంచి అవకాశాలు ఇస్తుందని ఎందరో విద్యార్థి యువజన నాయకులు ప్రజాప్రతి నిధులుగా ప్రజాసేవ చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర మంత్రులుగా ఎదిగారని ఆయన గుర్తుచేశారు . యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో రాజకీయాల్లో ఎదుగాలని హితవు చెప్పారు. ప్రజలకు దగ్గరగా ఉండాలని పార్టీకి ప్రభుత్వంకు వారధులుగా విద్యార్థులు యువకులు పనిచేయాలని ఆయన కోరారు. యువజన కాంగ్రెస్ సంజయ్‌గాంధీ మదిలోంచి పురుడు పోసుకుందని ఆనాటి నుంచి దినదినం ప్రజల్లో యువజకాంగ్రెస్ నాయకులు ఉంటూ ప్రజలకు మార్గనిర్ధేశకులుగా పనిచేశారని ఆయన గుర్తుచేసుకున్నారు.

# నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

## మధ్యాహ్నం 2 గంటలకు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. మధ్నాహ్నం 2 గంటలకు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి చూసుకోవచ్చని తెలిపారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 24 నుంచి జూన్ 3 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ నెల 5 నుంచి ప్రారంభించిన మూల్యాంకనం ఈ నెల 17తో ముగిసింది. మూల్యాంకనం ముగిసిన అనంతరం వారం రోజులపాటు మూల్యాంకన అనంతరం కార్యక్రమాలను పూర్తి చేసుకొని నేడు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 27 నుంచి ఈఏపీ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రారంభం కానుండగా.. 29 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈఏపీ సెట్ కౌన్సెలింగ్ కంటే ముందుగానే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తే విద్యార్థులకి ఇబ్బంది ఉండదని భావించిన ఇంటర్ బోర్డు అధికారులు నేడు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 90 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

# బిజెపి కార్యాలయంలో బలిదాన్ దివస్

## డా.శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నేతలు

## దేశ సమగ్రత, సమైక్యత కోసం బిజెపి శ్రమిస్తుంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపనకులు డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డా.లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌తివారీ, బిజెపి తమిళనాడు సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలు డా.విజయరామారావు, ఎండల లక్ష్మీనారాయణ, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, ఆకుల విజయతో పాటు పలువురు నేతలు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో భయకరమైన ఆర్టికల్ 370 విధానాన్ని అవలంబిస్తున్నప్పుడడు దానిన విభేదించి డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. భారతీయ జనసంఘ్ పేరుతో రాజకీయ పార్టీ పెట్టి ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారన్నారు. ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు చిహ్నాలు ఉండకూడదనే నినాదంతో ఆర్థికల్ 370 రద్దుకోసం ఉద్యమించారన్నారు. అప్పుడు దేశానికి జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానిగా ఉంటే జమ్ము కశ్మీర్‌కు షేక్ అబ్దుల్లా ప్రధానిగా ఉండేవారు అన్నారు. నాడు దేశంలో మూడు రంగుల జెండా ఉంటే, జమ్ము కశ్మీర్‌లో ప్రత్యేక జెండా ఉండేదన్నారు దేశంలో అంబేద్కర్ రాజ్యాంగా ఉంటే, జమ్ములో జిన్నా రాజ్యాంగం ఉండేదన్నారు. దానికి వ్యతిరేకంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్‌సంఘ అధ్యక్షులుగా పోరాటం చేసి అరెస్టు కావడంలో జైలులోనే బలిదానం చేశారన్నారు. దేశసమగ్రత, సమైక్యత కోసం బిజెపి పనిచేస్తుందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులుఅర్పించి, వారి సేవలను త్యాగాలను స్మరించుకున్నామన్నారు. 75 యేళ్ల తరువాత దేశంలో ప్రధాని మోడి నాయకత్వంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ లక్ష్యం నెరవేరిందన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుచేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నా మన్నారు. బిజెపి కార్యకర్తలు దేశం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ రోజు బిజెపి కార్యకర్తలు శ్యాంముఖర్జీకి ఘన నివాళులు అర్పించారన్నారు.

# బెల్టు దుకాణాలపై కొనసాగుతున్న టాస్క్‌ఫోర్స్ దాడులు

## భారీగా మద్యం బాటిళ్ల పట్టివేత

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జంట నగరాల్లో మద్యం దుకాణాలకు అనుబంధంగా పలు చోట్ల కొనసాగుతున్న బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దా డులు కొనసాగుతూనే వున్నాయి. ఇటీవల పాతబస్తీతో పాటు తూర్పు మండల పరిధిలో పలు ప్రాంతాలలోని బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా మద్యం బాటిళ్లను పట్టుకోవడంతో పాటు పలువురిని అరెస్టు చేయడం తెలిసిందే. తాజాగా శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు బంజారాహి ల్స్, బోరబండ, చిక్కడపల్లి పోలీసు స్టేషన్ల పరిధుల్లో గల బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించి 48 లీటర్ల మద్యం బాటిళ్లను జప్తు చేశారు. ఈ సందర్భంగా బంజా రాహిల్స్‌లోని ఇందిరా నగర్‌లో చిట్లూరి శ్రీనివాస్, బోరబండలోని వినాయక నగర్‌లో నరసింహా, రామాంత పూర్‌లో మల్లేష్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ము గ్గురు బెల్టు దుకాణాల నిర్వాహకులుగా తేలింది. ఆయా ప్రాంతాలలోని మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల తరపున వీరు బెల్టు దుకాణాలను నడుపుతూ రాత్రి వేళల్లో అధిక ధరలకు మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి 48 లీటర్ల మద్యం బాటిళ్లను జప్తు చేశారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. నగరంలో బెల్టు దుకాణాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని డిసిపి కోరారు.

# నేటితో పాలిసెట్-2024 కౌన్సెలింగ్ దరఖాస్తు గడువు ఆఖరు

## రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్..

## 27 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 30న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా వివరాలను అప్‌లోడ్ చేయడానికి నేటి(సోమవారం జూన్ 24)తో గడువు ముగియనుంది. రేపటి(మంగళవారం)తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియనుంది.

ఈ నెల 20 నుంచి దరఖాస్తులకి అవకాశం కల్పించగా.. శనివారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. మొదటి రోజు 5760 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరుకాగా.. రెండో రోజు 8107 మంది హాజరయ్యారు. ఇప్పటి వరకు 13,867 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. ఈ నెల 25 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లను కూడా శనివారం నుంచే ప్రారంభించగా.. మొదటి రోజు 911 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఇప్పటి వరకు 3022 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశ మిచ్చారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. పాలీసెట్ -2024 పరీక్షకి రాష్ట్ర వ్యాప్తంగా 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 46,313 మంది పరీక్షకి హాజరు కాగా అందులో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి బాలికలు 36,496 మంది పరీక్షకి హాజరు కాగా వారిలో 32,459 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారు కౌన్సెలింగ్‌లో పాల్గొంటున్నారు.

## నేడు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇందిరాభవన్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు జరుగబోతుందని దీనికి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షత వహిస్తారని మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ కో ఆర్డినేటర్ నీలం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షులు, సేట్ వైస్ ప్రసిడెంట్లు, జనలర్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, బ్లాక్‌సెక్రటరీలు, ప్రసిడెంట్లు, డివిజన్ ప్రసిడెంట్లు, సెక్రటరీలు, మండల ప్రెసిడెంట్లు, సెక్రటీరీలు అందరు మహిళా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సర్వసభ్యసమావేశానికి హాజరుకావాలని పద్మ సూచించారు.

# బొగ్గు గనుల వేలం ఆపాలి.. జాతి సంపదను కాపాడండి

## ప్రధాని నరేంద్రమోడీకి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 23, ప్రభాతవార్త:** దేశంలో 60 బొగ్గు గనుల వేలం వేయడాన్ని వెంటనే ఆపాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఒక లేఖ రాశారు.

ఈ విషయంపై పార్లమెంట్‌లో చర్చిస్తామని, వీటిని సింగరేణి సంస్థకు అప్పగించాలని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు, పార్లమెంట్ సభ్యులు జోక్యం చేసుకుని బొగు గనుల వెలాన్ని ఆపాలని విజ్ఞప్తి చేశారు. వేలాన్ని అపడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ పెంచాలని, దశలవారిగా వేలం వేయడం వల్ల జాతి సంపదను ప్రైవేటు బడా పారిశ్రామిక వేత్తల చేతుల్లో పెట్టి చట్టబద్ధంగా దోచుకోవడానికి లైసెన్స్ ఇవ్వడమేనని, వేలం వేయడం ప్రైవేటికరణలో కుట్రలో భాగమేనని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఇలా ప్రైవేటికరణ చేయడంతో రాజ్యాంగ బద్ధమైన ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఇక రిజర్వేషన్‌లు ఉండవని, అలాగే లక్షలాది ఉద్యోగాలు వీరికి దక్కవని, ఇది కూడా కుట్రలో భాగమేనని, జాతి సంపదను బడా కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు.

# నీట్, నెట్ అవకతవకలపై జ్యుడీషియల్ కమిటీతో విచారణ జరపాలి

## రాష్ట్ర విద్యాపరిరక్షణ కమిటీ డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 23, ప్రభాతవార్త:** నీట్, నెట్ అవకతవకలపై సిబిఐతో కాకుండా, సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ జరిపించాలని, నీట్ యుజిసి-నెట్ పరీక్షలలో తీవ్రమైన అవకతవకలకు పాల్పడిన ఎన్‌టిఏ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నీట్ సియుసెట్ లాంటి కేంద్రీకృత పరీక్షలను రద్దు చేసి, గతంలో మాదిరిగా వాటి నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు, విశ్వ విద్యాల యాలకు అప్ప గించాలని కమిటీ కోరింది.

ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్, కార్య నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారాయణ తదితరులు మాట్లాడుతూ కేంద్రీకృత పరీక్షలకు కారణమైన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి, రాష్ట్ర అవసరాలకు అను గుణంగా ఒక విద్యా విధానాన్ని తయారు చేయాలని కోరారు.

ఆగస్టు 15వ తేదీలోగా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కొరత, టీచర్ల కొరత, మానిటరింగ్ వ్యవస్థ కుప్పకూలడం లాంటి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, విద్యా వాలంటీర్లను, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వాచ్‌మెన్‌ను నియమిం చాలని, విద్యా వ్యవస్థలోకి నాన్-గవర్న మెంటల్ ఆర్గనైజేషన్ చొరబాటును నిషేందించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులను, ప్రజలను సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమ నిర్మాణం చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు నారాయణ, కిష్టప్ప, అశోక్‌కుమార్, సోమయ్య, రవిచందర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులాల్లో కొలిక్కి వచ్చిన ఉద్యోగుల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల సొసైటీ పరిధిలో కూడా ఉద్యోగుల కేటాయింపు కసరత్తు దాదాపు ఒక కొలిక్కి వచ్చింది. ఒకటి రెండు రోజుల్లో ఈ సొసైటీ కూడా ఉద్యోగుల కేటాయింపులకు సంబధించిన ఉత్తర్వులు విడుదల కానున్నాయి. కోర్టుల్లో పిటీషన్ వేసిన వారిని మినహాయిస్తూ మిగిలిన ఉద్యోగులను నూతన జోనల్ విధానానికి అనుగుణంగా జిల్లా, జోనల్, మల్టీజోన్ కేటగిరీలను కేటాయిస్తూ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల సొసైటీలు చర్యలు వేగవంతం చేశాయి. ఈ మేరకు ఉద్యోగులు కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసి, వాటికి సంబంధించి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# మాజీమంత్రి తలసాని కుటుంబసభ్యులను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 23, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. మోండా డివిజన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10న మరణించారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లి రాధిక కాలనీ శంకర్ యాదవ్ నివాసానికి వచ్చి ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు మాతృ మూర్తి లలితాబాయి వారి కుటుంబ సభ్యులను పరామరి ్శంచి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నానాటికి అదృశ్యమవుతున్న తెలుగు

## ఒకే మాతృభాష అయినా ఎందుకు విడిపోయామో ఆలోచించుకోవాలి: ఎస్వీయు మాజీ విసి ఆచార్య కొలకనూరి ఇనాక్

## ఘనంగా 'తెలుగు కవితా వైభవం' దశాబ్ది వేడుకలు


డా. డి.పద్మజను కవిరాణి బిరుదుతో సన్మానించిన దృశ్యం, చిత్రంలలో గౌరీశంకర్, బడేసాబ్, నాళేశ్వరం శంకరం తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 23, ప్రభాతవార్త :** తెలుగుభాషను రక్షించుకోవాలన్న సాహితీ మూర్తుల భావన, సంకల్పబలం, ఆలోచన చాలా గొప్పదని, అయితే ఒక్క మాతృభాషను మాట్లాడుకునే తెలుగువారమైన మనం ఎందుకు రెండుగా విడిపోయామో ఆలోచించు కోవాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ సూచించారు. ఇందుకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల్లో తెలుగు చెబుతున్న విషయాన్ని చాలామంది మాట్లాడారు కానీ రెండురాష్ట్రాల్లో ఉన్న తెలుగు ఉన్నటువంటి ప్రాంగణం చాలా విశిష్టమైనదని, అక్కడ కూడా దీని గురించి ఆలోచించాల్సి అవసరముం దన్నారు. తెలుగు పాఠశాలలు రెండువిధాలుగా ఉన్నాయని, అవి పేదవాడు చదువుకొనేవి, సంపన్నులు చదువుకొనే సంస్థలు... సంపన్నుల సంస్థల్లో ఆంగ్లంతోపాటు సంస్కృతం, పేదల సంస్థల్లో కేవలం తెలుగు ఉండేదని, గత 5 ఏళ్లల్లో తెలుగు కనబడకుండా పోయింది.. మళ్లీ కనబడేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. డబ్బులతో రాజకీయాలు నడుస్తున్న నేటికాలంలో ఎన్నికైనవారు డబ్బులు రాబట్టుకోవడానికి తప్ప తెలుగుభాషాభివృద్ధి కృషిచేస్తారా? అన్నారు. నేడు సంస్కృతి, ఉర్దూ, ఆంగ్లం, పోర్చుగ్రీసు డచ్చు పదాలు లేకుండా తెలుగు మాట్లాడడం, వ్రాయాలనుకొంటే సంకల్పం గొప్పదే తప్ప సాధ్యాసాధ్యాలు ఆలోచించుకోవాలన్నారు. తెలుగును ఎలా అభివృద్ధి చేసుకోవాలో సమగ్రంగా సుదీర్ఘంగా అన్నివిధాలా సమాలోచన చేసుకోవాల్సిన అవసరముందని విన్నవించారు. తెలుగు వైభవాన్ని కాపాడుకోవడం కోసం ఈ సంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, తెలుగు కవితా వైభవం (తెలుగు అభివృద్ధి సమితి) సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం మేక రవీంద్ర సభాధ్యక్షతన జరిగిన తెలుగు కవితా వైభవం-దశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులు డా. టి.గౌరీశంకర్, డా. నాళేశ్వరం శంకరం, పి.బడేసాబ్, డా. డి.పద్మావతి, దైవజ్ఞశర్మ, పి.మాసుంబి, ఉపేందర్ రావు, డా. చొప్పదండి రాధ తదితరులతో కలిసి పి.కోదండ రామయ్య, డా. అర్ధచంద్రప్రకాష్‌రెడ్డి, పి.బడేసాబ్, డా. నాళేశ్వరం శంకరం తదితర 12మందిని ఘనంగా సత్కరించి తెలుగుబంధు బిరుదు ప్రదానం; ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త డా. దేవులపల్లి పద్మజ, మేక రవీంద్ర, అంజయ్యగౌడ్ తదితర 22 మందిని ఘనంగా సన్మానించి ఒకరోజు కవిరాణి-కవిరాజు బిరుదు ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాభినందనలు తెలిపారు.

# స్నాచింగ్ ఘటనలో ఇద్దరి అరెస్టు

## పోలీసు కాల్పుల్లో నేరగాడి కాలికి గాయం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని గోపాలపురంలో గురువారం అర్ధరాత్రి జరిగిన స్నాచింగ్ ఘటనలో పోలీసు కాల్పుల్లో గాయపడిన ఓ నేరగాడితో పాటు అతని సహచర నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరు పాత నేరగాళ్లుగా తేలింది. వీరి వద్ద నుంచి రెండు కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఫ లక్‌నుమాకు చెందిన మసూద్ ఉర్ రహమాన్ (31) ఒక డ్రైవర్. ఇతని మిత్రుడు భోలక్‌పూర్‌కు చెందిన ఫజల్ ఉర్ రహమాన్ (22) స్క్రాప్ వ్యాపారి. వీరిద్దరు తమ వృత్తిలో ఆశించినంత సంపాదన లేక పోవడంతో పక్కదారి పట్టారు. నేరాలబాట పట్టి స్నాచింగ్‌లకు పాల్పడసాగారు. ఇంతకు ముందు శివార్లలోని మైలార్‌దేవుపల్లిలో రెండు, నాచారంలో ఒకచోట నేరాలకు పాల్పడగా ఆ కేసులో వీరిద్దరు అరెస్టయ్యారు. పోలీసులకు పలుమార్లు అరెస్టయి జైలుకు వెళ్లినా వీరిద్దరు తమ తీరును మార్చు కోకుండా నేరాలను కొనసాగించసాగారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ రాత్రి మసూద్ ఉర్ రహమాన్ తన సహచరుడు ఫజల్ ఉర్ రహమాన్‌ను వెంట రమ్మని పి లిచి స్నాచింగ్‌కు పథకం వేశాడు. అనంతరం ఇద్దరు కలిసి మలక్‌పేట్‌లోని స్వాగత్ బార్ వద్ద బయట నిలిపివున్న ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి దీనిపై భోలక్‌పూర్ వద్దకు వచ్చారు. అక్కడ చోరీ వాహనాన్ని వదిలేసి మరో ద్విచక్ర వాహనంపై అర్థరాత్రి రెండున్నర గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద బయట రోడ్డు పై వెళుతున్న వ్యక్తిపై దాడిచేసి అతని వద్ద వున్న సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. ఈ సందర్భంగా బాధితుడు కేకలు వేయగా అక్కడే వున్న కొద్దిపాటి జనం గుమికూడగా ఇదే సమయంలో అదే ప్రాంతంలో వున్న గస్తీ పోలీసులు దీనిని గమనించి వచ్చేలోపు ఇద్దరు నేరగాళ్లు చోరీ చేసిన సెల్‌ఫోన్‌తో ప్యాట్నీ వైపు పారిపోయారు. అయితే గస్తీ పోలీసులు ద్విచక్ర వాహనంపై పారిపోతున్న నేరగాళ్లను వెంబడించి ప్యాట్నీ వద్ద ఆపేందుకు ప్రయత్నించగా వారు వేగంగా పారిపోతూ పోలీసులను వేటకొడవలి, పెద్దకత్తితో బెదిరించి, తమ జోలికి వస్తే చంపేస్తామని హెచ్చరించారు. దీంతో గస్తీ పోలీసుల్లో ఓ కానిస్టేబుల్ నేరగాళ్లు పారిపోతున్న ద్విచక్ర వాహనం టైర్‌పై కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ మసూద్ ఉర్ రహమాన్ కుడి కాలి కింది భాగంలో దూసుకుపోయింది. అయినప్పటికీ మరో నేరగాడు ఫజల్ వాహనాన్ని నడపడంతో పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయారు. గస్తీ పోలీసులు మరో రౌండ్‌కాల్పులు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది. ఉత్తర మం డల పోలీసులు ఇదే సమయంలో పారిపోయిన ఇద్దరు నిందితులను ఆదివారం భోలక్‌పూర్‌లో అరెస్టు చేసి ద్విచక్ర వాహనంతోపాటు మరో ద్విచక్ర వాహనం రెండు కత్తులు, మరో రెండు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. గాయపడ్డ మసూద్ ఉర్ రహమాన్ ఆరోగ్యం నిలకడగానే వుందని వైద్యులు తెలిపారు.

## మామిడికుదురులో
# శ్యామ్ ముఖర్జీ వర్ధంతి



**మామిడికుదురు.జూన్23 ప్రభాతవార్త.**
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ (వర్ధంతి ) కార్యక్రమం మామిడికుదురు సెంటర్లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జాతీయ చిహ్నం,ఒకే చట్టం, ఒకే ప్రధాని ఉండాలి అని చాటి చెప్పి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వ విధానాలను ఎండగట్టి దేశంలో అంతర్భాగమైన కాశ్మీర్ కు 370 ఆర్టికల్ ద్వారా స్వయం ప్రతిపత్తి కల్పించి భారత్ లో రెండు చట్టాలు,రెండు జెండాలు,ఇద్దరు ప్రధానులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ముఖర్జీ,కాశ్మీర్ లో అడుగుపెడితే నెహ్రూ అండదండలతో అక్కడ ప్రధాని షేక్ అబ్దుల్లా ముఖర్జీ ని జైల్లో పెట్టి అనుమానాస్పద మృతికి కారణం అయ్యాడు. ఆయన బలియాగం వృధాపోకుండా నేడు మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేసి ముఖర్జీ కి నిజమైన నివాళులు అర్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో కంకిపాటి సుబ్బారావు, నక్కా త్రిలోచనరావు, పసుపులేటి మహాలక్ష్మీరావు, కటికిరెడ్డి తమ్మయ్యనాయుడు, బండారు పల్లంరాజు, సుంకర నాగభూషణం, కొట్నాల నాగేంద్ర, నన్నేషా హుస్సేన్, కటికిరెడ్డి గంగాధరం, పిచ్చుక పోలేశ్వరరావు, కోటిపల్లి సాయిబాబు, గంధం శ్రీనివాసరావు,అప్పన రాము, గుబ్బల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి..
## అంబాజీపేటలో ఒలింపిక్ ' డే ' రన్..




**అంబాజీపేట,జూన్ 23, ప్రభాతవార్త..**
క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ముఖ్యంగా తల్లిదండ్రులు సహకారం ఎంతో అవసరమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారిలు అన్నారు. ఒలింపిక్ 'డే ' రన్ సందర్భంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో పీడీ కె.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రన్ ను ప్రారంభించి ప్రసంగించారు. ఆటలు ఆడే విధంగా పిల్లలను తల్లితండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడలు వల్ల మానసికొల్లాసంతో పాటు మేథాశక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఏటా జూన్ 23న ఒలింపిక్ డే రన్ ను జరుపుకుంటున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడాకారులు ప్రతిజ్ఞ చేశారు. క్రీడలపట్ల ఆసక్తి, గౌరవంతో నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా ఉంటానని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు. ఈ రన్లో పీడీలు అందె సూర్యనారాయణ, పి.సూర్యనారాయణ, ఎ.శ్రీనివాస్, తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు, పిఈటీ అందె సూర్యకుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసంఘ్ వ్యవస్థాపకులు
# డా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కొత్తపేట రూరల్ జూన్ 23, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట మండలం కొత్తపేట లో మండల ఉపాధ్యక్షుడు సప్పవరపు సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొన్నారు. ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాలూరి మాట్లాడుతూ ముఖర్జీ న్యాయవాది మరియు విద్యావేత్త ముఖర్జీ ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ క్యాబినట్లో మంత్రిగా పనిచేశారు. నెహ్రూతో విభేదించిన తర్వాత లియాఖత్ నెహ్రూ ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసిస్తూ ముఖర్జీ నెహ్రూ మంత్రివర్గంనుండి రాజీనామా చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహాయంతో 1951 లో భారతీయ జనతా పార్టీకి పూర్వీకుడైన భారతీయ జన సంఘ్ స్థాపించారు. ఆనాటి జనసంఘ్ ఈనాటి భారతీయ జనతా పార్టీ అని ఆయనకు నివాళు లర్పించుకోవడం అందరి బాధ్యతని పాలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ టి ఆంజనేయులు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రసాదరాజు, తోరం సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్‌లపై నోటీసులకు అభ్యంతరం



**అమలాపురం,జూన్23,ప్రభాతవార్త**
అసోసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అమలాపురం కార్యవర్గ సమావేశం ఆదివారం ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఇంటి వద్ద జరిగింది.ఈ కార్యవర్గ సమావేశం అన్ని అసోసియేషన్ ల ప్రెసిడెంట్ సెక్రటరీలతో నిర్వహించారు.అమలాపురం మున్సిపాలిటీ వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్సుల గురించి ఇచ్చిన నోటీసుల పై అన్ని వ్యాపార సంస్థల అధ్యక్షులు చాంబర్ అధ్యక్ష,కార్యదర్శులతో చర్చ జరిగింది.మున్సిపాలిటీ వారు ఇచ్చిన ట్రేడ్ లైసెన్స్ నోటీసులు వ్యాపారస్తులకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.దీని గురించి చర్చించుటకు సోమవారం కమిషనర్ తో ఛాంబర్ సభ్యులు చర్చించాలని నిర్ణయించారు. కమిషనర్ ఇచ్చిన సమాధానం పై చాంబర్ కార్యాచరణ ఉంటుందని అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, కార్యదర్శి యెండూరి నాగేశ్వర రావు చెప్పారు.ఈ కార్యక్రమంలో సంగినిడి బాబులు,శెట్ అనిల్, రమణాతి రవి, ఎర్ర సతీష్, దండుమెను రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# యనమల దివ్యకు శుభాకాంక్షలు తెలిపిన సత్య ప్రభ



**శంఖవరం జూన్ 23 ప్రభాతవార్త** తుని నియోజకవర్గంలో శాసనసభ్యురాలుగా ఎన్నికైన యనమల దివ్య విజయోత్సవ ర్యాలీ ఆదివారం సాయంత్రం నిర్వహించారు రాజా గ్రౌండ్ లో నిర్వహించిన సమావేశానికి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పాల్గొని దివ్యకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చేశారు ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న ధృతరాష్ట్రుని పాలన నుండి విముక్తి కోసం, రామ రాజ్య స్థాపన చంద్రబాబు తోనే సాధ్యమని భావించి ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలంతా నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి మద్దతు పలకడంతోనే భారీ విజయాలు సాధించామన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా అభివృద్ధిని మరచి, ప్రజలను బాధించే పాలన కాకుండా, మీ అందరి ఆశయాలు, అభిలాష మేరకు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుం దన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయగానే ప్రజోపయోగకరమైన ఐదు సంతకాలు చేస్తే, గత వైసిపి పాలకుడైన జగన్ ప్రజా వేదికను కూల్చేందుకు సంతకం చేసారన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించడం జరిగిందని ఆయన సూచనలు పాటిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచుతానన్నారు .మీ అందరి ఆశాజ్యోతి రాజన్న శారీరకంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో ఆయన చిత్రపటాన్ని అసెంబ్లీలోకి తీసుకెళ్లి ఆయన కోరికను కలను నెరవేర్చడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ కొమ్ములు కన్నబాబు సాధనాల లక్ష్మీ బాబు కంచి బోయిన శ్రీను నక్క శ్రీను కొయ్య రమణ అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## తాగునీరు కోసం
## పంచాయతీ కార్యాలయం వద్ద
# నిరసన




**కె.గంగవరం జూన్23(ప్రభాతవార్త):**
మండల కేంద్రమైన గంగవరం గ్రామంలో తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తూనే ఉందని ఎస్.సిపేట నివాసులు వాపోతున్నారు.ఎస్.సిపేటకు మంచినీటి సరఫరా అందించడంలో గంగవరం గ్రామ పంచాయతీ సిబ్బంది విఫలమయ్యారని తీవ్రంగా విమర్శిస్తున్నారు.అఖిలభారత రైతుకూలీసంఘం నాయకుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఎస్.సి పేటకు ప్రస్తుతం ఒక గంట సమయం ఇస్తున్న తాగునీరు రెండు గంటలపాటు ఇస్తే మాకు తాగునీటి కొరత ఉండదని ఎస్.సిపేట నివాసులు చెబుతున్నారు.జలజీవన్ మిషన్ రూ.1.20కోట్లతో 60వేల లీటర్ల మంచినీటిట్యాంక్ ద్వారా సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపట్టామని గ్రామ పంచాయతీ కార్యదర్శి ముద్రగడ సత్యనారాయణ(చంటి)నిరసనకారులకు తెలియపరిచారు.అఖిలభారత రైతుకూలీసంఘం నాయకులు వి.భీమశంకరం,పి.డి.ఎస్.యు నాయకులు బి.సిద్దు,కె లెనిన్ బాబు,సిహెచ్ రాజారెడ్డి, మాచరరావు,అనంతలక్ష్మి,చంద్రావులు సమస్యను పరిష్కరించాలని పంచాయితీ కార్యదర్శికు వినతిపత్రం అందజేశారు...

## చెముడులంకలో
# జనసేన పార్టీ సంబరాలు



**కొత్తపేటరూరల్ జూన్ 23, ప్రభాతవార్త**
అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంకలో జనసేన పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ కోఆర్డినేటర్ న్యాయవాది చోడిశెట్టి చంద్రశేఖర్ పద్మలీల దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఈ వేడుకలు జరిగాయి. జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు,జొన్నల రత్నం అండ్ యూత్ వారు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బాణాసంచా కాల్పుల మధ్య కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జేజేలు పలికారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ కళ్యాణ్ వెంటే ఉంటూ చంద్రశేఖర్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేయడాన్ని పలువురు అభినందించారు.శాలువాలు,గజమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్,పద్మలీల దంపతులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కష్టానికి ఫలితం దక్కిందన్నారు.కూటమి విషయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ అద్భుతమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారన్నారు.చెముడులంక గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చడానికి చంద్రశేఖర్ కృషి చేయాలని ఆ గ్రామ జనసేన పార్టీ ఎంపిటిసి తమ్మన భాస్కరరావు, అడబాల మాచరయ్య,రాకుర్తి వెంకటేశ్వర రావు, అడబాల ఆదినారాయణ,వెలిసి దొరబాబు తదితరులు కోరారు.

# మనకే మంచిదను 'కొన్నారు'




**యు.కొత్తపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :**
మే 13 ముందు అసలే అధికార పార్టీ. సంక్షేమ పథకాలు ప్రవాహం. ప్రజలు అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు. ఇక మనం కూడా ఆ.. గట్టుకే దూకేస్తే మనకే మంచిదను'కొన్నారు'. కడుపులో నీళ్లు కదలవనుకున్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు 'పంచి' పెట్టడంలో 'ఎంతో' కొంత వెనకేసుకున్నట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపించాయి. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఓటుకు సొమ్ము ఇవ్వలేదని నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటి ముందు నిలదీసిన సంఘటనలు ఉన్నాయి. మే 13 ఎన్నికలు, జూన్ 4న లెక్కింపు కార్యక్రమాలు ముగిశాయి. అనుకున్నదొక్కటైతే అయనదొక్కటి. రాష్ట్రంలో మొత్తం మీద ఎలాఉన్నా పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వైసీపీ తరపున పనిచేసిన ప్రజాప్రతినిధులు మాత్రం ఇపుడు అంతర్మధనం చెందుతున్నారు. ఎన్నికల్లో గెలిచింది, విజయం సాధించింది జనసేన కూటమి. అందులోనూ పిఠాపురం లో పోటీ చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం సాధించడంతోపాటు పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, త్రాగునీటి శాఖలు తాను స్వీకరించడం కూడా జరిగింది. సాక్షాత్తు ఏకైక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ శాఖలు తీసుకోవడంతో పాటు అతి క్షుణ్ణంగా పరిశీలనలు, సమీక్షలు జరుపుతుండడంతో మరింత ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ముందు వైసీపీ కి పని చేసిన ప్రజాప్రతినిధులు జనసేనలోని నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అయితే జనసేన పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు వస్తానన్నా ఆహ్వానించే పరిస్థితి, ఆ అవసరం అయితే ప్రస్తుతం పార్టీకి లేనేలేదు. దీంతో ఏం చేద్దామని డోలాయమాన పరిస్థితి ప్రజాప్రతినిధులలో నెలకొంది.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# దక్షిణచైనాను ముంచెత్తుతున్న భారీ వర్షాలు

## ఇప్పటి వరకూ 53 మంది మృతి



**బీజింగ్, జూన్ 23:** దక్షిణచైనాలో వెల్లువెత్తిన వరదలు, భారీ వర్షాల్లో 53 మంది మృతిచెందారు. గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో వరదల కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండటంతో మరణాలు ఎక్కువ సంభవించినట్లు తేలింది. రానున్న రోజుల్లో మరింతగా వాతావరణం తీవ్రస్థాయిలో ఉంటుందని, సురక్షితప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నారు. తొలిరోజు వరదలకే 38 మంది చనిపోయారు. మైయిఝో నగరంలో ఈ మరణాలు సంభవించినట్లు సిసిటివి వెల్లడించింది. మరో తొమ్మిది మంది మైయిఝోలోనే మరుసటిరోజు చనిపోయారని తేలింది. సగటు వర్షపాతం 199 మిల్లీమీటర్లుగా నమోదయింది. మెయిఝో నగరంలోనే 365.7 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. పింగ్యువాన్ నగరంలో ఎనిమిది టౌన్‌షిప్‌లు నీటమునిగిపోయాయి. ఆదివారం మరింత తీవ్రస్థాయిలో వర్షాలు కురిసాయి. 356 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతి న్నాయి. వందకు పైగా వంతెనలు కూలిపోయినట్లు తేలింది. వ్యవసాయక్షేత్రాలన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. సోంగ్యువాన్ నదికి వచ్చిన భారీ వరదలు ఈ నష్టానికి ప్రధానకారణంగా అధికారులు వెల్లడించారు. ఇటీవలికాలం లోనే నమోదయిన భారీ వరదలుగా అధికారులు వెల్లడించారు. జియావ్‌లింగ్ నగరంలోనే 502 మిలియన్ డాలర్ల నష్టం జరిగిందని, మెయిక్సియన్ జిల్లాలో 1.06 బిలియన్ యువాన్ల నష్టంజరిగిందని అధికారులు చెప్పారు. హెనన్, అన్హుయి ప్రావిన్సుల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జియాంగ్సు ప్రావిన్స్ కోస్తా ప్రాంతం గ్యుయిఝోప్రావిన్స్ కూడా భారీ వర్షాల వరదలకు తీవ్రంగా నష్టపోయినట్లు తేలింది. గతవారంలో కూడా దక్షిణప్రాంతంలోని ఫుజియాన్, గ్వాంగ్జుయి ప్రావిన్స్‌ల్లో భారీ వర్షాలు కురిసాయి. గ్వాంగ్‌డాంగ్‌ప్రావిన్స్‌లోనే ఎక్కువ మంది చనిపోవడంతోపాటు ఆస్తినష్టంకూడా ఎక్కువగానే ఉంది. ఫుజియాన్‌ప్రావిన్స్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. పెద్దసంఖ్యలో ఇళ్లుకూలిపోయాయి. ఈప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. ఈ వాతావరణం మరికొన్ని రోజులుంటుందని చైనా వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది.

# అయోవాలో భారీ వరదలు..నీట మునిగిన వందలాది ఇళ్లు



**న్యూయార్క్, జూన్ 23:** అమెరికాలోని అయోవా రాష్ట్రంలో దాదాపు వారం రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో చాలా కౌంటీలు జలమయమయ్యాయి. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వదిలి సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్తున్నారు. దాదాపు 4,200 మంది జీవించే రాక్‌వ్యాలీ ప్రాంతంలోని వందలాది ఇళ్లు పూర్తిగా నీట మునిగిపోయాయి. సమీపంలోని రాక్ నది పొంగిపొర్లుతోంది. ఇక్కడ చిక్కుకుపోయిన వారిని హెలికాప్టర్లు, బోట్లతో తరలిస్తున్నారు. భారీ వర్షాలపై మేయర్ కెవిన్ మాట్లాడుతూ.. శనివారంరాత్రి గంటన్నరలో నాలుగు అంగుళాల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న 21 కౌంటీల్లో విపత్తుగా గవర్నర్ కిమ్ రేనాల్డ్స్ ప్రకటించారు. సియూక్స్ కౌంటీలో ఎక్కడా వీధులు కనిపించడం లేదు. ఇక సౌత్ డకోటా రాష్ట్రంలో కూడా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విషయాన్ని గవర్నర్ క్రిస్టిన్ నొయిమ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆగ్నేయ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇక్కడ దాదాపు 18 అంగుళాల వర్షపాతం నమోదైంది. చాలావరకు జాతీయ రహదారులు జలమయమయ్యాయి. సియో క్స్ ఫాల్‌లో 7అంగుళాల వర్షపాతం కురిసింది. ప్రస్తుతం వానలు కొంచెం తగ్గుముఖంపట్టినా అప్రమత్తంగా ఉండాల్సినఅవసరముందని నొయిమ్ అభిప్రాయపడ్డారు. సోమ,మంగళవారాల్లో ఇక్కడి నదులకు భారీగా వరద రావచ్చని హెచ్చరించారు. మరోవైపు అమెరికాలోని ఇతర ప్రాంతాల్లో హీట్‌వేవ్ కొనసాగుతోంది. 1936 తర్వాత ఆస్థాయిలో వేడిని చవి చూస్తున్నారు. వాషింగ్టన్ డిసిలో 37.8డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# బీహార్‌లో వరుసగా కూలిపోతున్న వంతెనలు?

## అవినీతివల్లేనా..కుట్రకోణమా?



**పాట్నా,జూన్ 23:** బీహార్‌లో వరుసగా వంతెనలు కుప్పకూలుతున్నాయి. ఇప్పటికే రెండుబ్రిడ్జిలు పేకమేడల్లా కూలిపోగా తాజాగా తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మాణదశలో ఉన్న మరో వంతెన కూలిపోయింది. ఎలాంటిప్రాణనష్టం సంభవించలేదు. వారంరోజుల వ్యవధిలో ఇది మూడోఘటన కావడం విశేషం. రాష్ట్రగ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మోతీహారి ప్రాంతంలో 1.5 కోట్ల ఖర్చుతో 16 మీటర్ల వంతెనను నిర్మిస్తున్నారు. నిర్మాణదశలో ఉన్నఈవంతెన కూలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీపక్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ వంతెన నిర్మాణానికి గతంలో స్థానికులు అడ్డుపడ్డారు. దీనితో వారే కూల్చేసి ఉంటారా అనేకోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న సివాన్‌జిల్లాలోని గండక్ కాలువపై నిర్మించిన వంతెన భారీ శబ్దంతో మూడురోజులక్రితమే కూలిపోయింది. సుమారు 40 ఏళ్లక్రితం నిర్మించారని సరైన నిర్వహణ లేకపోవడంతోనే వంతెన కూలిపోయిందని సమాచారం. మరోవైపు అరారియా జిల్లాలో బక్రానదిపై కోట్లఖర్చుచేసి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. దీనికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేసారు. వారంరోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో మూడువంతెనలు కూలిపోవడంతో అక్కడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాద వశాత్తూ కూలిపోయాయా లేదా ఎవరైనా కూల్చివేస్తున్నారా అనేకోణంలో కూడా అధికారులు దర్యాప్తుసాగిస్తున్నారు. బీహార్‌నేతలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ ఈ వంతెనల నిర్మాణంలో అవినీతి పెచ్చుమీరి నాసిరకం సామగ్రివల్లనే కూలిపోతున్నాయన్న భావన కూడా బీహార్‌లో వ్యక్తం అవుతోంది.

# ఢిల్లీ మొత్తం నా తండ్రిముందు తలవంచింది..

## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తనయుడి సంచలన వ్యాఖ్యలు



**భోపాల్, జూన్ 23:** కేంద్రవ్యవసాయ మంత్రి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ కుమారుడు కార్తికేయసింగ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. లోక్‌సభ ఎన్నికల్లో విదిశ స్థానం నుంచి శివరాజ్ బంపర్ మెజార్టీతో విజయం సాధించడంతో ఢిల్లీమొత్తం నా తండ్రిముందు తలవంచింది అని వ్యాఖ్యలుచేసారు. తనతండ్రి సీఎంగా చాలా పాపులర్ అయిన వ్యక్తి అని ఆయన సీఎంగా లేకున్నా మరింత పాపులర్ అయ్యారన్నారు. బుద్ని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భైరందాలో జరిగిన బహిరంగసభలో కార్తికేయసింగ్‌మాట్లాడుతూ ఎన్నికల్లో తన తండ్రికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒక సందేశం పంపడంలో బుద్ని ప్రజలు అద్భుతంగా పనిచేసారని అన్నారు. అంతకు ముందు కూడా సీఎంగా మన నాయకుడు చౌహాన్ పాపులర్ వ్యక్తి. సీఎంగా లేకున్నా ఆయన మరింత పాపులర్ ఎందుకయ్యారో తెలియదు. ఇపుడు మన నాయకుడు భారీ విజయం సాధించిన తర్వాత ఈరోజు ఢిల్లీమొత్తం ఆయన ముందు తలవంచింది. అని కార్తికేయ సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీ ఆయన్ను గుర్తించిందని గౌరవించిందంటూ కేంద్రంలోని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తున్నది. కశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశంలోని టాప్ లీడర్లలో శిరాజ్‌సింగ్ చౌహాన్ కూడా ఒకరని అన్నారు. కార్తికేయ సింగ్ వ్యాఖ్యల విడియోను వివిధ పార్టీలనేతలు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో షేర్‌చేస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితు పట్వారి స్పందిస్తూ కార్తికేయసింగ్ వ్యాఖ్యలను చూస్తే బిజెపిలో అసమ్మతి భయం పెద్దనేతల తిరుగుబాటు భయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తగ్గిపోతున్నదని కుర్చీ కదిలిపోతున్నదని ఢిల్లీ భయపడుతున్నదని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి రాష్ట్రానికి నాలుగుసార్లు సీఎంగా చేసిన చౌహాన్‌ను కాదని మోహన్ యాదవ్‌ను రాష్ట్ర సీఎంగా చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కమలంపార్టీ శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మధ్యప్రదేశ్‌లోని విదిశ స్థానం కేటాయించింది. ఎన్నికల్లో ఆయన ఏకంగా 8.2 లక్షల కుపైగా భారీ ఓట్లమెజార్టీతోకాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీనితో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చౌహాన్‌కు వ్యవసాయశాఖ మంత్రి పదవి లభించింది. ఈపరిణామాలతోనే చౌహాన్‌కుమారుడు కార్తికేయసింగ్ ఈ వ్యాఖ్యలు చేసాడని పరిశీలకులు చెపుతున్నారు.

# కష్టకాలంలో మీరు చూపించినప్రేమ మరువలేను..

## వాయనాడు ప్రజలకు రాహుల్ ఉద్వేగభరితమైన లేఖ



**న్యూఢిల్లీ,జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో అటు రాయ్‌బరేలి, ఇటు వాయనాడు రెండు నియోజకవర్గాలనుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చివరకు తన కుటుంబ నియోజకవర్గం రాయ్‌బరేలినే ఎంచుకుని వాయనాడును వీడేందుకు నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇపుడు గాంధీ కుటుంబ ప్రతినిధిగా తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను వాయనాడు నుంచి పోటీకి నిలిపి రెండు నియోజకవర్గాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తనదేనని చెపుతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం ఆయన వాయనాడు ప్రజలకు ఉద్వేగభరితమైన బహిరంగ లేఖను విడుదలచేసారు. నా కష్టకాలంలో నావెన్నంటి నిలిచి నాకు ఆశ్రయం ఇచ్చి, నాకు ఒక కుటుంబాన్ని ఇచ్చిన మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో కూడా నాకు మాటలు రావడంలేదని రాహుల్ తనలేఖలో వెల్లడించారు. వాయనాడు ప్రజలంతా నాకుటుంబమేనని, ప్రతి ఒక్కరికోసం నేను నిరంతరం పోరాటంచేస్తానని అన్నారు. ప్రతినిత్యం ఒకదాని వెంట తనను సవాళ్లు వెంటాడిన తరుణంలో నాకు అండగా నిలిచిన మీకు నేను రుణం తీర్చుకోలేనని రాహుల్ అన్నారు. వాయనాడును వదిలి పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రకటించేముందు నాకళ్లు కన్నీటితో నిండిపోయాయయని ఎంతో బరువెక్కిన గుండెతో నిర్ణయం చెప్పాల్సి వచ్చిందన్నారు. 2019లో వాయనాడు సోదరసోదరీమణులతో నా మొదటి సమావేశం నాకు గుండెనిండా ఆశలు నింపిందని చెప్పిన రాహుల్ తాను ఇక్కడకు ఒక ఆగంతకునిగానే వచ్చినా తనపట్ల ఎంతో ఆదరణ ప్రేమాభిమానాలు చూపించారని పేర్కొన్నారు. తన విజయానికి వాయనాడులో భాష, మతం, ప్రాంతీయత అడ్డురాలేదని, ప్రజలంతా ఏకతాటిపై నిలిచి విజయాన్ని తెచ్చారన్నారు. కేరళను వరదలతో ముంచెత్తిన సమయంలోకూడా ప్రజలు నన్ను ఆదరించారని, ప్రాణాలు, ఆస్తులు, స్నేహితులు అందరినీ పోగొట్టుకున్నా ఆ తరుణంలోకూడా తనపట్ల ఎంతో ఆదరణ చూపించారన్నారు. మీరునాపై చల్లిన పూల వర్షాన్ని ప్రేమతో చేసుకున్న ఆలింగనాలను ఎప్పటికీ మరిచిపోనని, యువ బాలికలు తన ప్రసంగాన్ని ఎంతో సమర్థవంతంగా కేరళ భాష లోకి తర్జుమాచేసి తనకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. మిమ్మల్ని వీడివెళ్లిపోతున్నానని భావించ వద్దని, నాసోదరి ప్రియాంకగాంధీ వాద్రా మీతరఫున పార్లమెంటు ప్రతినిధిగా వస్తున్నదన్నారు.

# ఢిల్లీ హైకోర్టు స్టే ఉత్తర్వులపై సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్

**న్యూఢిల్లీ, జూన్ 23:** లిక్కర్‌పాలసీ కేసులో దిగువ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం తలుపులు తట్టారు. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు



చేయడాన్ని ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసారు. కొద్దిగంటలకే ఢిల్లీలోని తీహార్‌జైలునుంచి విడుదలవుతారని భావిస్తున్న తరుణంలోనే ఢిల్లీ హైకోర్టులు స్టే విధించడంతో ఆప్ నేతలకు షాక్ తగిలింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కేజ్రీవాల్ న్యాయవాదులు తమ పిటిషన్‌ను సోమవారమే విచారించాలని అభ్యర్థించారు. మనీలాండరింగ్ ఆరోపణలపై కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. 100 కోట్లకు పైగా ముడుపులు అందాయని, ఈ లిక్కర్‌పాలసీలో లిక్కర్ లాబీ నుంచి భారీగా ముడుపులు అందాయని కేజ్రీవాల్‌పై ఆరోపణలు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ ముడుపుల సొమ్ములను గోవా ఎన్నికలకోసం వినియోగించారని ఈడీ, సిబిఐలు ఆరోపించాయి. గత మార్చి 21వ తేదీనుంచి కేజ్రీ వాల్ జైలులోనే ఉన్నారు. అంతకుముందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్‌కూడా ఇచ్చింది. తిరిగిజూన్ 2వ తేదీ ఆయన మళ్లీ లొంగిపోయి తీహార్‌జైలుకు వెళ్లారు.

# లైంగిక వేధింపుల కేసులో ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు అరెస్టు



**బెంగళూరు, జూన్ 23:** ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు జెడి(ఎస్) ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసులో హాసన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. హాసన్ జిల్లాలోని హోలెనరసిపుర పోలీసు స్టేషన్‌లో జెడిఎస్ కార్యకర్త చేతన్.. సూరజ్ రేవణ్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు సూరజ్ రేవణ్ణను అరెస్టు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించడాన్ని ఆయన తిరస్కరించడంతో పోలీసులు సూరజ్‌ను బెంగళూరు తీసుకువచ్చారు. ఆదివారం ఆయనకు పొటెన్సీ పరీక్ష నిర్వహించనున్నారు. తనపై సూరజ్ రేవణ్ణ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు జెడిఎస్ కార్యకర్త చేతన్, మరో వ్యక్తి హోలెనరసిపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 'సూరజ్ ఫామ్ హౌస్‌లో ఈ నెల 16న నాపై లైంగికంగా దాడి చేశాడు. బదులుగా నాకు రాజకీయంగా ఎదగడానికి సాయం చేస్తానని బలవంతంగా లైంగిక దాడికి దిగాడు. ఈ ఘటన జరిగిన తర్వాత సూరజ్‌కు మెసేజ్ చేస్తే 'ఏంకాదు. అంతా సర్దుకుంటుంది' అని రిప్లై ఇచ్చాడు' అని కార్యకర్త చేతన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదుపై స్పందించిన సూరజ్, అతని స్నేహితుడు శివకుమార్ తమను బ్లాక్‌మెయిల్ చేయడానికి చేతన్, మరో వ్యక్తి అసత్య లైంగిక ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేశారని అన్నారు. చేతన్ అనే వ్యక్తి తమతో స్నేహంగా ఉంటూ ఉద్యోగం కావాలి కోరితే ఉద్యోగం కోసమనే తాను సూరజ్‌ను పరిచయం చేశానని శివకుమార్ తెలిపారు.

# వారసుడిని ప్రకటించిన బిఎస్పీ అధినేత్రి మాయావతి



**లక్నో,జూన్ 23:** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం బిఎస్పీ అధినేత్రి మాయావతి తన వారసుడిగా మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను తిరిగి నియమించారు. పార్టీ జాతీయ సమన్వయకర్త బాధ్యతలుకూడా ఆతడికి అప్పగించారు.ఆదివారం లక్నోలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ అంశం ప్రకటించారు. 2019లో సమాజ్‌వాదీ పార్టీతో తెగతెంపులు చేసుకున్న తర్వాత పార్టీ పటిష్టంపై మాయావతిదృష్టిపెట్టారు. మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బిఎస్పీ జాతీయ సమన్వ యకర్తగా నియమించారు. గత ఏడాది డిసెం బరులో తన రాజకీయ వారసుడిగా ఆతడిని ఎంపికచేసారు. కాగా ఈ ఏడాది మేనెలలో మా యావతి ఆకస్మిక నిర్ణయం తీసుకుని జాతీయ సమన్వయకర్త పదవినుంచి, వారసుడిగాను ఆకాష్ ఆనంద్‌ను తొలగించారు. రాజకీయ పరిపక్వత వచ్చేవరకూ ఆ పదవులనుంచి తొలగిస్తున్నట్లు సోషల్‌మీడియాలో ప్రకటించారు. ఈ నిర్ణయంపై బిఎస్పీ నేతలు ఆశ్చర్యపోయారు. మరోవైపు 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్పీ 10 సీట్లు దక్కించుకుంది.అయితే ఈ సారి ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోలేక పోయింది. ఈ నేపథ్యంలో మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మరోసారి జాతీయ సమన్వయకర్తగా నియమించడంతోపాటు తన వారసుడిగా కూడా మాయావతి ప్రకటించారు.

# పూర్తిస్థాయి నీటిని విడుదలచేసేంతవరకూ దీక్ష ఆగదు

## ఢిల్లీ మంత్రి అతిశీ కొనసాగిస్తున్న నిరవధిక దీక్ష

**ఢిల్లీ,జూన్ 23:** దేశ రాజధాని నగరం ఢిల్లీకి తాగునీటినివిడుదలచేసే బ్యారేజి గేట్లను హరియానా ప్రభుత్వం మూసివేసిందని ఢిల్లీ జలవనరుల మంత్రి అతిశి అన్నారు. హత్నికుండ్ బ్యారేజి నిండా నీరున్నా విడుదలచేయడంలేదని ఆరోపించారు. వాటాప్రకారం దక్కాల్సిన నీటిని విడుదల చేసేంతవరకూ నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టంచేసారు. దేశరాజధానికి హరియానానుంచి పూర్తిస్థాయిలో నీటినివిడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడితెచ్చేందుకు అతిశి చేపట్టిన దీక్ష మూడోరోజుకు చేరింది. ఢిల్లీకి అందాల్సిన నీటికంటే 100 ఎంజిడి తక్కువగా హరియాణా ప్రభుత్వం విడుదలచేస్తోంది. దీనితో సుమారు 28 లక్షలమంది ప్రజలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఢిల్లీకి రావాల్సిన తాగునీటిని విడుదలచేయాలని కోరుతూ ఆతిశీ మూడు రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. దక్షిణ ఢిల్లీలోని భోగల్‌లో



చేపట్టిన ఈ దీక్షలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా కోసం ఉత్తరప్రదేశ్, హరియాణాలపై ఢిల్లీ ఆధారపడుతోంది. వాటాప్రకారం హరియానానుంచి ఢిల్లీకి 613 ఎంజిడి నీళ్లు రావాలి. కానీ హరియానా 513 మిలియన్ గ్యాలన్లను మాత్రమే విడుదల చేస్తోందని ఆప్‌నేతలు ఆరోపిస్తున్నారు.



# లండన్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ మాల్యా వివాహం

**లండన్, జూన్ 23:** లిక్కర్ దిగ్గజంగా పేరొందిన విజయ్‌మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా వివాహం శనివారం లండన్ సమీపంలోని ఓ విలాసవంతమైన ఎస్టేట్‌లో జరిగింది. తన స్నేహితురాలు జాస్మిన్‌తో ఉంగరాలు మార్చుకుని జూనియర్ మాల్యా వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ అంశాన్ని ఆమె ఇన్‌స్టా పోస్టులో తెలిపారు. వారిద్దరి కామన్‌ఫ్రెండ్ కూడా వెడ్డింగ్ చిత్రం పోస్టుచేసారు. సన్నిహితులు మాత్రమే ఈ వివాహానాకి హాజరయ్యారు. అమెరికా నటి ఇమ్మెహార్ట్ కూడా అతిథుల్లో ఉన్నారు. ఆమె వధూవరులిద్దరికీ స్నేహితురాలు. తన వివాహంపై సిద్దార్థ్ ఇటీవలే ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. 2023లో జరిగిన హాలోవిన్ సంబరాల్లో జాస్మిన్‌కు ప్రపోజ్‌చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన చిత్రాలు జూనియర్ మాల్యా ఇన్‌స్టాలో ఉన్నాయి. వీటిలో జాస్మిన్ మాంత్రికురాలి డ్రెస్‌లో ఉండగా సిద్ధార్థ్ హాలోవిన్ పంప్‌కిన్ డ్రెస్ ధరించాడు. ఇక హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో ఉన్న లేడీవాక్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ జాస్మిన్ వివాహం జరిగింది. ఈ ఎస్టేట్‌ను విజయ్‌మాల్యా 2015లో కొనుగోలుచేసారు. అప్పట్లో దీనికి ఆయన 14 మిలియన్ డాలర్లు చెల్లించాడు. గతంలో ఈఎస్టేట్ ఎఫ్‌వన్‌రేసింగ్ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ తండ్రి ఆంటోనిపేరిట ఉండేది. మాల్యాకొనుగోలు తర్వాత దీనితో రెండేళ్లపాటు మార్పులు జరిగాయి. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్ మూడుప్రధాన భవనాలు, పలు ఔట్ హౌస్‌లు స్విమ్మింగ్ పూల్స్, టెన్నిస్ కోర్టులున్నాయి. ఇక్కడున్న గ్యారేజిలో మాల్యాకు చెందిన విలాసవంతమైన కార్లు కనిపిస్తుంటాయి. ఆయన కొనుగోలు చేసిన తర్వాత చాలామంది కళాకారులు, నిర్మాణరంగ నిపుణులు ఆభవనం సందర్శించి మార్పులు చేసినట్లు స్థానికులు చెపుతున్నారు.

# మహిళా కానిస్టేబుల్‌తో ఎఫైర్ కానిస్టేబుల్ స్థాయికి డిమోట్ అయిన డీఎస్పీ

**లక్నో, జూన్ 23:** ఓ మహిళా కానిస్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకున్న డీఎస్పీకి ఉత్తరప్రదేశ్ పోలీసులు బుద్ధిచెప్పారు. ఆతడిని కానిస్టేబుల్ స్థాయికి డిమోట్‌చేస్తూ ఆదేశాలు జారీచేసారు. అయితే మహిళా కానిస్టేబుల్‌తోపాటు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన మూడేళ్ల తర్వాత ఇదంతా జరగడం గమనార్హం. కృపాశథంకర్ కనౌజియా కానిస్టేబుల్‌స్థాయినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ డీఎస్పీస్థాయికి ఎదిగాడు. కాగా 2021లో ఉన్నవ్‌లోనిబిఘాపూర్‌లో సర్కిల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించేవారు. ఆసమయంలో కుటుంబ కారణాలు చెప్పి లీవ్‌పెట్టారు. ఇంటికి వెళ్లడానికి బదులు ఓ మహిళా కానిస్టేబుల్‌తో కలిసి కాన్పూర్‌లోని హోటల్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో వ్యక్తిగత అధికారిక ఫోన్లను స్విచాఫ్‌చేసాడు. దీనితోభర్త ఇంటికి రాకపోగా ఫోన్లు కలవకపోవడంతో ఏం జరిగిందోనని భయపడిపోయిన ఆతని భార్య జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. అయితే ఫోన్ లొకేషన్ ఆధారంగా కాన్పూర్‌లోని ఒక హోటల్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవాక్కయ్యారు. మహిళా కానిస్టేబు



ల్‌తో ఏకాంతంగా గడుపుతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఉన్నతాధికారి మహిళా కానిస్టేబుల్‌తో ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు విచారణకు ఆదేశించారు. సీసీటీవీ ఫుటేజితోపాటు ఇతర ఆధారాలు సేకరించిన అధికారులు అతడిపై క్రమశిక్షణా రాహిత్యం కింద కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా డీఎస్పీగా ఉన్న అతడిని గోరఖ్‌పూర్‌లోని 26వ ప్రావిన్షియల్ ఆర్మ్‌డ్ కానిస్టేబులరీ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా డిమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

# మంత్రి విజయ్‌వర్గియా అనుచరునిపై కాల్పులు

**ఇండోర్, జూన్ 23:** ఇండోర్‌లో బిజెపి నాయకుడిపై దుండగులు కాల్పులుజరిపారు. మరణించిన మోను కల్యాణె అనే నేత కేబినెట్‌మంత్రి కైలాష్ విజయ్‌వర్గియ సహాయకుడుగా ఉన్నారు. అత్యంత సన్నిహితుడు కూడా. ఎంజిరోడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిమన్‌బాగ్ కూడలివద్ద నిందితులు అర్థరాత్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. బిజెపినేత హత్యానంతరం ఘటనాస్థలానికి పెద్ద ఎత్తున బిజెపి నేతలు చేరారు. ఈ వ్యవహారం అంతా పాతకక్షలేనని చెపుతున్నారు. నిందితుడిని పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసేందుకు పలుచోట్ల దాడులునిర్వహిస్తున్నారు. మరణించినమోను కళ్యాణే భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు. అసెంబ్లీ ఎన్నికల్లో గోలుశుక్లా కైలాష్ విజయ్ వర్గియాలకోసం పనిచేసారు. మోను బిజెపి ప్రతి కార్యక్రమం లోనూ ఉండేవాడు. ఇంటిపక్కనే ఉంటున్న దుండగులు ఆతడిని హత్య చేసినట్లు చెపుతున్నారు. మోను ప్రతి ఏటా కుంకుమ యాత్రకు వెళ్లేవాడు. ఈ ఉదయం కూడా కుంకమ యాత్ర జరిగింది. మోను యాత్రకోసం రాత్రిపూట బ్యానర్లు, పోస్టర్లు అంటించారు. రాత్రి మూడు గంటల సమయంలో ఇద్దరు దుండగులు అతి సమీపంనుంచి కాల్పులు జరిపారని తెలుస్తోంది. హత్యవెనుక చిమన్‌బాగ్ ఉషా ఫటక్‌కు చెందిన పియూష్, అర్జున్‌పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం వీరిద్దరూ పరారీలో ఉన్నారు. వారి ఆచూకీకోసం పోలీసులు పలుచోట్ల దాడులు చేస్తున్నారు. నిందితులు పలుచోట్ల కాల్పులు జరిపితే వాటిలో ఒకటి మోనుకు తగిలింది. ఘటనానంతరం ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.





# ఎన్టీఆర్ 'దేవర'కు బాలీవుడ్ కొరియోగ్రాఫర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'దేవర'లో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టన్ కొరియోగ్రఫీ చేయనున్న కొత్తపాట చిత్రీకరణ కోసం టీమ్ థాయిలాండ్ వెళ్లింది. పఠాన్, వార్, ఫైటర్ వంటి చిత్రాల్లో అద్భుతమైన స్టెప్స్‌ను కంపోజ్ చేసిన కొరియోగ్రాఫర్‌గా బాస్కో మార్టిన్‌కు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ దేవర చిత్రానికి పనిచేయడంపై బాస్కో ఎగ్జయిట్ అయ్యారు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోను షేర్ చేయటం ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాస్కో షేర్ చేసిన ఆ ఫోటోలో ఫ్రెష్ లుక్‌తో ఉన్న ఎన్టీఆర్‌ను చూడొచ్చు. ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభను బాస్కో కొనియాడారు. ఇటీవల 'ఫియర్ సాంగ్'ను రిలీజ్ చేయటం ద్వారా ఫిల్మ్ మేకర్స్ 'దేవర' మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర పార్ట్-1ను తెలుగు తమిళ, హిందీ, మలయాళ, కన్న భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్‌టామ్ చాకో, నరైన్ కీలకపాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




# 'రేవు' పార్టీలో హేమాహేమీలు

## మురళీమోహన్, ఆర్జీవి, అనన్య నాగళ్ల సందడి

వంశీరామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఇందులో గురుతేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉద్భవ్, లీలావెంకటేష్ కొమ్మూరి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి నిర్మిస్తున్నారు. నవీన్ పారుపల్లి సమర్పకులుగా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్టు పర్వతనేని రాంబాబు, సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'రేవు' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ టీమ్ ఫ్యాషన్ షో, స్పెషల్ పార్టీ నిర్వహిస్తున్నారు. ఈ పార్టీలో చిత్ర బృందంతోపాటు మురళీమోహన్, ఆర్జీవి, అనన్య నాగళ్ల, సంపత్ నంది, ఉత్తేజ్ గెస్టులుగా పాల్గొని సందడి చేశారు.

మురళీమోహన్ మాట్లాడుతూ.. రేవుల దగ్గర జీవనం గడిపే మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారులు వారి శ్రమను దోచుకుంటారు. మత్స్యకారుల ఇబ్బందుల నేపథ్యంతో ఈ సినిమా చేయడం మంచి ప్రయత్నమని అన్నారు. స్టార్స్ ఉన్న సినిమా హిట్ అవ్వడం కంటే కొత్త వాళ్లతో చేసిన సినిమా హిట్ అయితే ఆ కిక్కే వేరు. ఆ సంతోషం పర్వతనేని రాంబాబు గారికి, ప్రభు గారికి ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లి గారికి దక్కాలని కోరుకుంటున్నానని అన్నారు.

దర్శకుడు ఆర్జీవి మాట్లాడుతూ.. నేను విజయవాడలో ఉన్నప్పుడు మచిలీపట్నం రేవుకు వెళ్లేవాడిని. అయితే అక్కడ మత్స్యకారుల బాధలు చూసేందుకు కాదు.. అక్కడ చేపలు అమ్మే వారిని చూసేందుకు. రేవు సినిమా టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మత్స్యకారుల జీవితాలు, వారి లైఫ్‌లో జరిగే ఈవెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారని అనుకుంటున్నారు.ఈ మూవీ టీమ్ అందరికీ నా కంగ్రాట్స్. రేవు సినిమా గ్రేట్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. రేవు సినిమా గురించి చాలా ఎగ్జయిటింగ్ విషయాలు వింటున్నా. ఈరోజు ఇలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రేవు సినిమా పార్టీ చేసుకోవడం, ఈ ఈవెంట్‌లో నేను పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. సంపత్ నంది మాట్లాడుతూ.. నిర్మాత డాక్టర్ మురళీ గింజుపల్లి నాకు క్లాస్‌మేట్. ఆయన నిర్మాతగా మారడం చాలా సంతోషంగా ఉంది. రేవు సినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.





# కాశ్మీర్‌లో 'మిస్టర్ బచ్చన్' సాంగ్ షూట్

మాస్ మహారాజ రవితేజ, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రస్తుతం బ్యూటీఫుల్ కాశ్మీర్ వ్యాలీలో టీం సాంగ్ షూట్ జరుపుకుంటుంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90శాతం షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయేట్‌ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్‌లో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న మిస్టర్ బచ్చన్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

## సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా

# 'ప్రణయ గోదారి' సాంగ్ విడుదల

పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రణయ గోదారి అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో ప్రముఖ కమేడియన్ అలీ ఫ్యామిలీ నుంచి వచ్చిన నటుడు సదన్, ప్రియాంక ప్రసాద్, సునీల్ రావినూతల, పృథ్వీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా పారమళ్ల లింగయ్య ఈ 'ప్రణయ గోదారి' చిత్రాన్ని నిర్మిస్తున్నారు.తాజాగా ఈ మూవీలో నుంచి ఫీల్‌గుడ్ సాంగ్ లాంచ్ చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా ఈ సాంగ్ లాంచ్ చేశారు. కలలో.. కలలో అంటూ సాగిపోతున్న ఈ ప్రేమ గీతంలో లవ్ బీట్ అదిరిపోయిందని చెప్పుకోవాలి. ఈ సాంగ్ లాంచ్ చేసిన కోటి మాట్లాడుతూ ప్రణయ గోదావరి నుంచి ఈ సాంగ్ చూస్తుంటే ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతుందని, అన్ని వర్గాల ఆడియన్స్ మెచ్చేలా ఈ సాంగ్ షూట్ చేశారని అన్నారు చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# సన్నిడియోల్, గోపీచంద్ మలినేని బిగ్గెస్ట్ యాక్షన్ మూవీ ప్రారంభం

యాక్షన్ సూపర్‌స్టార్ సన్నీ డియోల్, డైనమిక్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎక్స్‌ట్రావాగాంజా ఎస్‌డిజిఎం ఇటీవలే గ్రాండ్ లాంచ్ అయింది. అఫీషియల్‌గా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం అయింది. మూవీ నెరేటింగ్‌లో కీలకంగా ఉండే కొన్ని సన్నివేశాలు షూట్ చేయడం ద్వారా మూవీ యూనిట్ మొదటి షెడ్యూల్‌ను ప్రారంభించింది. సన్నీ డియోల్ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టడంలో పాపులర్. బలమైన భావోద్వేగ కథనాలతో ఇంటెన్స్ యాక్షన్‌ను అద్భుతంగా బ్లెండ్ చేయగల డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో జట్టుకట్టారు. సయామిఖేర్, రెజీనా కసాండ్రా ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని గ్రాండ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

# శివరాజ్ కుమార్, కార్తీక్ అద్వైత్ బైలింగ్వల్ మూవీ

కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ 'హాట్రిక్ హీరో', కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సౌత్ ఇండియాలో బిజియస్ట్ యాక్టర్స్‌లో ఒకరు. లీడ్ రోల్స్‌తో పాటు జైలర్, కెప్టెన్ మిల్లర్, ఇతర ప్రముఖ చిత్రాలలో ప్రత్యేక పాత్రలు చేయడంలో శివన్న పాపులర్. నిన్న శ్రీమతి గీతా శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శివరాజ్ కుమార్ నెక్స్ట్ మువీని అఫీషియల్‌గా విడుదల చేశారు. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్‌ని కార్తీక్ అద్వైత్ దర్శకత్వంలో పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పరణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు.

కార్తీక్ అద్వైత్ గతంలో విక్రమ్ ప్రభుతో 'పాయిమ్ ఒలి నీ యెనక్కు' తమిళ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో శాండల్‌వుడ్‌లోకి అడుగు పెట్టారు. ఇది అతనికి సెకెండ్ డైరెక్షన్ వెంచర్.

ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు వున్నాయి. స్క్రిప్ట్‌వర్క్ పూర్తయింది. అఫీషియల్ లాంచ్ వేడుక ఆగస్ట్‌లో వుంటుంది. తెలుగు చిత్రపరిశ్రమలో విజయవంతమైన చిత్రలతో మంచి పేరుతెచ్చుకున్న నిర్మాత ఎస్ఎన్ రెడ్డి ఈ బైలింగ్వల్ వెంచర్ కోసం సుధీర్ పి.తో కొలబరేట్ అవుతున్నారు.

ఎన్ఎన్ రెడ్డి రీసెంట్ ప్రాజెక్ట్ 'జీబ్రా' తెలుగు కన్నడ రెండింటిలోనూ విడుదల కానుంది. ఈ ఫిల్మ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



# 'మధురం' టీజర్ విడుదల



యంగ్ హీరో ఉదయ్ రాజ్ హీరోగా స్టన్నింగ్ బ్యూటీ వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో టేస్ట్‌ఫుల్ ప్రొడ్యూసర్ యం. బంగార్రాజు నిర్మిస్తున్న చిత్రం 'మధురం'. ఎ మెమొరబుల్ లవ్ అనేది టాగ్‌లైన్. టీనేజ్ ప్రేమకథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని.. సెన్సార్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. కాగా చిత్రం టీజర్‌ను రెటిరో స్టార్ నితిన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో ఉదయ్‌రాజ్, దర్శకుడు రాజేష్ చికిలే, నిర్మాత బంగార్రాజు, ప్రొడక్షన్ మేనేజర్స్ వర్మ, టోనీ పాల్గొన్నారు. అనంతరం నితిన్ మాట్లాడుతూ మధురం టీజర్ లాంచ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. టీజర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. డెఫినెట్‌గా మంచి హిట్ అవుతుంది. స్వీట్, ఇన్నోసెంట్, ఒక జెన్యూన్‌గావుంది. ఈ సినిమా హిట్ అయి టీం అందరికి మంచి బ్రేక్ రావాలి. నిర్మాత బంగార్రాజు, దర్శకుడు రాజేష్,హీరో ఉదయ్ అండ్ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు. హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ ఒక హనుమంతుడు రూపంలో వచ్చి మా సినిమా టీజర్ రిలీజ్ చేసిన నిత్‌గారికి చాలా థాంక్స్, అడగ్గానే ఆయన టీజర్ రిలీజ్ చేయడం మా సినిమాకి కొండంత బలాన్నిచ్చిందన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత బంగార్రాజుగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా క్లీన్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుందన్నారు. చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ 1990 నేపథ్యంలో జరిగే టీన్ లౌవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్లకు కట్టినట్లు చూపిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్, కాలేజ్ డేస్ గుర్తుకు వచ్చేలా ఈ మూవీ ఉంటుందన్నారు. నిర్మాత బంగార్రాజు మాట్లాడుతూ మా మధురం సినిమా టీజర్ లాంచ్ చేసిన నితిన్ గారికి నా హార్ట్‌ఫుల్ థాంక్స్. రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. సినిమా అంతా కంప్లీట్ అయింది.అతి త్వరలోనే సినిమా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

# 'తండేల్' వైజాగ్ షెడ్యూల్ పూర్తి

యువసామ్రాట్ నాగచైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'తండేల్' వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్ పూర్తిచేసుకుంది. నిజజీవిత సంఘటనల నుంచి ప్రేరణ పొందిన 'తండేల్' మునుపెన్నడూ చూడని లవ్‌స్టోరీ. నాగచైతన్య, సాయిపల్లవితో పాటు ఇతర కీలక నటీనటులు పాల్గొన్న ఇటీవలే ముగిసిన షెడ్యూల్ ఈ చిత్రానికి కీలకమైంది. ఇందులో చాలా ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నాగ చైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు. దర్శకుడు చందూ మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, ప్రాంతీయ యాస ప్రామాణికంగా ఉండేలా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా మ్యూజికల్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందివ్వబోతోంది. మేకర్స్ త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు.



# జెల్ మాస్క్ వేద్దామా ?



**అలసిపోయిన ముఖం తిరిగి జీవం పుంజుకోవాలంటే తగిన పోషణ అందించాల్సిందే! అది చిటికెలో పూర్తవుతుందని 'మాస్క్'ను ఆశ్రయిస్తుంటాం** కూడా. ఆ ఖర్చు తగ్గిస్తూ ఇంట్లోనే కొన్నింటిని ప్రయత్నించొచ్చని తెలుసా? అవేంటంటే.

- ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి మేలని అవిసెలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకునేవారు ఎక్కువే. అయితే ఇవి అందానికీ చేసే మేలెంతో. రెండు కప్పుల నీటికి పావుకప్పు అవి సెలను చేర్చి మరిగించండి. జెల్‌లా అయ్యాక దింపేసి చల్లారనివ్వాలి. జెల్‌ని వడకట్టి, ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే సరి. ఇది చర్మానికి తేమను అందించడమే కాదు, ముడతలు, గీతలనూ దరిచేరనీయదు. కొల్లాజెన్ ఉత్పత్తినీ పెంచుతుంది. ఈ జెల్‌ని ఒకసారి చేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటే నెలరోజులు ఉంటుంది.
- స్పూను కలబంద గుజ్జుకు రెండు టేబుల్ స్పూన్ల మిల్క్ క్రీమ్. చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మాస్క్ చర్మానికి పోషణనివ్వడంతోపాటు ఆరోగ్యంగా కనిపించేలానూ చేస్తుంది. అలర్జీలు, ఎరుపెక్కడం నుంచీ కాపాడుతుంది.
- 30 దాటాయో లేదో చర్మం నిర్జీవంగా మారడం, చర్మరంధ్రాలు పెద్దవిగా కనిపించడం సహజమే కదూ! అవి తగ్గి, యవ్వనవంతమైన లుక్ కావాలంటే.. గుడ్డ తెల్లసొనకు రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి, బాగా గిలకొట్టాలి. ఆపై ముఖానికి వేసి, పావుగంటయ్యాక కడిగేస్తే సరి.

# సేవాయజ్ఞం వైపు అడుగులు వేస్తూ..



**నాకు నీడలేదు.. నా అన్నవాళ్లు లేరు.. ఈ మాటలు ఎవరినోటా వినకూడదనుకున్నారు. డాక్టర్ గీత, థామస్‌రెడ్డిలు. వాళ్లది ఒకటే ఆలోచన, ఒకటే ఆశయం.. అదే సేవాపథం. 23 ఏళ్లుగా లక్షల మంది అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వీరు.. మనకీ సేవామార్గంలో నడిచే అవకాశం కల్పిస్తున్నారు. ఈ సేవాయజ్ఞం వైపు ఎందుకు అడుగులు వేశారో డాక్టర్ గీత గూర్చి తెలుసుకుందాం..**

చిన్నప్పటి జ్ఞాపకాలు మనసులో చెరగని ముద్రవేస్తాయి కదా! అలాంటి ఒక జ్ఞాపకమే నన్ను సేవవైపు నడిపించింది. మాది కర్నూలు. నాన్న బాలరెడ్డి సైనికోద్యోగి. అమ్మ ఆనందమ్మ. దేశానికి సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని నమ్మేవారు నాన్న. ఆయన ఆలోచనలు నన్నూ ప్రభావితం చేశాయి. నేను చదివే స్కూల్లో మమ్మల్ని దగ్గర్లోని గ్రామాలకు తీసుకెళ్లేవారు. అలా ఓసారి మారుమూల గ్రామానికి వెళ్లినప్పుడు ఓ పూరిగుడిసెలో నాకంటే చిన్నగా ఉన్న ఓ అమ్మాయి ఒక్కతే జ్వరంతో ఏడవడం చేశా. నేనూ, నా ఫ్రెండ్స్ ఆ పాపకి నయమయ్యేంతవరకూ ఉండి, తోచిన సాయం చేశాం. కాస్త కోలుకున్నాక.. మా అమ్మానాన్నలు కూలికి వెళ్లారని చెప్పిందా పాప. గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి, వైద్య సదుపాయాల లేమి ఆ వయసులో నన్ను చాలా బాధ పెట్టాయి. పెద్దయ్యాక డాక్టరవ్వాలని, ఇలాంటి పేదల కష్టాలు తీర్చాలని అప్పుడే నిర్ణయించుకున్నా. బెంగళూరులో ఎంబిబిఎస్ చదువుతున్న సమయంలో మదర్‌థెరిసాతో మాట్లాడే అవకాశం వచ్చింది. పదిమందికి సేవలందించడంలోనే సంతృప్తిని వెతుక్కోవాలని అన్న ఆమె మాటలు మనసులో అస్పష్టంగా ఉన్న నా లక్ష్యాన్ని సంకల్పంగా మార్చాయి. పదిహేడేళ్ల వయసులోనే స్నేహితులతో కలిసి చందాలేసుకుని మా పరిసర గ్రామాల్లోని పేద పిల్లలకు పుస్తకాలు అందించేదాన్ని. మెడిసిన్ అవ్వగానే పేదలకు వైద్య సేవలందించడం మొదలుపెట్టా. అప్పుడే థామస్‌రెడ్డి చిత్తా నాకు పరిచయమయ్యారు. అప్పటికే ఆయన సేవామార్గంలో ఉన్నారు. ఇద్దరి ఆలోచనలూ ఒకటే కావడంతో 2002లో పోరుమామిళ్లలో 'ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ (ఎఫ్‌సిఎన్) అనే సంస్థని స్థాపించాం. అప్పటికి మాకు వివాహం కాలేదు. ఆనీ ఒక్కటైతే.. ఇంకా ఎక్కువమందికి సేవ చేయొచ్చని భావించి పెళ్లి చేసుకున్నాం. చిన్నారులు, అనాథలు, దివ్యాంగులు, వృద్ధులూ ఇలా ఎవరూ లేని అభాగ్యులను అక్కున చేర్చుకున్నాం. వాళ్లలో చిన్నారులకు మంచి చదువునిస్తే వారి జీవితాలు బాగుపడతాయని ఓ పాఠశాలను స్థాపించి ఆ ఖర్చంతా మేమే చూసుకునేవాళ్లం.

ఆ పిల్లలకు ఏటా 40 వేల పుస్తకాలు, 1500 స్కూల్ బ్యాగులతోపాటు పాఠశాలలో గ్రంథాలయాన్నీ నిర్వహించేవాళ్లం.

**ఉచితంగా శస్త్ర చికిత్సలు...** వైకల్యంతో బాధపడుతున్న ఓ పెద్దాయన్ని తీసుకొచ్చాడు వాళ్ల అబ్బాయి. తనకే పూట గడవడం కష్టంగా ఉందనీ, తండ్రిని చూసుకొనే ఓపిక లేదని చెప్పినప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి. అంతవరకూ చిన్నారులపైనే ఎక్కువగా దృష్టిపెట్టిన మేం పెద్దలకోసం 2019లో హైదరాబాద్‌లోని షాద్‌నగర్‌లో ఆరున్నరెకరాల స్థలంలో 'ఎఫ్‌సిఎన్ హోం'ని స్థాపించాం. పెద్దవాళ్లు మాకెవరూ లేరు అనే చింతతో కాలం వెళ్లదీయకుండా.. చుట్టూ




ఉన్నవాళ్లంతా మనవాళ్లే అనే ధైర్యంతో బతికేట్టు ఆ సంస్థని తీర్చిదిద్దాం. ప్రస్తుతం మా సంస్థలో 50 మందికిపైగా పెద్దవాళ్లు ఉన్నారు. ఇక్కడి వరకూ రాలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థికసాయం చేస్తున్నాం. హైస్కూల్, కళాశాల చదివే ఆడపిల్లల్లో లేడీస్ హెల్త్ పేరిట పుస్తకాలతో లైంగిక విజ్ఞానం అందజేస్తున్నాం. ఒంటరి మహిళలకు ఆడపిల్లల్లో లేడీస్ హెల్త్ పేరిట పుస్తకాలతో లైంగిక విజ్ఞానం అందజేస్తున్నాం. ఒంటరి మహిళలకు శిక్షణనిచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తూ, వాళ్లు స్వతంత్రంగా ఉండేలా ఉండేలా చేస్తున్నాం. ముఖ్యంగా గ్రహణం మొర్రి, గ్రహణశూల బాధితులకు ప్రతి నెలా క్యాంపులు నిర్వహించి జీఎస్ఆర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. ఇప్పటి వరకూ 2,000 మందికి ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించాం.

# నూనె పీల్చని జొన్న మురుకులు



**మురుకులు ఎంతో మంది ఎన్నోరకాలుగా చేస్తారు. బియ్యప్పిండి, మినప్పిండి, పెసర పిండి..** ఇలా చాలా వైరైటీలు ఉన్నాయి. వేటికవే బాగుంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది కదా అని..నేనలా ప్రయత్నించి చూశాను. చక్కగా కదిరాయి.

చాలా సులువు కూడా. ఎలా చేయలంటే జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగ పొడి, వాము, పచ్చిమర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి.. కొన్ని నీళ్లతో పిండి కలిపి..కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకవోఆలి.ఇవి రుచిగానూ ఉంటాయి. నూనె కూడా ఎక్కువ పీల్చవు. మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు, ఒక కప్పు వేరుశన గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమిర్చి అవసరమౌతాయి.

వేరుశనగ గుళ్లను వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే వాటిల్లో ఉండే ప్రిజర్వేటివ్స్ వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి ఇవెంతో ఉపశమనం కలిగిస్తాయి. మా పిల్లలూ, మనవరాళ్లే కాదు. వాళ్ల స్నేహితులు కూడా నేను చేసేఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటుంటే. నేను కూడా సంతోషంగా మళ్లీ మళ్లీ చేస్తుంటాను. ఈ జొన్నమురుకులు మీరూ ఒకసారి చేసి చూడండి.

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలింది. కొంతమంది తల్లిదండ్రులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేట ప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట.



# కమలాలతో కళాఖండాలు!

చల్లగా హాయ్ హాయ్ అనిపించాలంటే.. ఇంట్లో కమలాపండ్లు ఉండాల్సిందే. ఆ తొనలు తిని లేదా జ్యూస్ తాగి సేదతీరొచ్చు. ఆ సంగతలా ఉంచితే.. మనలో కాస్తంత కళాహృదయం ఉందనుకోండి. కమలాతొనలతో ఇలా కళాఖండాలు కూడా చేయొచ్చు.



















## చెలి చిట్కా

భోజనం చేసిన తర్వాత ఒక పచ్చి క్యారెట్ తినడంవలన నోటి నుంచి దుర్వాసనరాదు. దంతక్షయం చిగుళ్లవాపు వంటిరోగాల నుంచి రక్షిస్తుంది.

# వాస్తవం

ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తినన పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణం యమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు, వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉన్న ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి.



ఆధ్యాత్మికం

# పనిని పద్ధతిగా చేద్దాం !

**ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం** ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు. ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అని పిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం. మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం.



ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు. ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి.

# పుస్తకాలకు అట్టలేస్తున్నారా ?

**పిల్లలకు స్కూళ్లు ప్రారంభమవుతాయి. అన్నీ సమ కూర్చడం మొదలుపెట్టాలి కదూ !** వాటిల్లో పుస్తకాలు జాగ్రత్తగా ఉండటానికి వేసే అట్టలొకటి. చిన్నగానే కనిపిస్తుంది కానీ.. పూర్తయ్యేసరికి వెన్నునొప్పి ఖాయం. దాన్నీ సులువు చేస్తూ కొన్ని అమరికలొచ్చాయి. పుస్తకానికి సరిపోయేంత కవర్ తీసుకోవడం, మలవడానికి అనువుగా కత్తిరించుకోవడం, పిన్నులు కొట్టడం అబ్బబ్బా ఎంత పనో. ఇదంతా లేకుండా కేవలం ముడిచేస్తే సరిపోయేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే, రెడీ టూ యూజ్ బుక్ కవర్స్ తెచ్చుకోండి. పుస్తకాన్ని పెట్టి, మడిచి, పిన్నులు కొట్టుకుంటే చాలు.





కొన్నింటికి ఆ శ్రమ కూడా లేకుండా అతికించుకునే వీలూ ఉంది.

# ప్రపంచంలో ఒకే ఒక్కడు

## చరిత్ర సృష్టించిన కమ్మిన్స్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్ పేసర్, టెస్టు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ సరికొత్త రికార్డు సృష్టించాడు. టీ 20 ప్రపంచ కప్‌లో రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డుల కెక్కాడు. టీ 20 వరల్డ్‌కప్-2024లో భాగంగా కింగ్‌స్టౌన్ వేదికగా ఆదివారం ఆఫ్గనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్ ఈ అరుదైన ఘనతను తన పేరిట లిచంచుకున్నాడు. తొలుత 18వ ఓవర్ వేసిన కమ్మిన్స్ ఆఖరి బంతికి ఆఫ్గనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మళ్లీ 20 ఓవర్ వేసిన కమ్మిన్స్ వరుస బంతుల్లో కరీం జనత్, గుల్బాదిన్ నైబ్‌లను ఔట్ చేసి హ్యాక్రటిక్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు అంతకు ముందుకు ఇదే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్లఓనూ కమ్మిన్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో వరల్డ్ కప్ చరిత్రలోనే రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్న రికార్డు క్రియేట్ చేశాడు. అదే విధంగా మరికొన్ని రికార్డులను కూడా కమ్మిన్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ 20ల్లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ నిలిచాడు. ఇప్పటి వరకూ ఈ ఘనత ఎవరీ సాధ్యం కాలేదు. అంతర్జాతీయ టీ 20ల్లో రెండు సార్లు హ్యాట్రిక్ వికెట్టు పడగొటిట్న ఐదో బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డులకెక్కాడు. ఈ జాబితాలో లసిత్ మలింగ్ (శ్రీలంక), టిమ్ సౌతీ (న్యూజిలాండ్), మార్క్ పావ్లోనిక్ (సెర్బియా), వసీం అబ్బాస్ (మాల్టా), పట్ కమ్మిన్స్ (ఆస్టేలియా) ఉన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన సుమిత్ నగాల్



**ఢిల్లీ:** ఇండియా టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. మెన్స్ సింగిల్స్‌లో అతను బరిలోకి దిగనున్నాడు. గత ఏడాది కాలంగా మంచి ఫామ్‌తో వరుస విజయాలు సాధించిన నగాల్ ప్రపంచ ర్యాఇంకింగ్స్‌లో 71వ స్థానానికి ఎగబాకాడు. రెండు ఛాలెంజర్స్ టైటిల్స్ గెలవడంతో పాటు, ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించి రెండో రౌండ్ వరకూ చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో బోపన్న ప్రస్తుతం టాప్-10లో ఉండటంతో తన భాగస్వామిని ఎంచుకునే అవకాశం అతనికి కలిగింది.
ఈ నెల ఆరంభంలో హీల్ బ్రోన్ ఛాలెంజర్ టోర్నీ నెగ్గి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపి) సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ 71వ ర్యాంక్ సాధించడంతో పారిస్ బెర్త్ లభించింది. టోక్యో ఒలింపిక్స్‌లో ఆడిన నగాల్ రెండోసారి విశ్వ క్రీడల బరిలో నిలవనున్నాడు.

# భారత్ వరల్డ్ కప్ ట్రోఫీకి 11 యేళ్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్డ్ కప్ టోఫ్రీని దక్కించుకునేందుకు టీమిండియా పట్టుదలతో నిరీక్షిస్తూ ఉంది. చివరి సారిగా ఐసీసీ వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడి జూన్ 23వ తేదీ ఆదివారం నాటికి 11 ఏళ్లు పూర్తయింది. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించిన టీమిండియా 5వ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆతర్వాత పలు వన్డే, టీ 20లు ఆడిన టీమిండయా 11 ఏళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ వెంట్లలో ఛాంపియన్‌గా నిలవలేకపోయింది. 2014 టీ 20 ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 వన్డే వరల్డ్ కప్ టోర్నీల్లో ఫైనల్ వరకూ చేరినప్పటికీ తుది పోరులో ఓడి రన్న రప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా ప్రస్తుత టీ 20 ప్రపంచ కప్-2024, షెడ్యూల్ 9లో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది. సూపర్-8లో తాగాజా బాంగ్లాదేశ్‌పై నెట్టి సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. ఈ టోర్నీలో సెమీస్ చేరడంతో పాటు, ట్రోఫీ కూడా సాధిస్తుందనే ఆశతో యావత్ భారత్ ఎదురు చూస్తోంది.

# వరల్డ్ కప్‌లో పెను సంచలనం

**ఆసిస్‌పై ఆఫ్ఘాన్ ఘన విజయం**

**21 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు**



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఆఫ్గనిస్థాన్ పెను సంచలనం సృష్టించింది. సూపర్-8లో ఆస్ట్రేలియాపై హ్యాట్రిక్‌తో ఘన విజయం సాధించింది. దీంతో ఆఫ్గనిస్థాన్ వరల్డ్ కప్ సెమీస్ రేసులో నిలిచింది. కింగ్‌స్టన్ వేదికగా ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో గెలుపొంది సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొంది. ఆఫ్గనిస్థాన్ నిర్దేశించిన 149 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో 19.2 ఓవర్లలో 127 పరుగులకే ఆస్ట్రేలియా ఆలౌట్‌తో కుప్పకూలింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ మినహా మిగిలిన బ్యాటర్లంతా ఘోరంగా విఫలమయ్యారు.
తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఒక్క పరుగు కూడా చేయకుండా వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 12 పరుగులతోనే ఆఫ్గన్ బౌలర్ నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఇక కాసేపటికే మరో ఓపెనర్ డేవిడ్ వర్నార్ 8 బంతుల్లో 3 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఈ సమయంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్ నిలబడ్డాడు. ఓ దశలో క్రీజులో మాక్స్‌వెల్ ఉన్నప్పుడు ఆస్ట్రేలియాదే విజయమని అంతా భావించారు. కానీ మరో ఎండ్‌లో అతడికి సహకారం అందించే బ్యాటర్లే కరవయ్యారు. మార్కస్ స్టోయినిస్ 17 బంతుల్లో 11 పరుగులు, టిమ్ డేవిడ్ 4 బంతుల్లో 2 పరులతో వెనువెంటనే ఔటయ్యారు.
ఇక గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఒంటరి పోరాటంతో 41 బంతుల్లో 59 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో ఒక్కడే రాణించాడు. అయితే 14.4 ఓవర్ల వద్ద మ్యాక్స్‌వెల్‌ను ఆఫ్గన్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ నైబ్ చేతిలో ఔటవడం వల్ల ఆఫ్గనిస్థాన్ ఆశలు చిగురించారు. ఇక మాథ్యూవేడ్ 7 బంతుల్లో 5 పరుగులు, పాట్ కమిన్స్ 9 బంతుల్లో 3 పరుగులు, ఆస్టన్ ఏగర్ 5 బంతులోన 2 పరుగులు, అజమ్ జంపా 7 బంతుల్లో 9 పరుగులతో ఆఫ్గనిస్థాన్ బౌలర్ల చేతిలో వెలివియన్‌కు వెళ్లారు. ఆఫ్గన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ 4 వికెట్లతో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్గనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ 60 పరుగులు, ఇబ్రహీమ్ జర్దాన్ 51 పరుగులతో హాఫ్ సెంచరీలు కొట్టారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 15.5 ఓవర్లలో 118 పరుగులు జోడించారు. ఈ లెక్కన ఆఫ్గన్ స్కోర్ 170 పరుగులు దాటాల్సి ఉంది. కానీ చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు పుంజుకున్నారు. కమిన్స్ హ్యాట్రిక్‌తో ఆఫ్గన్‌ను దెబ్బకొట్టాడు. దీంతో 148 పరుగలకే పరిమితమైంది. కాగా సూపర్-8 తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన ఆఫ్గనిస్థాన్ ఈ మ్యాచ్‌తో సెమీ ఫైనల్ రేసులో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఒకదాంట్లో ఓటమి, మరొకటి గెలుపుతో ఆఫ్గన్ 2 పాయింట్లతో ఉంది. ఇక బంగ్లాదేశ్ మ్యాచ్‌లో భారీ తేడాతో విజయం సాధించినా, భారత్‌పై ఆస్ట్రేలియా ఓడినా ఆఫ్గనిస్థాన్ సెమీస్‌కు దూసుకొచ్చింది. తాజా ఓటమితో ఆస్ట్రేలియా సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.






# వన్డేలో భారత్ క్లీన్ స్వీప్

**మూడో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విక్టరీ**

**3-0 ఆధిక్యంతో సిరీస్ కైవసం**

**దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించిన టీమిండియా అమ్మాయిలు**

**ఢిల్లీ:** సొంత గడ్డపై రెచ్చిపోయి అదరగొట్టిన భారత మహిళా జట్టు మూడో వన్డేలో దక్షిణాఫ్రికాపై భారీ విజయం సాధించింది. దీంతో 3-0 ఆధిక్యంతో ఈ సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు వన్డేలలో క్లీన్ స్వీప్ చేసి దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 40.4 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో హర్మన్ ప్రీత్ సేన గెలిచింది. సఫారీలు నిర్ధేశించిన 215 పరుగుల లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన 83 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా తన ఇన్నింగ్స్‌లో 48 బంతుల్లో 42 పరుగులు, 2 ఫోర్లు చేసి జట్టుకు మంచి స్కోరు అందించింది. అలాగే షఫాలీ వర్మ 39 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ప్రియా పుణాయ్ 40 బంతుల్లో 28 పరుగులు, జెమియా రెడ్రిగూస్ 31 బంతుల్లో 19 పరుగులు చేసి జట్టు స్కోరును భారీగా పెంచారు. చివరిగా రిచాఘోష్ 3 బంతుల్లోన 6 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో భారత్ 40.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబోంగా ఖాకా, తుమీ సెఖుఖునే, నోంకులులెకో ష్లాబా చెరో వికెట్ తమ ఖాతలో వేసుకున్నారు. టాస్ గెలిసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ బ్యాటింగ్ తీసుకుని జట్టుకు శుభారంభమిచ్చింది. భారత్ బౌలర్లను ఉతికేస్తూ తొలి వికెట్‌కు తజ్మిన్ 38 పరుగులతో కలిసి 101 పరుగులు జోడించింది. ఓపెనర్లు వొల్వార్డ్ 57 బంతుల్లో 61 పరుగులు,7 ఫోర్లు, తజ్మిన్ బ్రిట్స్ 66 బంతుల్లో 38 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. 20వ ఓవర్ ఆఖరి బంతికి ఈ జంటను అరుంధతీ విడదీసింది.
ఆ కాసేపటికే మరిజానే కాప్ 7 పరుగులతో సమన్వయ లోపంతో తజ్మిన్ రనౌట్ కావడంతో సఫారీ జట్టు స్కోరు నెమ్మదించింది. ఇదే సమయంలో దీప్తి శర్మ, పూజా స్త్రకర్‌లు వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు. ఒక దశలో 150 పరుగుల లోపు దక్షిణాఫ్రికా జట్టు ఆలౌట్ అవుతుందనిపించింది. భారత్ బౌలర్లు దీప్తి శర్మ 2/27, అరుంధతీరెడ్డి 2/36తో విజృంభణతో సఫారీలు చేతులెత్తేశారు. కానీ డె క్లెర్క్ 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, మ ఐకీ డి తరిడ్డర్ 31 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లతో క్రీజులో పాతుకుపోయి సింగిల్స్ తీస్తూ స్కోరు బోర్డును కదిలించారు. వీరిద్దరి పోరాటంతో దక్షిణాఫ్రికా టీమ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో ఈ చిట్కాలు..

**న్యూఢిల్లీ, జూన్ 23:** ఆన్‌లైన్ షాపింగ్ విధానం వచ్చాక ప్రజలందరూ చాలా సులభంగా, తొందరగా షాపింగ్ చేస్తున్నారు. ఇంటి దగ్గరే ఉండి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. దీని వల్ల సమయంతో పాటు డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి. ఒకేసారి అనేక వస్తువులను పరిశీలించి, ధరల వివరాలు తెలుసుకుని తమకు నచ్చిన దానిని ఎంచుకునే సౌలభ్యం కూడా దీనిలో లభిస్తుంది. గతంలో షాపింగ్ చేయాలంటే పెద్ద పనిలా ఉండేది. ఏ వస్తువులను కొనుగోలు చేయాలో ముందు నిర్ణయించుకోవాలి. అవి దొరికే దుకాణాల వద్దకు




వెళ్లాలి. బస్సులు, లేదా ఆటోలలో అక్కడకు వెళ్లి కొనుగోలు చేయాలి. వాటిని మళ్లీ మన ఇంటికి తీసుకురావాలి. ఈ విధానంలో డబ్బులు కూడా ఎక్కువగా ఖర్చు అయ్యేవి. ఆన్‌లైన్ షాపింగ్ వల్ల అనేక లాభాలు ఉన్నప్పటికీ విని యోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. స్కామ్‌లు, మోసపూరిత కార్య కలాపాల నుంచి రక్షించుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. సైబర్ నేరగాళ్ల తరచూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, మన వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని దొంగిలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి కాకుండా ఉండేందుకు వినియోగదారులకు కొన్ని సూచన లు.. విశ్వసనీయ వెబ్‌సైట్లలోనే ఆన్‌లైన్‌లో వసువులను కొనుగోలు చేయాలి. ప్రధాన రిటైలర్లు, ప్రముఖ బ్రాండ్లు తమ ఖాతాదారుల సమాచారాన్ని రక్షించడానికి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటాయి. మీరు మీ బ్యాంకు ఖాతాలన్నింటికీ ఒకే పాస్ వర్డ్ పెట్టుకోకూడదు. దానివల్ల అనేక నష్టాలు జరుగుతాయి. స్కామర్ మీ పాస్ వర్డ్‌ను హ్యాక్ చేస్తే మొత్తం ఖాతాలన్నీ హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఆన్‌లైన్ ఖాతాకు ప్రత్యేక పాస్ వర్డ్ సెట్ చేసుకోండి. ఇ-కామర్స్ దుకాణాలు వస్తువుల కొనుగోలు చేయడానికి ఖాతాను తెరవమని మిమ్మల్ని ప్రోత్సహించడం సర్వ సాధారణం. దీని వల్ల మీ కొనుగోళ్ళ సులభతర మవుతాయి. అయితే దానిలో మీ వ్యక్తిగత సమాచారం ఉన్నందున డేటా ఉల్లంఘనలకు సంబంధించిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైనప్పుడల్లా గెస్ట్‌గా షాపింగ్ చేయండి. సాధారణంగా ఒటిపిలు మీ ఫోన్‌కు ఎస్ఎంఎస్ రూపంలో లేదా ఇ-మెయిల్‌కు వస్తుంటాయి. వాటిని ఎవ్వరితోనూ షేర్ చేసుకో కూడదు. వాటిని బయటవారికి చెప్పడం వల్ల మీకు నష్టం జరిగే అవకాశంఉంది. ఉచితంగా లభించే వైఫైను వాడుకోవడం వల్ల మీ వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఉంది. మీ ఆన్‌లైన్ ఖాతాల లాగిన్‌లు, క్రెడిట్ కార్డు వంటి సమాచారం కోసం కొన్ని మోసపూరిత ఇమెయిల్‌లు, వెబ్‌సైట్‌లు ప్రయత్నిస్తాయి. లింక్‌లపై క్లిక్ చేయాలని, వ్యక్తిగత సమాచారం కావాలని అడుగుతాయి. వీటితో జాగ్రత్తగా ఉండాలి.

# బీమా పాలసీని మధ్యలో వదిలేస్తే..

**ముంబై, జూన్ 23:** భవిష్యత్తు అవసరాలు, అనుకోని ఆపద వచ్చినప్పుడు అండగాఉండడం కోసం ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీలు తీసుకుంటారు. వీటికి ప్రతినెలా, అర్ధ సంవత్సరం, యేడాదికి ఒకసారి ప్రీమియం చెల్లిస్తూ ఉంటారు. పాలసీలు నిర్ణీత కాలానికి మెచ్యూర్‌అవుతాయి. అప్పుడు మనకు వడ్డీతోసహా మొత్తం అందుతుంది. సాధారణంగా ప్రతిఒక్కరూ ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యే సమయానికి పాలసీసొమ్ము చేతికి వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుంటారు. పాలసీని నిర్ణీత కాలానికన్నా ముందుగానే వెనకకు ఇచ్చేయడాన్ని సరెండర్ చేయడం అంటారు. ఆ పాలసీ వల్ల లాభాలు, ప్రయోజనం లేదనుకున్నప్పుడు, మరే ఇతర కారణాల వల్లనైనా కొందరు నిలిపివేస్తారు. అప్పుడు పాలసీని బీమా కంపెనీకి సరెండర్ చేస్తారు. ఉద్యోగం పోయినప్పుడు, ప్రమీయం చెల్లించలేని పరిస్థితి ఎదురైనప్పుడు కూడా సరెండర్ చేస్తూ ఉంటారు. ఇలా మధ్యలో సరెండర్ చేసిన పాలసీదారులకు బీమా కంపెనీ అందించే మొత్తాన్నే సరెండర్ వాల్యూ అంటారు. దీనికి అనేక నిబంధనలు ఉంటాయి.ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) జీవిత బీమా పాలసీదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. బీమాపాలసీని సరెండర్ చేసినా పాలసీదారుడికి డబ్బు తిరిగివచ్చేలా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నిబంధనలను మార్చింది. సరెండర్ విలువ అధికంగా వచ్చేలా చర్యలు తీసుకుంది. గతలో ఐదేళ్లలోపు పాలసీ నుంచి బయటకు వెళ్లేవారికి ఎక్కువ డబ్బులు వచ్చేవి కాదు. అలాగే మొదటి సంవత్సరంలో మానేసే వారికి వాపసు పొందే అవకాశం లభించేది కాదు. పాలసీదారులకు మేలు జరిగేలా ఐఆర్‌డిఎఐ నిబంధనలను మార్పుచేసింది. అనేక చర్చలు, ప్రతిపాదనల తర్వాత ఎండోమెంట్ పాలసీల కోసం అధిక ప్రత్యేక సరెండర్ విలువను నిర్ణయించింది. పాలసీ నుంచి ముందుగానే నిష్క్రమించే వారికి లభించే మొత్తాన్నే ప్రత్యేక సరెండర్ విలువ అంటారు. దీనిని లెక్కించడానికి పెయిడ్ అప్ విలువలు ఫార్ములా ఉపయోగిస్తారు. చెల్లించిన ప్రీమియాల సంఖ్యను హామీ మొత్తంతో గుణిస్తారు. చెల్లించాల్సిన మొత్తం ప్రీమియాల సంఖ్యతో భాగిస్తారు. కొత్త నిబంధనలతో పాలసీదారులకు ఎంతో మేలు జరుగుతుంది. పాలసీని యేడాదిలోనే సరెండర్ చేసినా మీరు కట్టిన ప్రీమియాలలో కొంత మొత్తం తిరిగి వస్తుంది.



# వాణిజ్యం

# పెరుగుతున్న కస్టమ్స్ మోసాలు


**ముంబై, జూన్ 23:** భారతదేశంలో ఇటీవలి కాలంలో ప్రజలను మోసగించేందుకు మోసగాళ్లు సరికొత్త దారులను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా ఏదైనా అవసరం తో ఇతరులకు పార్శిల్స్ చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటీవలి కాలంలో కస్టమ్స్ పేరుతో ఫోన్ చేసేమోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భార తీయ కస్టమ్స్ పేరుతో మోసం చేసే మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (సిబిఐసి) కోరింది. ఈ మేరకు ఇటీవల సిబిఐసి ఓ ప్రకటక విడుదల చేసింది. భారతీయ కస్ట మర్స్ అధికారులుగా నటిస్తూ ప్రజల డబ్బును కొట్టేస్తున్నారని ఇటీవల కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చాయని కూడా తెలిపింది. కాబట్టి ఈ మోసాలను అరికట్టేం దుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని వివరిం చింది. ఈ నేపథ్యంలో కస్టమ్స్ పేరుతో చేసే మోసాల గురించి తెలుసుకుందాం. కస్టమ్స్ పేరుతో జరిగే మోసాలు ప్రధానంగా ఫోన్ కాల్‌లు లేదా ఎస్ఎంఎస్ వంటి డిజిటల్ మార్గాలను ఉపయోగించి జరుగుతాయి. ముఖ్యంగా మోసగాళ్లు కాల్ చేసి మీ పార్శిల్‌లో నిషేధిత వస్తువులు గుర్తించామని, ఈ తప్పుకు చట్టప్రకారం పడే శిక్షలను వివరిస్తూ భయపెడతారు. వీటి నుంచి తప్పించుకునేందుకు డబ్బు డిపాజిట్ చేయాలని మన ఖాతానుంచి సొమ్ము తస్కరిస్తూ ఉంటారు. ఈ మోసాలను అరికట్టేందుకు ప్రజల అవగాహన చాలా ముఖ్యమని సిబిఐసి ఒక మల్టీ మోడల్ అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మోసగాళ్లు ముఖ్యంగా కొరియర్ అధికారులు, సిబ్బందిగా నటిస్తూ మోసగాళ్లు కాల్‌లు, టెక్స్ట్ మెసేజ్‌లు లేదా ఇ-మెయిల్‌ల ద్వారా మోసానికి తెరలేపుతారు. ఆ తర్వాత ఈ మోసగాళ్లు కస్టమ్స్, సిబిఐ అధికారులుగా నటించి విదేశాల నుంచి వచ్చిన ప్యాకేజీలు, బహుమతుల కోసం కస్టమ్స్ డ్యూటీ, క్లియరెన్స్ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ముఖ్యంగా చెల్లింపులు చేయకపోతే కొరియర్ రిటర్న్ వెళ్లిపోతుందని, ఒక్కోసారి ఫైన్స్



చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటారు. చట్ట విరుద్ధమైన కంటెంట్‌లు లేదా కస్టమ్స్ నిబంధనల ఉల్లంఘనల కారణంగా తమ ప్యాకేజీని కస్టమ్స్ స్వాధీనం చేసుకున్నట్లు బాధితులు నమ్మి చెల్లింపులు చేస్తారు. మనభయమే పెట్టుబడిగా మోసగాళ్లు రెచ్చిపోతారు. ముఖ్యంగా చెల్లింపులు సిబిఐసి నేరుగా అడగదనే విషయంలో గమనించాలని అధికారులు కోరుతున్నారు. ప్రజల అవగాహన కల్పించుకుంటే మోసగాళ్లకు చెక్ పెట్టవచ్చని నిపుణులు వివరిస్తున్నారు.

# సునామీ సృష్టించిన లార్జ్ క్యాప్

**ముంబై, జూన్ 23:** మారుతున్న కాలానికి అనుగుణంగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. అందుబాటులో ఉన్న ఇతర ఇన్వెస్ట్‌మెంట్ మార్గాలతో పోలిస్తే వీటిలో రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, రిటర్న్స్ కూడా భారీగా ఉండడంతో పెట్టుబడిదారులు అటువైపు దృష్టి సాధిస్తున్నారు. పలు మ్యూచువల్ ఫండ్స్ గత ఐదేళ్లలో సృష్టించిన సంపద చూస్తే ఎందుకు అందరూ వాటిలో ఇన్వెస్ట్ చేయడానికి ఆరాటపడుతున్నారో ఇట్టే అర్థం అవుతుంది. మ్యూచువల్ ఫండ్లలో ప్రధానంగా ఉండే లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్స్‌లో కాలానుగుణంగా పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే



స్మాల్‌క్యాప్ బేస్డ్ ఫండ్స్‌లో వాలటాలిటీ ఎక్కువ ఉంటుండగా, రిటర్న్స్ కూడా ఓ రేంజ్‌లో ఉన్నాయి. అయితే సేఫ్ ప్లేయర్స్‌కి మాత్రం లార్జ్‌క్యాప్‌ఫండ్స్ తిరిగిలేనివని చెప్పాలి. ఎందుకంటే వాటికి స్థిరత్వం ఎక్కువ. మార్కెట్లలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకుని మంచి రిటర్న్స్ ఇచ్చే సత్తా వాటికుంది. గత 10యేళ్లలో టాప్ 5 లార్జ్ క్యాప్ ఫండ్స్ 20శాతానికిపైగా రిటర్న్స్ ఇచ్చాయి. వాటిలో క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ ముందు వరుసలో ఉంది. 20శాతానికిపైగా బాహుబలి రిటర్న్స్‌తో మతి పోగొట్టింది. ఇక తర్వాత స్థానంలో నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఇది 17శాతం సంపద వృద్ధితో పాటు 382శాతం అబ్సల్యూట్ రిటర్న్స్ డెలివరీ చేసింది. అదే కంపెనీకి చెందిన మరో ఫండ్ నిప్పాన్ ఇండియా ఇటిఎఫ్ నిఫ్టీ నెక్ట్స్ 50బీస్ కూడా 17శాతం రిటర్న్స్ జనరేట్ చేసింది.

# కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలివే!

**ముంబై, జూన్ 23:** నెలవారీ వేతనం ఇఎంఐలు, ఇంటి ఖర్చులు, ఇతర పెట్టుబడులు, పొదుపు ఇలా బ్యాంకులో జమైనా కొద్దిరోజులకే ఇట్టే ఖర్చయి పోతోంది. నెలాఖరు వరకు చాలా మంది చేతిలో డబ్బులేని పరిస్థితి ఏర్పడుతోంది. దాంతో క్రెడిట్ కార్డులకు ఆదరణ పెరుగుతోంది. ఒకప్పటిలా కాకుండా బ్యాంకులు కూడా వీటిని సులువుగా జారీ చేస్తున్నాయి. క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్స్, డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు ఉండడంతో వీటిని వినియోగించే వారి సంఖ్య ఎక్కువవుతోంది. ఈ క్రమంలో ఆర్థిక సంస్థలు తమ వ్యాపారానినఏన పెంచుకోవడానికి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, టాటా వంటి కొన్ని కార్పొరేట్ సంస్థలతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. వినియోగదారుల అవసరాలు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా కంపెనీలు తమ వ్యాపారాన్ని పెంచుకునేలా ఆర్థిక సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రత్యేకంగా కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. నిర్దిష్ట బ్రాండ్లు, వ్యాపారాలు, రిటైలర్లు, సర్వీస్




ప్రొవైడర్లు వంటి వాటితో అనుబంధంగా వీటిని ఇస్తున్నారు. అయితే ఈ కార్డుల ద్వారా సాధారణ క్రెడిట్ కార్డుల కంటే అదనపు ప్రయోజనాలు చేకూరుతాయి. ఇవి తమ అనుబంధ బ్రాండ్‌లతో చేసిన లావాదేవీల ఇఎంఐలపై తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ ఫీజు రాయితీ వంటి ప్రయోజనాలు కల్పిస్తాయి. కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించి లావాదేవీలు చేసే వారు నిబంధనల ప్రకారంటార్గెట్ చేరుకుంటే వార్షిక రుసుము మినహాయింపు పొందవచ్చు. ప్రతి లావాదేవీల రివార్డు పాయింట్లు అందుతాయి. కార్డు ఇస్తున్న సంస్థలు సూచించిన మర్చంట్స్ నుంచి నో-కాస్ట్ ఇఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేస్తే తక్కువ వడ్డీకి రుణాన్ని పొందవచ్చు. కొత్తగా ఈ కార్డులను తీసుకున్న వారికి వెల్‌కమ్ ఆఫర్ కింద షాపింగ్ కూపన్లు, డిస్కౌంట్లు ఉంటాయి. కో‌బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఎంచుకునే ముందు దేనిపై ఎక్కువగా డబ్బులు ఖర్చు పెడుతున్నారో తెలుసుకోవాలి. ఒకవేళ నిత్యం ఫ్లిప్‌కార్ట్‌లో ఎక్కువగా షాపింగ్ చేస్తే దానికి అనుబంధంగా ఉన్న సంస్థ కార్డును ఎంచుకోవాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.